RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com

భారత శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:225 హైదరాబాద్, బుధవారం, 12 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

బ్యూరోక్రాట్లకు ఆ అవకాశం ఇవ్వలేం : సుప్రీం కోర్టు

గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని నిరుత్సాహపరిచే అవకాశం ఉన్నతాధికారులకు ఇవ్వలేమని సుప్రీం కోర్టు (%ాబజూతీవఎవ జశీబతీ%) పేర్కొంది. ఈ సందర్భంగా మహారాష్ట్రలో ఓ మహిళను గ్రామ సర్పంచిగా తిరిగి నియమిస్తూ గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. పంచాయతీ ప్రతినిధులతో ఉన్నతాధికారులు అనుచితంగా ప్రవర్తించిన అనేక ఘటనలు ఇటీవల తమ దృష్టికి వచ్చాయని పేర్కొంది.

"ఎన్నికైన ప్రజాప్రతినిధులతో ఉన్నతాధికారులు అనుచితంగా ప్రవర్తించిన రెండు, మూడు కేసుల్లో మేం తీర్పులు ఇచ్చాం. మహారాష్ట్రలో ఇలా తరచూ జరుగుతోంది. ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అధికారులు ఉండాలి. గ్రామీణ స్థాయి ప్రజాస్వామ్యాన్ని నిరాశపరిచే అవకాశం బ్యూరోక్రాట్లకు ఇవ్వకూడదు" అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం పేర్కొంది. కొన్ని సందర్భాల్లో ప్రజాప్రతినిధులపై అనర్హత వేటు వేసేందుకు పాత కేసులను బయటకు తీసేందుకు యత్నిస్తున్నట్లు గుర్తించామని తెలిపింది.

రాయ్‌గఢ్ జిల్లా రోహా తాలుకాలోని ఐంఘఢ్ గ్రామ సర్పంచి కళావతి రాజేంద్ర కోకలేపై అనర్హత వేటు వేస్తున్నట్లు స్థానిక కలెక్టర్ గతేడాది ప్రకటించారు. అక్కడ కొత్తగా ఎన్నిక నిర్వహించేందుకు రిటర్నింగ్ అధికారి నియమించారు. ఈ కేసుపై విచారణ జరిపిన బాంబే హైకోర్టు కలెక్టర్ ఆదేశం చట్టవిరుద్ధమని పేర్కొంటూ జులై 7, 2024న తీర్పు వెలువరించింది. తాజాగా దీనిని సుప్రీం కూడా సమర్థించింది.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీలపై కర్ణాటక అసెంబ్లీలో చర్చ

, బెంగళూరు: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలపై మంగళవారం కర్ణాటక అసెంబ్లీలో చర్చ జరిగింది. కర్ణాటక ప్రభుత్వం తమ 5 గ్యారంటీల అమలు కోసం ఏర్పాటు చేసిన సమితుల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి వారికీ కేబినెట్ హోదా కల్పించడంపై విపక్షాలు మండిపడ్డాయి. ప్రభుత్వ పథకాల అమలు పర్యవేక్షణకు స్థానిక ఎమ్మెల్యేలను నియమించకుండా, పార్టీ సభ్యుల కోసం కోట్లను ఖర్చు చేస్తున్నట్లు భాజపా సభ్యుడు ఎంపీ కృష్ణప్ప ఆరోపించారు. ఈ సందర్భంగా విపక్ష నేత ఆర్.అశోక్ కలగచేసుకుని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను సభలో ప్రస్తావించారు.

'గ్యారంటీల అమలుకు డబ్బు సమాకూర్చటం ఎంత సవాలో తాను సీఎం అయిన తర్వాతే తెలిసొచ్చిందని, మీ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే స్వయంగా వ్యాఖ్యానించారు. ఏటా రూ.18వేల కోట్లు పింఛన్లు, వేతనాలకు చెల్లిస్తూ గ్యారంటీల వ్యయాన్ని మోయటం భారమని ఒప్పుకొన్నారు. ఈ గ్యారంటీలపై జాతీయ స్థాయిలో చర్చ అవసరమని ఇటీవల ఓ మీడియా కాన్‌క్లేవ్‌లో సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. గ్యారంటీల అమలు కష్టమని పక్క రాష్ట్ర సీఎం అభిప్రాయపడుతుంటే, మీ (కర్ణాటక కాంగ్రెస్) కార్యకర్తలకు ఈ గ్యారంటీ అమలు పేరిట 5ఏళ్లలో రూ.50కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం అయ్యారు' అని ఆర్.అశోక్ తీవ్రంగా విమర్శించారు.

మరో భాజపా సభ్యుడు ఎం.సతీశ్‌రెడ్డి కూడా ఆంధ్రప్రదేశ్‌లో గత వైకాపా ప్రభుత్వం వ్యవహరించిన తీరును గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుకు పార్టీ సభ్యులను నియమించి సర్కారు సొమ్మును గత వైసీపీ ప్రభుత్వం వృథా చేసిందని గుర్తు చేశారు. విపక్ష సభ్యుల వాదనలకు ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బదులిస్తూ సర్కారు పథకాలను లబ్ధిదారులకు చేర్చేందుకు పార్టీ కార్యకర్తలు సహకరిస్తే తప్పేమిటని ప్రశ్నించగా, డీసీఎం సమర్థనపై విపక్ష సభ్యులు ఆందోళనకు దిగడంతో సభలో గందరగోళం నెలకొంది.

గండిపేటలో కారు బీభత్సం.. ఇంజినీరింగ్ విద్యార్థి మృతి, ఐదుగురికి తీవ్రగాయాలు

హైదరాబాద్: నగర శివారులోని గండిపేట మూవీ టవర్స్ వద్ద మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న శ్రీకర్ అక్కడికక్కడే మృతి చెందగా, హేమసాయి, వివేక్, సుజన్, కార్తికేయ, హర్షకు తీవ్ర గాయాలయ్యాయి.

ఎంజీఐటీ కాలేజీ ఇంజినీరింగ్ విద్యార్థులు ఆరుగురు కారులో నార్సింగి నుంచి నియోపొలిస్ వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. అతివేగమే ప్రమాదానికి కారణమని స్థానికులు చెబుతున్నారు. వేగంగా స్తంభాన్ని ఢీకొట్టడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది. క్షతగాత్రులను సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు.. తొలిసారి స్పందించిన అమృత

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ప్రణయ్ హత్య కేసు లో నల్గొండ కోర్టు వెలువరించిన తీర్పుపై అమృత తొలిసారి స్పందించారు. ఇన్నేళ్ల నిరీక్షణ తర్వాత తమకు న్యాయం జరిగిందని

పేర్కొన్నారు. తన హృదయం భావోద్వేగాలతో నిండిపోయిందని.. ఈ తీర్పుతోనైనా పరువు పేరిట జరిగే దారుణాలు ఆగుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. తన బిడ్డ పెరుగుతున్నాడని, అతడి భవిష్యత్తును, తన మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మీడియా ముందుకు రాలేకపోతున్నట్లు తెలిపారు. దయచేసి తమను అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన పోలీసు శాఖ, న్యాయవాదులు, మీడియా సిబ్బందికి అమృత కృతజ్ఞతలు తెలిపారు.

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో 2018లో జరిగిన ప్రణయ్ పరువు హత్య కేసులో ఒకరికి ఉరిశిక్ష, మరో ఆరుగురికి జీవితఖైదు విధిస్తూ నల్గొండ ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ ప్రత్యేక న్యాయస్థానం, రెండో అదనపు సెషన్స్ జిల్లా కోర్టు సోమవారం సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే నెపంతో మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు 2018 సెప్టెంబర్ 14న సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను హత్య చేయించడం అప్పట్లో సంచలనం రేపింది. ఈ కేసును ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీస్ యంత్రాంగం.. విచారణ చేపట్టి ఎనిమిది మందిని నిందితులుగా పేర్కొంటూ 2019లో ఛార్జిషీటు దాఖలు చేసింది. దాదాపు ఐదేళ్లకు పైగా కోర్టులో విచారణ సాగగా.. ఇటీవలే వాదనలు ముగిశాయి. తాజాగా సోమవారం నల్గొండ కోర్టు దోషులకు శిక్షలు ఖరారు చేస్తూ తుది తీర్పు వెలువరించింది.

ఉప్పల్ లో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

మేడ్చల్ జిల్లా :

ఉప్పల్ నియోజకవర్గంలో రాష్ట్ర పరిశ్రమలు ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రభుత్వ చీఫ్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి పర్యటించారు. సర్కిల్ 2 లోని 9,10 వార్డుల లో ని రామంతాపూర్,ఇందిరానగర్, లక్ష్మారెడ్డి కాలనీ, స్వరూప్ నగర్, పద్మావతి కాలనీలో,సత్యానగర్,భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో రూ . 41 కోట్ల 20 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి. కలెక్టర్ గౌతమ్,ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,ఇంచార్జ్ పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతుంది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన

హైదరాబాద్ మార్చి 11

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నది.. సాగుకు నరివడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నాడు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు..కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తల్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు.బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు, విత్తనాలు దొరకవు, ఎరువులు ఉండవు, అన్ని గండాలు దాటుకుని పంటలు

పండిస్తే కొనుగోళ్లు ఉండవు అని కేటీఆర్ పేర్కొన్నారు.కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో పండగలా వ్యవసాయం ఉండే అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో అన్నదాతపై కక్షగట్టి వ్యవసాయాన్ని ఆగంపట్టించారని మండిపడ్డారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనంలో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చింది. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ! అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

కేజ్రీవాల్‌పై కేసు నమోదు చేయండి.. కోర్టు ఆదేశాలు

దిల్లీ: అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి గురైన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. 2019లో ద్వారకలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి ప్రజానిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ దిల్లీ రౌజ్‌అవెన్యూ కోర్టు లో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంలో కేజ్రీవాల్ సహా ఇతరులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఆ అభ్యర్థనను దిల్లీ కోర్టు అంగీకరించింది.ప్రజానిధుల దుర్వినియోగం ఆరోపణలపై 2022లో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఈ ఫిర్యాదును తోసిపుచ్చారు. అయితే దిగువ కోర్టు నిర్ణయాన్ని సెషన్ కోర్టు కొట్టివేసింది. అలాగే ఫిర్యాదు పున:పరిశీలన కోసం వెనక్కి పంపింది. ఈ క్రమంలోనే కేసు నమోదుకు ఆదేశాలు వెలువడ్డాయి. ఇదిలా ఉంటే.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్ పార్టీ

అధికారాన్ని కోల్పోయింది. ఆయన చివరకు ఎమ్మెల్యేగా కూడా గెలవలేకపోయారు.

భారత శక్తి
VOICE OF INDIAN

ఇంట గెలిచే ప్రయత్నంలో రాహుల్

"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ-టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం. అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొందరు నేతలు భారత రాష్ట్ర సమితి కు కోవర్టులుగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన. కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళ్లు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయస్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇండియా కూటమి సభ్యులు కూడా రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

బీజేపీ టార్గెట్ ఫిక్స్ చేసుకుందా

రాజమండ్రి, మార్చి 11,

బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు కి ఎమ్మెల్సి సీటు దక్కింది. ఖాళీ అయిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు టిడిపి, ఒకటి జనసేన తీసుకోగా పట్టుబట్టి మరి బిజెపి మరొకటి తీసుకుంది. ఇంతవరకు బానే ఉంది కానీ ఆ ఒక్క సీటు ని బిజెపి హోమ్ వీర్రాజు కు కట్ట బెట్టడం పై టిడిపి శ్రేణుల నుండి విమర్శలు ఎక్కువవుతున్నాయి. సోము వీర్రాజు బిజెపికి అత్యంత నమ్మకమైన వ్యక్తి. పార్టీకి పూర్తిగా అంకితమైపోయిన నాయకుడు. అంతవరకు ఓకే కానీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సానుభూతిపరుడుగా టిడిపి శ్రేణులు భావిస్తుంటాయి. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు పై ఆయన చేసిన విమర్శలే కారణం. బిజెపికి రాష్ట్ర అధ్యక్షుడుగా ఆయన ఉన్న సమయంలో టిడిపి అంటే మండిపడుతుండేవారు. ఆయన అధికంగా చేసిన విమర్శలు తెలుగుదేశం పైనే. దానితో ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాన్ని ఆయనకు ఎలా కేటాయిస్తారు అంటూ క్షేత్రస్థాయి టిడిపి కార్యకర్తలు నుండి అసహనం వ్యక్తం అవుతోంది. నిజానికి ఈ సీటును బిజెపికి చెందిన ఉత్తరాంధ్ర నాయకుడు మాధవ్ కి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ సడన్ గా సోము వీర్రాజు పేరు ఖరారైంది. ప్రస్తుతానికి శాసనమండలిలో వైసిపిదే బలం. అక్కడ తమ వాయిస్ బలంగా వినిపించడానికి కూటమి నాయకులు వైసిపి పాలన లో జరిగిన తప్పులను ఎండగట్టే నాయకులకే ఎమ్మెల్సీ సీట్లు కట్టబెడుతోంది. టిడిపి నుంచి గ్రీష్మ, జనసేన నుండి నాగబాబు ఆకోవకు చెందినవారే. బిజెపి నుండి మాత్రం గతంలో టిడిపి పై విమర్శలు చేసిన సోమ వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే ఆ స్థాయిలో వైసీపీపై విరుచుకుపడతారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సోము వీర్రాజు మెగా ఫ్యామిలీకి సన్నిహితుడు. ఆయన గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన వెంటనే హైదరాబాద్ వెళ్లి మరీ మెగా ఫ్యామిలీని కలిసి వచ్చారు. ప్రస్తుతం సోము వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు దక్కడం వెనక జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ పని చేసింది అంటున్నారు. ఏపీలో ఎలాగైనా బలపడే ప్రయత్నాలు చేస్తున్న బిజెపి తగ్గట్టుగానే వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగానే తమకు అత్యంత నమ్మకంగా ఉండే సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ సేటు కేటాయించేలా చేసింది. ప్రస్తుతం ఏపీలో ఉన్న బిజెపి నాయకుల్లో అంతో ఇంతో మాస్ ఇమేజ్ ఉన్నది సోము వీర్రాజు కు మాత్రమే. ఆయనకు ఎమ్మెల్సీ కేటాయించడం ద్వారా కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపినట్టు ఉంటుందని మరింతమంది బిజెపి వైపు తిరిగే ఛాన్స్ ఉంటుందనేది వారి ఆలోచన. మాధవ్ తో పోలిస్తే సోము వీర్రాజు కాస్త దూకుడుగా ఉండే వ్యక్తి. ఇది పార్టీని మాస్ లోకి తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. 2027లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో మాధవ్ కి సీటు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు దగ్గరలో ఉత్తరాంధ్ర

ప్రజలకు కూడా న్యాయం చేశామనే మెసేజ్ పంపే ఆలోచన బిజెపి హై కమాండ్ చేస్తోంది. అయితే కూటమిలో చేరింది అన్న ఒకే ఒక కారణంతో రాష్ట్రంలో ఖాళీ అయ్యే ప్రతి పదవి లోనూ బిజెపి వాటాకు రావడం పై అసహనం వ్యక్తం చేస్తున్నాయి టీడీపీ శ్రేణులు. ఇప్పటికే ఒక రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కోసం తీసుకుపోయారు. విజయసాయి రెడ్డి ఖాళీ చేసిన స్థానాన్ని కూడా బిజెపి అడుగుతోంది. అది కాకుండా ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఒకటి బీజేపీ పట్టుకుపోవడం అది కూడా చంద్రబాబుపై గతంలో విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు కు కేటాయించడం పై టీడీపీ శ్రేణులకు మింగుడు పడడం లేదు.

పార్టీ విధేయులకు పెద్ద పీట

విజయవాడ, మార్చి 11,

సస్పెన్స్ వీడిపోయింది. దాదాపు నెల రోజులుగా టీడీపీ నుండి ఎవరు ఎమ్మెల్సీలు అవుతారంటూ జరుగుతున్న చర్చకు తెరపడింది . కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, భీటీ నాయుడు పేర్లను టీడీపీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సి అభ్యర్థులు గా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. మొత్తం ఐదు సీట్లు ఖాళీ అవగా మూడు టిడిపి, ఒకటి జనసేన, మరొకటి బిజెపి తీసుకున్నాయి. జనసేన తరఫున ఇప్పటికే కొణిదెల నాగబాబు నామినేషన్ వేశారు. టిడిపి నుంచి చాలామంది ఆశావహులు పోటీపడినా చంద్రబాబు మాత్రం పై ముగ్గురికే ఎమ్మెల్సి లుగా స్థానం కల్పించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె గా 2017లో టిడిపిలో చేరిన కావలి గ్రీష్మ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గా, రాజాం నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేశారు. 2022లో ఒంగోలులో జరిగిన మహానాడు వేదికపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ గ్రీష్మ ఇచ్చిన స్పీచ్ టిడిపి క్యాడర్లో జోష్ నింపింది. అలాగే పార్టీ అధిష్టానం దృష్టిలో ఫైర్ బ్రాండ్ గా ఒక గుర్తింపుని తీసుకొచ్చింది. "మిస్టర్ సీయం " అంటూ జగన్ పై ఆమె విరుచుకుపడిన తీరు ఆమెను ఒక లీడర్ గా చాలామంది దృష్టిలో పడేలా పడేలా చేసింది. పార్టీ అధికారంలోకి రాగానే ఆమెకు కీలక పదవి గ్యారెంటీ అని అందరూ భావించారు. ఫైర్ బ్రాండ్ ఇమేజ్ కి తోడు మహిళా, దళిత అనే అంశాలు కూడా దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని గ్రీష్మ కు కేటాయించారు. బెందుల తిరుమల నాయుడు అలియాస్ బీటీ నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లాకు జుమల దిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు. 1994లో టిడిపిలో చేరిన బీటీ నాయుడు 1996 నుండి మూడు సార్లు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కడప అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల ఇన్చార్జిగా పనిచేసిన నాయుడు 2009, 2014 ఎన్నికల్లో కర్నూలు నుండి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు. అయినా పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు 2019లో టిడిపి నుండి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మరోసారి దాన్ని కంటిన్యూ చేస్తూ శాసనమండలికి ఎంపిక చేశారు తొలిసారిగా ఛాన్స్ దక్కించుకున్నారు గ్రీష్మ. ఆమె తల్లి ప్రతిభాభారతి సీనియర్ నేత. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. ఉమ్మడి ఏపీ శాసనసభ మహిళా స్పీకర్ గా గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె 2004, 2009, 2014లో ఓడిపోతూ వచ్చారు. అందుకే చంద్రబాబు 2019, 2024 ఎన్నికల్లో ప్రతిభా భారతికి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే తన బదులు కుమార్తె గ్రీష్మకు అవకాశం కల్పించాలని ఆమె చాలాసార్లు కోరారు. ఇవ్వడు ఎమ్మెల్సీ రూపంలో అవకాశం కల్పించారు చంద్రబాబు.2019లో వైసీపీఅధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతలపై విరుచుకుపడేది. ఆ సమయంలోనే టిడిపి మహానాడు తో పార్టీ శ్రేణులు యాక్టివ్ అయ్యాయి. ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు టిడిపి పరిస్థితిని మార్చింది. మహానాడు వేదికగా కావలి గ్రీష్మ ప్రసంగం ఆకట్టుకుంది. ఏకంగా ఆమె తొడగొట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి సవాల్ చేశారు. మండలి లో అటువంటి ఫైర్ బ్రాండ్ మహిళా నేత ఉండాలని చంద్రబాబు భావించారు. అందుకే ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది..ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇసుకపల్లె గ్రామానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ యాదవ్ కు బీసీ నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఆక్వా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం రవి చంద్రకు ఉంది.2015లో తొలిసారి ఎమ్మెల్సీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి,నారాయణ లాంటివారు ఉన్నా పార్టీ వ్యవహారాలు రవిచంద్రకే అప్పగించేవారు. ఆనం రామనారాయణ రెడ్డి పార్టీలో చేరాక మాత్రం వారిరువురి మధ్య అంతగా పొసగడం లేదన్న వార్తలు ఉన్నాయి. అయితే అటు చంద్రబాబు ఇటు లోకేష్ ఇద్దరికీ సన్నిహితుడు కావడం 1999 నుండి పార్టీని అంటి పెట్టుకుని ఉండడం బీద రవిచంద్ర కు కలిసి వచ్చింది. దానితో చంద్రబాబు పార్టీ తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర ను ఎంపిక చేశారు. ఈసారి మూడు స్థానాలను వెనుకబడిన బలహీన వర్గాలకే కేటాయించాలని చంద్రబాబు భావించడంతో దళిత బిసి వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

వాసం శెట్టికి ఏమైంది

కాకినాడ, మార్చి 11

పార్టీలో చేరిన కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఎన్నికల్లో గెలిచారు. ఎవ్వరూ ఊహించని విధంగా మంత్రి పదవిని దక్కించుకున్న అదృష్టవంతునిగా ఏపీ కార్మిక శాఖ మంత్రి వానంశెట్టి సుభాష్ పేరు మార్మోగిపోయింది.. అయితే ఎంత తక్కువ వ్యవధిలో ఓ మంత్రి స్థాయి వరకు ఎదిగారో.. అంతే తక్కువ సమయంలో ఆయన పనితీరుపై విమర్శలు ఎదుర్కొన్నారు. పార్టీ అంతర్గత మీటింగ్‌లో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేసిన ఆడియో బయటకు వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది.ఆ తరువాత అసెంబ్లీకి ఆలస్యంగా వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా వ్యాఖ్యానించడం.. ఇలా వరుసగా ఎదురైన చేదు అనుభవాలు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఒకింత ఇబ్బందికి గురిచేశాయి. అయితే రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పుడు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం చర్యల ద్వారా వాసంశెట్టి సుభాష్ ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆయన తండ్రి వానంశెట్టి సత్యం నియోజకవర్గంలో అంతా తానై వ్యవహరిస్తున్నారని.. మరోవైపు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని సైతం పక్కన పెడుతున్నారని క్యాడర్ లో వినిపిస్తోంది.రామచంద్రపురంలో ఒకప్పటి టీడీపీ క్యాడర్ అంతా అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రధానంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం చర్యలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో సుభాష్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వారిని పనిగట్టుకుని పక్కన పెట్టి ఎందులోనూ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నది మరో ఆరోపణ. ఇదిలా ఉంటే పార్టీ కార్యకర్తల నుంచి అధికారుల వరకు అంతా మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేరునే జపం చేయడం.. ప్రతీ అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన పేరు పనిగట్టుకుని చెప్పించుకోవడం ఇక్కడ అసలు ఎమ్మెల్యే సుభాష్‌నా లేక ఆయన తండ్రి సత్యంనా అన్నంతగా సామాన్య ప్రజలు కన్ఫ్యూజ్ అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇంకా విచిత్రం ఏంటంటే మంత్రి సుభాష్ నియోజకవర్గంలో లేకపోయినా అన్నీ తానై మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కానిచ్చేయడం, దానికి అధికారులు సైతం హాజరు అవ్వడం, ఆపై పబ్లిక్ రిలేషన్స్‌శాఖ అధికారులు సైతం ఆయన పేరుమీదే ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం కనిపిస్తోందని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు...మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఎలాంటి రాజకీయ పదవిలో లేరు. మంత్రికి తండ్రి కావడంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అదే పేరుతోనే నియోజకవర్గంలో అంతా చక్రం తిప్పుతున్నారని, వాసంశెట్టి సుభాష్ విజయం కోసం పనిచేసిన వారిని సైతం పట్టించుకోవడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ కంటే ఆయన తండ్రి సత్యం పేరే ప్రముఖంగా వినిపించింది. స్థానికంగా ఏమైనా ప్రకటనలు వచ్చినా వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ పేరుతోనే వెలువడుతున్నాయి. చాలా కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ కంటే ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పేరు ఎక్కువగా వినిపిస్తోందని చెబుతున్నారు. అన్నీ తానై తండ్రి నడిపిస్తున్నా.. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏం చేస్తున్నారని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయని తెలుస్తోంది.

జనసేన ఆవిర్భావ సభకు మెగా, అల్లు ఫ్యామిలీ

కాకినాడ, మార్చి 11,

జనసేన పార్టీ ఏర్పడి సరిగ్గా 10 ఏళ్ళు పూర్తి చేసుకొని 11వ ఏటలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా, ఈ నెల మార్చి 14న పిఠాపురం లో కనివిని ఎరుగని రేంజ్ లో గ్రాండ్ గా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరగబోతుంది. ఇందుకు సంబంరందించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. జనసేన పార్టీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రతీ జిల్లాకు వెళ్లి కార్యకర్తలను, పార్టీ నాయకులను ఆవిర్భావ దినోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తున్నారు. ఇది వరకు జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేరు, ఈసారి జరగబోతున్న వేడుకలు వేడుకలు వేరు. ఇంతకు ముందు పవన్ కళ్యాణ్ కేవలం ఒక పార్టీ అధ్యక్షుడిగా మాత్రమే ఆవిర్భావ దినోత్సవ సభలు నిర్వహించేవాడు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ కి ఉప ముఖ్యమంత్రి హోదాలో నిర్వహించబోతున్నాడు. తనని 70 వేల ఓట్లకు పైగా మెజారిటీ తో గెలిపించిన పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతగా పిఠాపురం లోనే ఈ వేడుకలను జరపబోతుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.ఈ సభకు దాదాపుగా ఆరు లక్షల మంది జనాలు హాజరు అవుతారని టాక్. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు హాజరు అయ్యే అవకాశాలు ఉండడం తో ఏర్పాట్లు కూడా వచ్చే వాళ్లకు ఎలాంటి అసౌకర్యం గా ఉండకుండా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మార్చ్ 14వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానుంది. ఇదంతా పక్కన పెడితే ఒక భారీ విజయం తర్వాత జరుపుకుంటున్న పండుగ కావడంతో, ఈ వేడుకకు మెగా ఫ్యామిలీ మొత్తం హాజరు కాబోతుందా అనే సందేహాలు ఇప్పుడు సోషల్ మీడియా లో వ్యక్తం అవుతున్నాయి. చిరంజీవి నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ వంటి వారితో పాటు అల్లు అర్జున్, అల్లు అరవింద్ వంటి వారు కూడా పాల్గొనబోతున్నారని టాక్.ఒకవేళ అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఈ వేడుకల్లో పాల్గొంటే అభిమానుల ఆనందానికి హద్దులే ఉండవు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే చాలా కాలం నుండి మీడియా లో మెగా, అల్లు కుటుంబం మధ్య వివాదాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. మా మధ్య ఎలాంటి విబేధాలు లేవు, మేమంతా ఒక్కటే అనే చాటి చెప్పేందుకే అల్లు ఫ్యామిలీ ఈ ఈవెంట్ కి హాజరు కాబోతున్నట్టు సమాచారం. అంతే కాదు అల్లు అర్జున్ కి అత్యంత ఆప్తుడైన బన్నీ వాసు మార్చి 14న జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోషల్ మీడియా మ్యానేజర్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్ గానే ఆయన పాలకొల్లు కి సంబంధించిన అనేక మందిని జనసేన పార్టీ లో నాదెండ్ల మనోహర్ సమక్షం లో చేర్పించాడు.

రూ. 40 లక్షల విలువ గల 32 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

తిరుపతిభాకరాపేట అటవీ ప్రాంతం లోని దేవరకొండ మెయిన్ రోడ్డు లో 32 ఎర్రనచందనం దుంగలు ఒక మోటార్ సైకిల్ మరో లగేజి వాహనం స్వాధీనం చేసుకొని ఇద్దరు స్మగ్లర్ లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారు ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ గారు ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీ జి బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వం లో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన టీమ్ లోని ఆర్ఎస్ఐ కేఎస్ కె లింగాధర్ స్థానిక ఎఫ్బీఓ వై రాజేశ్ కుమార్ తో కలసి దేవరకొండ వైపు గల అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు అయితే రాబడిన సమాచారం మేరకు తుమ్మచేనుపల్లి మట్టి రోడ్డు వద్ద కు చేరుకోగా మోటార్ సైకిల్ పై ఒక వ్యక్తి కనిపించాడు. ఆ వాహనాన్ని అనుసరించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఒక లగేజి వాహనం కనిపించింది ఆ వాహనాన్ని చుట్టు ముట్టడం తో అందులోని స్మగ్లర్లు పారిపోయే ప్రయత్నం చేశారు. వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని పట్టుకోగలిగారు. లగేజి వాహనం తనిఖీ చేయగా అందులో 32 ఎర్రచందనం దుంగలు లబించాయి పట్టుబడిన వారిని ఉమ్మడి చిత్తూరు జిల్లా కు చెందిన వారుగా గుర్తించారు.

ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది

అమరావతి మార్చి 11,

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. 2014-2019 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు మరియు నిధుల వినియోగం వంటి ముఖ్య అంశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. 2014-2019లో నిర్మించిన అంగన్వాడీ భవనాలు మొత్తం 12,496 అంగన్వాడీ భవనాలు నిర్మించబడ్డాయి.వీటిలో 6,161 భవనాలు పూర్తయ్యాయి, ఇంకా కొన్ని భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి.3,154 భవనాలకు పునరుద్ధరణ, మరమ్మతుల నిధులు కేటాయించబడ్డాయి.వీటికి రూ. 111 కోట్లు ఖర్చు చేయబడింది.అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి.ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయి.అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి, బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యమంత్రి నాయకత్వంలో, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం" అని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

కుల గణన చేపట్టడం చారిత్రాత్మకం - విశ్వబ్రాహ్మణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి

పెద్దపల్లి ప్రతినిధి:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని విశ్వబ్రాహ్మ ణ-విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రోజు భిక్షపతి అన్నారు. మంగళవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి మాట్లాడు తూ 'మేము ఎంతో మాకు అంతా' అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలని ముఖ్యమం త్రి నిర్ణయించడం హర్షణీయమ న్నారు.గత నాలుగు రోజుల క్రితం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షుడు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా నని హామీ ఇచ్చారని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో వివాదాల జోలికి పోకుండా రాష్ట్ర నాయకులతో కలిసి ముఖ్యమంత్రిని కలిసి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని నియమించి నిధులు మంజూరు చేయాలని కోరనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షు డు భీమోజు సురేందర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు ముల్కల గోవర్ధన్ శాస్త్రీ, జిల్లా ప్రదాన కార్యదర్శి రామగిరి రాజమౌళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు శృంగారపు వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు నాగులమల్యాల ప్రసాద్, అబ్బోజు కోటయ్య, నూతి రవిందర్ చారి, గర్రెపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరం మంత్రి అనిత

అమరావతి వైఎస్ జగన్ ఇంటి దగ్గర అగ్నిప్రమాదం ఘటనపై శాసనమండలిలో హోంమంత్రి అనిత స్పందించారు. భద్రత లోపమనే ముందు బాధ్యతగా సహకరించడం కూడా అవసరం. ఏ ప్రమాదం, నేరం జరిగినా పరిసర ప్రాంతాల ప్రజల ద్వారా సమాచారం, సీసీ టీవీ కెమెరా ఫుటేజ్ విచారణలో కీలకం. నేరం జరిగిన ప్రాంతంలో సీసీ కెమెరాల దృశ్యాలు రికార్డై ఉంటే వాటిని పోలీసులకు అందజేసి సహకరించడం బాధ్యత. కాపాడమని పోలీసులను కోరతారు..కానీ, విచారణకు మాత్రం సహకరించరు. సీన్ ఆఫ్ అఫెన్స్ లో సీసీ కెమెరా దృశ్యాలనే పోలీసులు ముందు పరిశీలిస్తారు. ఛార్జ్ షీట్ వేయాలన్నా సీసీ టీవీ కెమెరాలు, వాటి దృశ్యాలదే కీలక పాత్ర. విచారణ కోసం సీసీ టీవీ ఫుటేజ్ ఎవరిని అడిగినా పోలీసులకు ఇవ్వడం రూల్ అని అన్నారు.

రాజకీయ కక్షతోనే జంక్షన్ల కూల్చివేతలు

-మాజీ శాసనసభ్యులు నడపెల్లి దివాకర్ రావు

మంచిర్యాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంచిర్యాల పట్టణంలో నిర్మించిన జంక్షన్లను కూల్చివేయడాన్ని నిరసిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించిన మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ .

అనంతరం నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో మంచిర్యాల పట్టణంలో రూ. 4 కోట్లతో జంక్షన్లను నిర్మిస్తే కేవలం స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు రాజకీయ కక్ష తో సర్కిల్ కుదింపు నెపంతో జంక్షన్ లను కూల్చివేయడం చాలా దారుణమని నా పై రాజకీయ కక్షతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు.

పక్కా వ్యూహాలతో కోటంరెడ్డి

నెల్లూరు, మార్చి 11,

ెనెల్లూరు రూరల్ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.. ఈ పేరు చెప్తేనే ఇప్పుడు వైసీపీ ఉలిక్కిపడే పరిస్థితి నెలకొంది. వైసీపీ అధికారంలో ఉండగా ఎన్నికలకు సుమారు ఏడాది ముందు అధికార పార్టీలో ఉండి అసమ్మతి బావుట ఎగురవేశారు ఆయన. దాంతో అప్పటి అధికార పార్టీ సందిగ్ధంలో పడింది. కోటంరెడ్డి విమర్శలను కట్టడి చేసేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఎట్టకేలకు కోటంరెడ్డి టీడీపీలో చేరడంతో.. పార్టీ ఫిరాయింపు చట్టం కింద ఆయనపై ఎన్నికల ముందు అనర్హత వేటు వేయించింది. సీన్ కట్ చేస్తే ఆయన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి ఘన విజయం సాధించారు.ఎన్నికలకు ముందు వరకు వైసీపీపై ఓ రేంజ్‌లో విమర్శలు వినిపించిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తర్వాత అభివృద్ధి తన అజెండా అంటూ ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గాల్లో కార్యకర్తలను ఆప్యాయంగా పలంకరించడం, ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కావాల్సిన చర్యలు చేపడుతూ ముందుకెళ్తున్నారు. ఈ క్రమంలోనే అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న ఆయన దేశంలో మొట్టమొదటిసారిగా రికార్డు సృష్టించబోతున్నారు.ఏ ఎమ్మెల్యే చేయని విధంగా మొదటిసారిగా 105 పనులకు శంకుస్థాపనలు చేసేందుకు మార్చి 9 న ఉదయం 6 గంటల 30 నిమిషాల నుండి రాత్రి 10 గంటల వరకు యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకున్నారు. మరొ వారం రోజుల్లో 198 పనులకు శ్రీకారం చుట్టి మొత్తం 303 అభివృద్ధి పనులకి సంఖస్థాపన చేయబోతున్నారు. 60 రోజుల్లో పనులు పూర్తి చేయించి.. మే 20న ప్రజలకు అంకితం ఇస్తామంటున్నారు.. అభివృద్ధి పనులకు ఈ స్థాయిలో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ఇప్పటివరకు దేశంలో ఎవరూ లేరని చెప్పవచ్చేమో. అలాంటి అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకోవడానికి ఇటు ప్రభుత్వ పెద్దలు, అటు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు

సాగుతున్నారు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి.ఒకసారి కాదు రెండుసార్లు కాదు నాలుగు సార్లు కూడా ఎమ్మెల్యేగా పనిచేసిన చాలామంది నేతలు నెల్లూరు జిల్లాలో ఉన్నారు. అప్పటి ఉమ్మడి జిల్లాలో కోటంరెడ్డిలా హ్యాట్రిక్ కొట్టిన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. ఎమ్మెల్యేగా వరుస విజయాలను అందుకుంటున్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి భవిష్యత్తులో నెల్లూరు రూరల్ సెగ్మెంట్లో తనకు ఎదురులేకుండా చేసుకునేందుకు ఫౌండేషన్ పటిష్ట పరుచుకునే పనిలో పడ్డట్లు కనిపిస్తున్నారు.స్వపక్షంలో ఉండి విపక్షాన్ని ఇరుకున పెట్టే నేతలు ఎంతోమంది ఉంటారు. అయితే స్వపక్ష నేతలను తన పనితీరుతో సందిగ్ధంలోకి నెట్టే నేతలు కొందరే ఉంటారు. అటువంటి వారిలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒకరు అని రాజకీయ వర్గాల్లో ఎవరైనా టక్కున చెప్పే విధంగా ఆయన వైఖరి ఉంటుంది. ఎమ్మెల్యే పదవిని సుదీర్ఘకాలం చేపట్టాలని, ఆ పదవి తనను విడిచి వెళ్ళకుండా ఉండాలంటే ప్రజాక్షేత్రంలో చేయాల్సిన పనులన్నీ చేయడంతో పాటు, నియోజకవర్గాన్ని అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చాలని కోటంరెడ్డి భావిస్తున్నారంట. మొత్తానికి అభివృద్ధికి సంబంధించి ఆయన గీస్తున్న భారీ స్కెచ్‌తో మిగిలిన ఎమ్మెల్యేలపై ప్రజల నుంచి తీవ్ర వత్తిడి పెరగడం ఖాయంగా కనిపిస్తుంది.

==========

ఇక కొడాలి నాని వంతు..

విజయవాడ, మార్చి 11,

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కటే చర్చ. అదే కొడాలి నాని అరెస్ట్ ఎప్పుడు. అటు టీడీపీ క్యాడర్‌లో..ఇటు ప్రజల్లో ఇదే హాట్ టాపిక్‌గా కొనసాగుతూ వచ్చింది. ఇదే రోలో వల్లభనేని వంశీ పేరు కూడా వినిపించేది. కట్ చేస్తే 15 రోజుల కిందే ఆయన అరెస్ట్ అయ్యారు. విజయవాడ సబ్ జైలులో ఉన్నారు.పది రోజుల క్రితం పోసాని కృష్ణమురళిని కూడా హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు ఏపీ పోలీసులు. ఆ తర్వాత పలు కేసుల విషయంలో ఆయనను వరుస పెట్టి విచారణ చేస్తున్నారు. ఇక ఇప్పుడు కొడాలి నాని వంతు వచ్చిందంటున్నారు టీడీపీ క్యాడర్. కానీ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ సోషల్ మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడారని గుర్తు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండటం..పలువురి నేతలను అరెస్ట్ చేయడంతో ఎందుకొచ్చిన తంటా అని నోరు మెదపడం లేదు నేతలు. అయితే ఇప్పుడు సైలెంట్‌గా ఉంటున్నప్పటికీ..వైసీపీ హయాంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారిని అసలు వదిలిపెట్టొద్దని టీడీపీ క్యాడర్ అధిష్టానం మీద ప్రెజర్ పెడుతోంది. దీంతో అన్ని వివరాలు రెడ్ బుక్‌లో ఉన్నాయి. దాని ప్రకారం అంతా జరిగిపోతుందని చెబుతున్నారట టీడీపీ పెద్దలు.ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జైలులో ఉన్నారు. ఆయన మీద బలమైన సెక్షన్లతో కేసులు పెట్టారు. బెయిల్ రావడానికి చాలా సమయం పడుతుంది. ఇక పోసాని కృష్ణమురళి విషయంలోనూ ఇలాగే ఉంది. ఆయనను ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు తిప్పుతున్నారు. కేసులు కూడా లెక్కకు మిక్కిలి ఉన్నాయి. ఇక ఈ ఇద్దరి తర్వాత ఎవరూ అంటే వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న మరో నేత పేరు కీలకంగా వినిపిస్తోంది. టీడీపీ కార్యకర్తల వేళ్లన్నీ మాజీ మంత్రి కొడాలి నాని వైపే చూపిస్తున్నాయి.అసలు ఆయన ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియడం లేదంటున్నారు. కొడాలి నాని ఈ మధ్య వంశీని అరెస్టు చేసినప్పుడు జగన్ ములాఖత్‌కు వెళ్తే ఆయనతో పాటు కనిపించారు. ఇప్పుడు ఆయన మీద కూడా కేసులు పెట్టడానికి సిద్ధం అవుతోందని అంటున్నారు. నాని కూడా ఒకటి కాకపోతే ఎన్ని కేసులైనా పెట్టుకోనివ్వండి అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు.అయితే బయటికి గంభీరంగా ఉన్నప్పటికీ..కొడాలి నానిని కూడా అరెస్ట్ భయం వెంటాడుతోందట. నెక్ట్స్ అరెస్ట్ తనదేనని ఆయన మానసికంగా సిద్ధమై ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఏదైతే గదైందని ఆయన వాయిస్‌లో బేస్ పెంచారని అంటున్నారు.కొడాలి నానిని రెండు రకాలు రౌండప్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. అవినీతి కేసులతో పాటు చంద్రబాబు, అనుచిత వ్యాఖ్యలు చేశారన్న దాని మీదనే కేసులు పెడతారన్న టాక్ వినిపిస్తోంది. పోసాని కేసుల మాదిరిగానే అని అంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా తిట్టారని విశాఖ త్రీ టౌన్ పీఎస్‌లో కొడాలి నాని మీద ఇప్పటికే కేసు నమోదు అయింది.ఆ కేసు లింకుతో ఒక దాని తర్వాత ఒకటి అన్నట్లుగా పీటీ వారెంట్లు ఇస్తూ పోతే నాని కూడా ఇబ్బందులు ఫేస్ చేయకతప్పదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ మీద హాట్ కామెంట్స్ చేశారు కొడాలి నాని. దాంతో కొడాలి మీద చర్యలకు టీడీపీ క్యాడర్ పట్టుబడుతుందట. అయితే సమయం చూసి నానిని కూడా అరెస్ట్ చేస్తారన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..

మూడో సంతానం, ఆవు దూడ ఆర్థిక సాయం

విజయనగరం ఎంపీ సంచలన నిర్ణయ్

విజయనగరం, మార్చి 11, (

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జనాభా పెరుగుదల కోసం అందరూ ప్రయత్నించాలని, ఎక్కువమంది పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎంపి కలిశెట్టి ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించేందుకు అడుగులు వేశారు. మూడవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళలకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. తన విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఎవరైనా మూడో బిడ్డకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు కల్పిస్తానని ప్రకటించారు. మూడో బిడ్డ.. ఆడపిల్ల అయితే 50వేలు ఇస్తానని, మగ బిడ్డ పుడితే ఆవు, దూడ ఇస్తానని ప్రకటించారు.తనకు ప్రతినెల 3 లక్షల వరకు జీతభత్యాలు వస్తాయని ఆ మొత్తం నగదు ఈ తరహా ప్రోత్సాకానికే ఇస్తానని తెలియజేశారు. ఇది కేవలం తాను ఎంపీ పదవి ఉన్నంత వరకే కాదని శాశ్వతంగా కొనసాగిస్తానని అన్నారు. ఎంపీ కలిశెట్టి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా వాసులు. తన తల్లి నేర్పిన సంస్కారంతో ప్రజలకు సేవ చేస్తున్నానని, తనకు ఆరుగురు అక్కచెల్లెళ్లు, ఒక కుమార్తె ఉ



న్నారని తెలిపారు. తన కుటుంబంలో ఇంత మంది మహిళలు ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, వారు తన పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాల వల్లే మహిళల కోసం ప్రత్యేకంగా ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు.తొలిసారి ఎంపీగా ఎన్నికైన కలిశెట్టి అప్పలనాయుడు అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నారు. ఢిల్లీలో తన క్వార్టర్స్ నుంచి పార్లమెంట్ వరకు సైకిల్‌పై ప్రయాణం చేసి అందరి దృష్టి ఆకర్షించారు. డిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యము తగ్గించాలంటే అందరూ సైకిళ్లు లేదా కాలుష్యం విడుదల కాని విధానాలను వినియోగించాలని కోరారు. అంతే కాకుండా తెలుగు భాష పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల ప్రయాగరాజ్‌లో జరిగిన మహా కుంభమేళాలో తెలుగు వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరి తెలుగువారి సౌకర్యాల కోసం కృషి చేశారు. ఇప్పటివరకు డిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశాలకు ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా అన్ని సమావేశాలకు హాజరై పూర్తిస్థాయి హాజరు కనబరిచిన ఎంపీగా రికార్డ్ సృష్టించారు. ఇలా అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడుతున్నారు: హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదుల వెల్లువ

హైదరాబాద్

రహదారులు పార్కులను ఆక్రమించుకుంటున్నారని ఫిర్యాదు.

పాత లేఅవుట్లను చెరిపేసి పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదులు

హైదరాబాద్‌లో అధికారాన్ని ఉపయోగించి కొందరు నాయకులు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు పలువురు ఫిర్యాదు చేశారు. హైడ్రా నిర్వహించిన ప్రజావాణిలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు లేఅవుట్లలో రహదారుల కబ్జాలు, పార్కుల ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు.

ఈ రోజు మొత్తం 63 ఫిర్యాదులు అందాయి. తుర్కయాంజాల్, ప్రతాపసింగారం, బోడుప్పల్ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకొని మాజీ మున్సిపల్ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు కబ్జాలకు పాల్పడుతున్నారని వివిధ ప్రాంతాల ప్రజలు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాసు పుస్తకాలను సృష్టించి, పాత లేఅవుట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది::విజయశాంతి

హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసింది విజయశాంతి.

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై విజయశాంతి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ హయాంలో రాష్ట్ర ఖజానా పూర్తిగా ఖాళీ అయినట్లు విజయశాంతి ఆరోపించారు. తెలంగాణ ఖజానాను కేసీఆర్ ఖాళీ చేసి వెళ్లారు. రాష్ట్రం ఇప్పటికే 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లో కూరుకుపోయింది, అని ఆమె విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని. ఈ అంశాన్ని తాను గతంలో ఎన్నోసార్లు ప్రస్తావించానని పేర్కొన్నారు.

కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమము

కమాన్ పూర్

సింగరేణి సంస్థ ఆర్జీ టుడివిజన్ ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య ఆదేశాల మేరకు ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 ఏరియా సెక్టార్ 3 డిస్పెంసరి నందు ఆరోగ్య అధికారిణి శ్రీమతి డా.పద్మ కిడ్నీ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమము నిర్వహించారు.

మన శరీరంలో అన్ని అవయవాల కన్నా కిడ్నీలు మూత్రపిండాలు అద్భుతమైనవి మనం సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించడానికి ఇది ఎంతో కీలకమైన పాత్ర వహిస్తాయి రక్తంలోని విష పదార్థాలను వ్యర్థ పదార్థాలను ఎక్కువగా ఉన్న నీటిని తొలగిస్తాయి. రక్తాన్ని ఫిల్టర్ చేయడమే కాక శుద్ధి చేస్తాయి. రక్తపోటును నియంత్రిస్తాయి ఎముకలు పటిష్టతను కాపాడుతాయి ఎర్ర రక్త కణాల తయారీలో ముఖ్యపాత్ర వహిస్తాయని డాక్టర్ పద్మ తెలిపారు. కిడ్నీలు సరిగ్గా పని చేయాలంటే నిత్యము వ్యాయామము రక్తపోటు గ్లూకోజులు నిలువలను స్థిరంగా ఉంచుకోవడం ఉప్పు వినియోగం తగ్గిస్తూ పొగాకు ఉత్పత్తుల వాడకూడదు. అలాగే రోజుకు 4 నుంచి 6 లీటర్ల నీళ్లు త్రాగాలి. నొప్పి నివారణ మందులు అధికంగా తీసుకోకుండా ఉండాలని వారు తెలిపారు.

ప్రతి సంవత్సరం మార్చి నెలలో రెండవ గురువారం ప్రపంచ కిడ్నీ దినోత్సవం గా పాటించడం జరుగుతుందని వారు తెలిపారు

ఈకార్యక్రమములో మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్, సానిటరి ఇన్స్పెక్టర్ రామకోటి, వైద్య సిబ్బంది మరియు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి తప్పుడు వాగ్దానాలు ఇచ్చారు

హైదరాబాద్

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వద్ద ఆర్ఆర్ఆర్ బాధితులు ధర్నాకు దిగారు. ఆర్ఆర్ఆర్ భూనిర్వాసితుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో అధికారులకు వినతి పత్రం అందజేసారు.

భూ నిర్వాసితుల ఐక్యవేదిక కన్వీనర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కార్ అన్యాయంగా రైతుల భూములను లాక్కుంటుందని అన్నారు. ఉత్తర భాగంలో అలైన్మెంట్ ని ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్లకు బదులుగా 40 కిలోమీటర్లకు మారుస్తూ కొత్త డిపిఆర్ ను తయారు చేయాలి. వద్ద ఔటర్ రింగ్ రోడ్డు 25-28 కిమీ తీసుకోవడం వలన ముఖ్యంగా మున్సిపల్ ప్రాంతాలు, హెచ్ఎండి లేఅవుట్లు రెండు మూడు భాగాలుగా విడిపోతాయి. ఈ ప్రాంతాలలో ఎకరాకి 2 నుండి 5 కోట్ల విలువగల భూములు, గజానికి 20వేల రూపాయలు గల ప్లాట్లు, ఇండ్లు ప్లాట్ల యజమానులం. భూములు కోల్పోతున్నారు. రాజకీయ నాయకుల సౌలభ్యంకోసమే ఆర్ఆర్ఆర్ ఏర్పాటు తప్ప రైతుల కోసం కాదు. ఇప్పటివరకు ఉత్తరభాగానికి ఎలాంటి డీపీఆర్ ఏర్పాటు చేయలేదు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రేవంత్ రెడ్డి తప్పుడు వాగ్దానాలు ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారు. దక్షిణ భాగాన్ని కేంద్ర ప్రభుత్వం ఉత్తరభాగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు డిపిఆర్ చేసుకున్నాయి. రాజకీయ నాయకుల భూములు ఫామ్ హౌస్ లు కొనుగోలు చేయడం వల్లనే రైతులకు అన్యాయం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని అన్నారు.

భారత శక్తి

బుధవారం, 12 మార్చి 2025

వల్లభనేని వంశి రిమాండ్ పొడిగింపు

విజయవాడ

వల్లభనేని వంశీకి 14 రోజుల పాటు రిమాండ్ పొడిగించాఉరు. అయనను వర్చువల్గా ఎస్సీ, ఎస్టీ కోర్టులో పోలీసులు ప్రవేశపెట్టారు. న్యాయస్థానం ఈ నెల 25 వరకు వంశీకి రిమాండ్ పొడిగించింది.

వైసీపీ హయాంలో దేవాదాయ శాఖ , హిందూ మత సాంస్కృతి సంప్రదాయలను నిర్వీర్యం చేశారు

వైసీపీ పాలనలో దేవాలయాలపై జరిగిన దాడులు హిందూ మతానికి జరిగిన అవమానం..

గత ప్రభుత్వ హయాంలో దేవాలయాల పై జరిగిన దాడుల పై పూర్తి స్థాయిలో విచారణ చెప్పట్టి దోషులపై కఠిన చర్యలు తీసుకుంటాం

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

అమరావతి

2019 నుండి 2024 మధ్య కాలంలో రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో విగ్రహాలు ధ్వంసం చేయడం, రథాలను తగలబెట్టడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలపై జరిగిన విచారణ, నమోదైన కేసులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి శాసన మండలిలో సభ్యుల ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.మంత్రి అనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ : "గత ప్రభుత్వం హయాంలో దేవాలయాలపై దాడులకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు వందల సంఖ్యలో ఘటనలు నమోదయ్యాయి. ఇందులో చాలా వరకు నిర్లక్ష్య వైఖరితో సరిపెట్టారు. అప్పటి ప్రభుత్వం ఈ ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిపోయి, మౌనంగా ఉండడం గమనార్హం. హిందూ భక్తుల మనోభావాలను గౌరవించకుండా ఆ ఘటనలను నిర్లక్ష్యంగా పరిగణించారు" అని మంత్రి మండిపడ్డారు. మన ధర్మం మనకు రక్షణగా నిలవాలంటే ప్రభుత్వ పాలకులు భక్తులు మనోభావాలను గౌరవించాలి దేవాలయాల ప్రతిష్టను కాపాడాలి కానీ గత వైసిపి హయాంలో దేవాలయాలపై జరిగిన దాడులను నిర్లక్ష్యం చేయడమే కాదు దోషులను కాపాడేందుకు చిత్తశుద్ధి లేని విచారణలు జరిపింది అని మంత్రి ఆనం ఆగ్రహం వ్యక్తం చేశారు.2019-2024 మధ్య కాలంలో "అంతర్వేది లక్ష్మీనరసింహ స్వామి రథం దహనం, బిట్రగుంట రథం కాలిపోవడం ఆంజనేయస్వామి తోక, విరగొట్టడం, ఇలా ఒకటే రాష్ట్రవ్యాప్తంగా దాదాపు వందల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. అలాగే చాలా దేవాలయంలో భద్రత సమస్యలు రాష్ట్రవ్యాప్తంగా విగ్రహాల ధ్వంసం ఇవన్నీ హిందూ సమాజాన్ని కలవరపరిచాయి అని మంత్రి గుర్తు చేశారు .

ప్రభుత్వం కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ దేవాలయాల విషయంలో బాధ్యతగా వ్యవహరిస్తుంది ఏదయినా చిన్న చిన్న ఘటనలు జరిగితే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటుంది గతంలో జరిగినటువంటి ఘటనలను పునరావృతం కాకుండా అందు కొరకు ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేసి గతంలో నిర్లక్ష్యం చేసిన కేసులపై సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశాము.అలాగే ప్రముఖ దేవాలయాల్లో అఉఎ సర్వైలెన్స్, భద్రతా సిబ్బంది నియామకం కూడా జరుపుతున్నట్లు మంత్రి ప్రకటించారు.భవిష్యత్ లో దేవాలయాలపై దాడులకు పాల్పడిన వారిపై తక్షణమే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని మంత్రి పేర్కొన్నారు.

"కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే దేవాలయాల నంన్మతిని సాంప్రదాయాలను తిరిగి స్థాపించినందుకు, భక్తులకు మరింత సౌకర్యాలు అందించేందుకు, భక్తి పరిపూర్ణమైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని మంత్రి తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ మా ప్రభుత్వ ధ్యేయం. గుడులపై దాడి అంటే భక్తుల మనోభావాలపై దాడి, అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం" అని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

లవైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు

వైరా :రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే... స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ.6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు, నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు.

కన్నడ మంత్రికి రన్యారావుతో లింక్...

బెంగళూరు, మార్చి 11,

బంగారాన్ని అక్రమంగా రవాణా చేస్తూ నటి రన్యా రావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ అంశంపై కర్ణాటక అసెంబ్లీలో రచ్చ రచ్చ జరిగింది. అక్రమ రవాణా కేసులో అరెస్ట్ అయిన నటి రన్యా రావు వెనుక ఉన్న మంత్రి ఎవరే విషయంపై తీవ్ర కలకలం రేగింది. ఆమె వెనుక ఉన్నది ఎవరో బహిర్గతం చేయాలంటూ సభలోని బీజేపీ ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో కొద్ది సేపు తీవ్ర గందరగోళం చోటు చేసుకుంది. ఈ కేసు గురించి తనకు ఎటువంటి సమాచారం లేదని హోంమంత్రి చెప్పడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు మండిపడ్డారు. నటి రన్యా రావు కేసుకు సంబంధించి, బంగారం స్మగ్లింగ్ వెనుక ఉన్న మంత్రి ఎవరు? అని బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ సభలో ప్రశ్న లేవనెత్తారు. అయితే ఈ ప్రశ్నకు సమాధానం చెబుతూ.. హోంమంత్రి పరమేశ్వర తనకు తెలియదని చెప్పడంతో ఒక్కసారిగా సభలో వివాదం చెలరేగింది.అయితే సభలో మంత్రి ఎవరో చెప్పకపోయినా.. బంగారం అక్రమ రవాణా వెనుక బడా నేత ఉన్నట్లు సమాచారం. ఆదివారం ఈ కేసు వెనుక మంత్రి ఉన్నారని బీజేపీ నేతలు తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం కూడా ఇదే అంశం సభలో లేవనెత్తడంతో గందరగోళం చోటు చేసుకుంది. అసెంబ్లీ జీరో అవర్ సందర్భంగా ఈ అంశాన్ని లేవనెత్తిన కర్ణల బీజేపీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, బంగారం అక్రమ రవాణాకు పోలీసులే ప్రోటోకాల్ ఇచ్చారని అనుమానం వ్యక్తం చేశారు. దీని వెనుక మంత్రి ఎవరో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. దీనిపై హోంమంత్రి పరమేశ్వర్ స్పందిస్తూ.. ఇది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని అన్నారు.ఈ కేసు గురించి మీకు ఎంత తెలుసో, తమకూ అంతే తెలుసని అన్నారు. ఆ మంత్రి ఎవరో సీబీఐ కనుక్కోవాలని ఆయన అన్నారు. మంత్రి సమాధానంతో సంతృప్తి చెందని సునీల్ కుమార్ దీన్ని మీరే సీబీఐకి ఇవ్వండి అని డిమాండ్ చేశారు. ఈ కేసులో చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని మంత్రి వెల్లడించారు. కానీ, బీజేపీ ఎమ్మెల్యే మాత్రం.. ఎవరినో రక్షించడానికి ఇదంతా జరుగుతుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. స్పీకర్ ఖాదర్ జోక్యం చేసుకుని కేసు దర్యాప్తు జరుగుతోందని చెప్పారు. అయితే ఈ కేసులో రన్యా రావు వెనుక ఒక మంత్రి ఉండి బంగారం అక్రమ రవాణా చేయించారనే ఆరోపణలు కర్ణాటక ప్రభుత్వానికి తలనొప్పిగా మారాయి. అలాగే బీజేపీ అంశాన్ని బలంగా పట్టుకుంది.

తీన్మార్ మల్లన్న కోసం హరీష్ రావు ఆపరేషన్

హైదరాబాద్, మార్చి 11, (న్యూస్ పల్స్)

తెలంగాణ లో ప్రాంతీయవాదం ముగిసి కులవాదం పడక విప్పడంతో, ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ బీసీ నినాదం బాగా వినిపిస్తోంది.2028 తెలంగాణ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది.తెలంగాణ లో ప్రాంతీయవాదం ముగిసి కులవాదం పడక విప్పడంతో, ఇప్పుడు అన్ని పార్టీల్లోనూ బీసీ నినాదం బాగా వినిపిస్తోంది. 2028 తెలంగాణ ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు ప్రాధాన్యం ఇవ్వక తప్పని పరిస్థితి వచ్చింది. దీంతో తెలంగాణలో బీసీ కులాల నాయకులకు డిమాండ్ పెరుగుతోంది. బీసీ నినాదం ఎత్తుకొని రెడ్లను, కాంగ్రెస్ నేతలను నానా బూతులు తిట్టిన చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ను ఆకట్టుకునే పనిలో పడింది బి ఆర్ ఎస్. ఈ విషయంలో చాలా వేగంగా పావులు కదిపిన కెసిఆర్, హరీష్ రావు ద్వారా మల్లన్న చుట్టూ కొందరు బిఆర్ఎస్ బీసీలను ప్రవేశపెట్టారు. తద్వారా మూడు ఏళ్ల ముందే చింతపండు నవీన్ ని ఫిక్స్ చేసే వ్యూహం పన్నింది బి ఆర్ ఎస్ పార్టీ.ఎవరు మాటలెక్కువ మాట్లాడగలుగుతారో, ఎవరు మాటలతో ప్రత్యర్థుల్ని చీల్చి చెండాడగలుగుతారో వాళ్లే తెలంగాణలో రాజకీయం చేయగలుగుతారు. మరే రాష్ట్రంలోనూ ఇలాంటి పరిస్థితి ఉండదు. నాయకుడు అనే వాడు ఏం చేసినా చేయకపోయినా అద్భుతంగా మాట్లాడితే చాలు తెలంగాణలో పొలిటికల్ లీడర్ గా సెటిలైపోవచ్చు. కెసిఆర్ అడ్వాంటేజ్ కూడా అదే. అద్భుతమైన మాటకారి అయిన

చంద్రశేఖర రావు ఆ మాటలతోనే ఉద్యమం నడిపాడు, ఆ మాటలతోనే పది ఏళ్ల పాలన చేశాడు. ఇదే ఫార్ములా ఫాలో అయ్యి రేవంత్ రెడ్డి కూడా టిడిపి నుంచి కాంగ్రెస్ లోకి వచ్చి ఏకంగా ముఖ్యమంత్రి అయ్యాడు. చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న మీడియాలో ఓ చిన్న ఉద్యోగాన్ని వదులుకొని ఈ నోరు పెట్టుకునే ఏకంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ కూడా అయ్యాడు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ ఓటమికి పది కారణాల్లో తీన్మార్ మల్లన్న కూడా ఒకడు. కెసిఆర్ కుటుంబంపై మల్లన్న నెగిటివ్ ప్రచారం ఎన్నికల్లో కాంగ్రెస్ కి చాలా ఉపయోగపడింది. అప్పటి పిసిసి అధ్యక్షుడు, ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మల్లన్నకు ఫండింగ్ చేసి, ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చి నిత్యం కెసిఆర్ ని తిట్టిస్తూ ఉండేవారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ నేతలే చెప్తున్నారు. తీన్మార్ మల్లన్న అనే అనామకుడి కి అన్ని రకాలుగా సహకరించి ఎమ్మెల్సీ స్థాయికి తీసుకొచ్చింది రేవంత్ రెడ్డి.ఎమ్మెల్సీ అయ్యాక చింతపండు నవీన్ కాంగ్రెస్ కి అడ్డం తిరిగాడుబీసీ నినాదం ఎత్తుకొని రెడ్లను నానా బూతులు తిట్టడం మొదలెట్టాడు. ఇప్పుడు కాంగ్రెస్ లో చాలామంది రేవంత్ ని నిందిస్తున్నారు. తీన్మార్ మల్లన్న అనే వాడిని తయారు చేసింది రేవంత్. ఇప్పుడు అతనే కాంగ్రెస్ పరువు తీస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఒకప్పుడు తీన్మార్ మల్లన్న పై దాడులు చేయించి, కేసులు పెట్టించి, జైల్లో వేసి నా నా రకాలుగా హింసించిన కేసీఆర్?. ఇప్పుడు హఠాత్తుగా వ్యూహం మార్చాడు. చింతపండు నవీన్ కాంగ్రెస్ కి అడ్డం తిరగ గానే?. అతన్ని తన వైపు లాక్కోవాలని నిర్ణయించాడు కేసీఆర్.ఆ పనిని హరీష్ రావుకు అప్పజెప్పాడు. హరీష్ రావు అనుచరుల్లో కొందరు బీసీలు వెంటనే మల్లన్న చెంతకు చేరారు. తెలంగాణలో ఇక ప్రత్యేక రాష్ట్ర వాదన వనిచేయదని, ఆంధ్రా వాళ్ళని తిట్టి తెలంగాణలో ఓట్లు వేయించుకునే ప్లాన్ ఇప్పుడు ఇక వర్క్ అవుట్ కాదని, రాబోయే రోజుల్లో జనాన్ని కులం పేరిట డివైడ్ చేయాల్సిన అవసరం ఉందని, అందుకే బీసీ నినాదం ఎత్తుకోవడం ద్వారా జనాభాలో అత్యధికంగా ఉన్న వారి ఓట్లను కొల్లగొట్టాలని పార్టీలు డిసైడ్ అయ్యాయి. నీలో భాగంగానే హరీష్ రావు అనుచరులు కొందరు తెలివిగా మల్లన్న పక్కన చేరారు. ఒకప్పుడు కెసిఆర్ ఆఫీసులో పనిచేస్తూ?. అవినీతి ఆరోపణలపై గెంటి వేయబడిన ఒక బి ఆర్ ఎస్ బీసీ కార్యకర్త ఏకంగా ఇప్పుడు మల్లన్న వక్కన చేరాడు.అతనితోపాటు మరికొందరు బీసీ మాస్క్ తో తీన్మార్ మల్లన్న నీ కవర్ చేస్తున్నారు. అలాగే చింతపండు నవీన్ మూమెంట్స్ అన్ని ఎప్పటికప్పుడు హరీష్ రావుకు చేరవేస్తున్నారు. బీసీ ఉద్యమానికి కావలసిన నిధులు సమీకరించడం, ఇతరత్రా సహకారం బి ఆర్ ఎస్ ద్వారానే అందుతోంది. నవీన్ పక్కనబి ఆర్ఎస్ కార్యకర్తలు, హరీష్ రావు అనుచరు లను చూసి తెలంగాణ బీసీ నాయకులు షాక్ తిన్నారు. పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలన్నీ, కెసిఆర్ అవినీతిని ఎండగట్టి.. ఆ కేసుల్లో జైలు కెళ్ళి? చివరికి మల్లన్న ఇలా వాళ్లతోనే చేతులు కలవడం చూసి ఆశ్చర్యపోతున్నారు. బీసీ సభలకు, ఇతరత్రా కార్య కలాపాలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో ఇప్పుడు అర్థమైంది .కాంగ్రెస్ కి వ్యతిరేకంగా కెసిఆర్ ఈసారి బీసీలను రెచ్చగొట్టి?. మల్లన్న ద్వారానే ఆ పని చేయిస్తున్నాడనేది చాలామంది చర్చించుకుంటున్నారు. ఏ ఆయుధాన్ని అయితే రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు కేసీఆర్ పై ప్రయోగించాడో, అదే ఆయుధాన్ని ఇప్పుడు కేసీఆర్ కాంగ్రెస్ పై ప్రధానంగా రేవంత్ రెడ్డి పై ప్రయోగించబోతున్నారు. తీన్మార్ మల్లన్న రేవంత్ ఉచ్చు నుంచి బయటపడి కెసిఆర్ ఉచ్చులో చిక్కుకున్నాడు.

రీల్ స్టార్ గా జగ్గన్న

మెదక్, మార్చి 11,

తెలంగాణ కాంగ్రెస్‌లో జగ్గారెడ్డి ఓ విలక్షణ నేత. పొలిటిక్స్‌లో జగ్గారెడ్డి రూటే సెపరేటు. ఆయన ఏం మాట్లాడినా పొలిటిక్స్‌లో హాట్ టాపిక్ అవుతుంది. ప్రత్యర్థులతో పాటు కొన్ని సందర్భాల్లో సొంత పార్టీ నేతలపై మాటల తూటాలు పేల్చుతుంటారు. పొలిటికల్‌గా హల్‌చల్ చేసే జగ్గారెడ్డి ఆల్ ఆఫ్ సడెన్ సినిమా రంగంలోకి ఎంట్రీ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఇలా డిసైడ్ అయ్యారో లేదో అప్పుడే పోస్టర్ కూడా రిలీజ్ చేసేశారు. పొలిటికల్ టాపిక్స్‌తో నిత్యం వార్తల్లో నిలిచే జగ్గారెడ్డి లైఫ్ స్టైల్ కాస్త డిఫరెంట్ అనే చెప్పొచ్చు.

తూర్పు జయప్రకాశ్‌రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి. సీనియర్ మోస్ట్ లీడర్. వైఎస్ హయాం నుంచి ఇప్పుడు రేవంత్ పీరియడ్ వరకు జగ్గారెడ్డి పొలిటికల్ స్టైలే వేరు. ఆయన మాట తీరే సెపరేటు. రాష్ట్రస్థాయిలో ఏ పోస్టులో ఉన్నా సంగారెడ్డిలో జగ్గన్న హల్ చల్ మాత్రం మామూలుగా ఉండదు. ఏ పండుగ, పబ్బం వచ్చినా ఆర్థికంగా చెప్పుకోదగ్గ ధనవంతుడు కాకపోయినా లక్షలు దారబోసి ఉత్సవాలు చేస్తుంటారు. నార్మల్ పబ్లిక్‌తో కలిసి సంబరాల్లో తానే ముందుంటారు. బోనాలు అయినా.. దసరా ఉత్సవాలను హోరెత్తిస్తారు. శివరాత్రి పర్వదినాన జాగారం, పూజలు, రాత్రిపూట సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. స్వయంగా శివభక్తుడైన

జగ్గారెడ్డి..పాటలు పాడుతూ భక్తిపారవశ్యంలో మునిగిపోతారు. రంజాన్ సందర్భంగా తన నియోజకవర్గంలోని ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందు గురించి మాటల్లో చెప్పలేము? అంత గ్రాండ్‌గా ఏర్పాట్లు ఉంటాయి. ఇలా ప్రతీ విషయంలో జగ్గారెడ్డి అంటే ఒక రేంజ్‌లో హడావిడి ఉంటుంది. ఇలా పొలిటికల్ లీడర్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన మార్క్ స్టైల్‌తో పబ్లిక్‌ను ఆకట్టుకుంటారు జగ్గన్న.అయితే ఇన్నిరోజులు పొలిటికల్ స్క్రీన్ మీద తన హవా భావాలు పలికించిన జగ్గారెడ్డి..ఇప్పుడు వెండితెర మీద కనిపించాలని ఉవ్విళ్లూరుతున్నారు. త్వరలో సినిమాల్లోకి రానున్నట్లు ప్రకటించేశారు జగ్గన్న. అతి త్వరలో ఒక ప్రేమ కథ చిత్రంలో ప్రత్యేక పాత్ర పోషించనున్నట్లు ఆఫ్ ది రికార్డ్‌లో చెప్పారు. సినిమాలో మాఫియాను ఎదురించి ఆడపిల్ల పెళ్ళి చేసే వ్యక్తి పాత్రను పోషించాబోతున్నారట జగ్గారెడ్డి.ఈ మధ్య ఓ వ్యక్తి తన దగ్గరకు వచ్చి ఒక కథ ఉందని చెప్పారంటున్నారు. ఆ కథలో తన పాత్ర ఉందని అని చెప్పడంతో..నటించేందుకు ఓకే చెప్పారట జగ్గన్న. ఈ కథలో తన ఒరిజినల్ క్యారక్టర్ కూడా ఉండబోతుందని అంటున్నారు జగ్గారెడ్డి. ఈ ఉగాదికి సినిమా కథ విని..వచ్చే ఉగాదికి సినిమా పూర్తి చేస్తామని అంటూనే..పనిలో పనిగా పీసీసీ చీఫ్, సీఎం అనుమతి తీసుకొని నటిస్తానంటూ..అప్పుడే పర్ఫామెన్స్ స్టార్ట్ చేశారు జగ్గారెడ్డి. ఇక సినిమా పేరును కూడా ప్రకటించేసిన ఆయన..జగ్గారెడ్డి ఎ వార్ ఆఫ్ లవ్ అనే టైటిల్‌తో మూవీ వస్తున్నట్లు చెప్పుకొచ్చారు.రాజకీయాల్లో ఫుల్ బిజీగా ఉండే జగ్గారెడ్డి..ఎవరికి అంత ఈజీగా టచ్‌లోకి రారు. ఎవరికి ఫోన్‌లో అందుబాటులోకి రారు. ఆయన మాట్లాడాలనుకుంటేనే ఎవరికైనా టచ్‌లోకి వెళుంటారు. ఇప్పుడు సినిమాలోకి ఎంట్రీ ఇస్తున్న జగ్గారెడ్డి..ఎంట్రీ కూడా ఓ లెవల్‌లో ఉంటుందన్న చర్చ జరుగుతోంది. జగ్గారెడ్డి..ది వార్ ఆఫ్ లవ్ అంటూ సినిమా ఎలా ఉండబోతుందనేది చెప్పకనే చెప్పారు. సినిమా పూర్తిగా తన నిజ జీవితానికి దగ్గరగా ఉంటుందని.. సినిమాలో లవ్ ఎపిసోడ్ ఉంటుందంటున్నారు జగ్గారెడ్డి. సినిమాలో అనేక అంశాలు ఉంటాయని చెబుతున్నారు

శ్రవణ్ లేని లోటు పూడ్చలేనిది

ఆయన కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు అజరామరం

ఆయన కుటుంబానికి అండగా ఉంటా : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజుర్నగర్ పురపాలక సంఘం మాజీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సీనియర్ నేత కస్తాల శ్రవణ్ మరణం తీరని లోటు అని అది ఇంకొకరితో పూడ్చ లేనిదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం సాయంత్రం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన శ్రవణ్ పార్థివ దేహాన్ని ఆయన నేడు సందర్శించి ఆయన కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని కప్పి నివాళులు అర్పించారు

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దివంగత శ్రవణ్ కుటుంబానికి పూర్తి అండ దండలందించడంతో పాటు శ్రవణ్ పిల్లలకు చదువు పూర్తి అయ్యేంత వరకు చదివిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.హుజుర్నగర్ నియోజకవర్గ ఎస్.సి సెల్ విభాగానికి అధ్యక్షుడిగా,మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ గా శ్రవణ్ అందించిన సేవలను ఆయన గుర్తుచేశారు.పసరు కట్టు వైద్యంలో ప్రజల మన్ననలు పొంది ప్రజాప్రతినిదిగా రాణించిన శ్రవణ్ మరణం తనను ఎంతగానో కలచివేసిందన్నారు.శ్రవణ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అదే సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుకుంటున్నాన్నారు.

రవాణా శాఖకు పేరు తేవాలి

హైదరాబాద్

తెలంగాణ పోలీస్ అకాడమీ లో కొత్తగా ఎంపికై నియమకపత్రాలు పొందిన అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ శ్రీనివాస్ రావు ,డిప్యూటీ డైరెక్టర్ నర్మదా , కొత్తగా నియమకమైన ఏఎంవిఐలు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతనంగా ఎంపికై నియామకాలు పొంది రవాణా శాఖ కు గొప్ప పేరు తేవాలని శిక్షణ పొందడానికి వచ్చిన వారికి అభినందనలు , శుభాకాంక్షలు. తరగతుల ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. భవిష్యత్ లో మీరంతా సమర్థవంతంగా పేరు తేవడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. గతంలో నెల రోజుల పాటు శిక్షణ ఉండేది ఇప్పుడు నెలుగు నెలల పాటు ఈ శిక్షణ ఉంటుంది. ఫీల్డ్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా పని చేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. రవాణా శాఖ గౌరవాన్ని కాపాడుతుంది. ఉద్యోగం పొందినప్పుడు ఎలా ఉంటారో దానిని ఎప్పటికీ కంటిన్యూ చేయాలి. మీరు చేసే పని రోడ్డు ప్రమాదాల్లో మరణాలు తగ్గించేలా పని చేయాలి. ఫిట్నెస్ ఉందా లేదా డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నమా లేదా అనే విధంగా పని చేయవద్దని అన్నారు.

ఈ శిక్షణ ద్వారా ప్రేమ ఆప్యాయత , కఠిన్యత ఉండాలి. ఇది కంటిన్యూ చేస్తే మీకు భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు రావు. రవాణా శాఖ మంచి పేరు తీసుకురండి. రవాణా శాఖ డిపార్ట్మెంట్ కి మొదటిసారి లోగో తయారు చేశాం. మీకు వాహనాలు వస్తున్నాయి.. దానిపై డిపెర్టమెంట్ లోగో ఉంటుంది. రవాణా శాఖ రూల్స్ పాటించని వారు మన వాహనాలు చూసిన మన లోగో ను చూసిన భయపడాలి. నియమ నిబంధనలకు లోబడి పని చేయండి. వారికి సాంస్కృతిక కార్యక్రమాలు పాటలు తదితర కంపిటిషన్ పెట్టండి. ఈ ట్రైనింగ్ ఐపోయిన తరువాత ఇప్పటికే ఉద్యోగాలు పొందిన పాత వారికి 50 మంది చొప్పున ఒక బ్యాచ్ గా రెండు నెలల శిక్షణ ఉండాలి. సమాజంలో మంచి ఆఫీసర్ గా ఉండాలి. గతంలో 46 జీవో ,317 జీవో కోసం పిలిస్తే డెరైక్టర్ శ్రీనివాస్ రావు స్పష్టంగా చెప్పాల్సింది చెప్పేవారు. మీ టాలెంట్ ప్రూవ్ చేసుకోవడానికి మంచి ప్లాట్ ఫామ్. ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్స్ , వాహన సారథి ఆటోమేటిక్ టెస్టింగ్ డ్రైవింగ్ సెంటర్స్ ఏర్పాట్లు చేస్తున్నాం. మీకు సమస్యలు ఏమున్న వింటాం పరిష్కారం చేస్తాం.. డిపార్ట్మెంట్ గౌరవం పెరగడం అవసరం. మరోసారి కాలేజి లో జాయిన్ అయ్యమనుకొని నేర్చుకోండి ఉ చదువుకోండి.

అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి: మంత్రి నారాయణ

అమరావతి.. మార్చి 11,

అమరావతి నిర్మాణానికి 64,721 కోట్లు ఖర్చవుతుందని మంత్రి నారాయణ ప్రకటించారు...మూడేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేసారు...అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాజీ సీఎం జగన్....ఆ తర్వాత ప్లేట్ ఫిరాయించారని ఎద్దేవా చేసారు..రాజధాని నిర్మాణం కోసం బహుళ పక్ష ఏజెన్సీలు,భూములు అమ్మడం,లీజుల ద్వారా నిధులు సేకరిస్తామన్నారు...అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల్లో బీజేపీ ఎమ్మెల్యే నుజనా చౌదరి అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానమిచ్చారు.

అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్(ఏజీసీ)లో ఇళ్లు,భవన నిర్మాణాలు,ట్రంక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్,ఎల్పీఎస్ మౌళిక సదుపాయాల అభివృద్ధి కోసం 64,721.48 కోట్లు ఖర్చవుతుందన్నారు మంత్రి..ఈ నిధులను వివిధ రూపాల్లో సేకరించి అమరావతి నిర్మాణం చేపడుతున్నాం.బహుళ పక్ష ఏజెన్సీలు,బ్యాంకుల నుండి లోన్ లు,కేంద్ర ప్రభుత్వం నుండి గ్రాంటులను పొందడం ద్వారా నిధుల సేకరిస్తున్నాం...రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లను దశల వారీగా మూడేళ్లలో అప్పగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.2019-24 మధ్య విధానపరమైన అనిశ్చితుల కారణంగా ఈ ప్రక్రియలో జాప్యం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు గారి మీద నమ్మకంతో 58 రోజుల్లోనే 34 వేల ఎకరాలు రైతులు ప్రభుత్వానికి ఇచ్చారని...ప్రపంచంలోనే టాప్ 5 రాజధానిగా అమరావతి ఉండాలని ముఖ్యమంత్రి గారు ఈ ప్రాజెక్ట్ డిజైన్ చేసారని చెప్పారు.రాజధాని నిర్మాణానికి అయ్యే ఖర్చులో ప్రపంచ బ్యాంకు,ఏడీబీ కలిసి 13,400 కోట్లు రుణం ఇస్తున్నాయని చెప్పారు.ఐఈచి బ్యాంకు 5 వేల కోట్లు లోన్ ఇస్తుంది...హడ్కో నుంచి 11000 కోట్లు రుణం రెండు మూడు రోజుల్లో వస్తుంది..కేంద్రం గ్రాంట్ కింద మరో 1560 కోట్లు ఇస్తుంది.అమరావతి లోపల భూములు అమ్మడం,లీజు ద్వారా అలాగే జాతీయ,అంతర్జాతీయ మార్కెట్ లో తక్కువ వడ్డీకి లోన్ తీసుకోవడం ద్వారా మిగిలిన నిధులు సమీకరిస్తామని మంత్రి నారాయణ అసెంబ్లీలో తెలిపారు....

అమరావతిలో 106 ప్రభుత్వ,ప్రభుత్వేతర రంగ సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.

టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభించేందుకు లెటర్ ఆఫ్ అగ్రిమెంట్ లు ఇచ్చేందుకు అథారిటీ అనుమతి తీసుకుంటున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు.అమరావతిలో ట్రంక్ రోడ్లు(మెయిన్ రోడ్లు) 165 అడుగులు,185 అడుగులతో రెండేళ్లలో పూర్తి చేస్తాం...ఎల్పీఎస్ రోడ్లు మూడేళ్లలో పూర్తి చేస్తాం.సగానికి పైగా నిర్మాణం జరిగిన అధికారుల భవనాలు ఏడాదిన్నరలో...మిగతావి రెండేళ్లు,అసెంబ్లీ,సెక్రటేరియట్,హైకోర్టు నిర్మాణాలను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు..2014-19 మధ్యలో అమరావతిలో 131 సంస్థలకు 1277 ఎకరాలు కేటాయించగా....గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలతో కొన్ని సంస్థలు వెనక్కి వెళ్లిపోయాయని అన్నారు.గతంలో కేటాయించిన మొత్తం 31 సంస్థలకు 629.3 ఎకరాలు కొనసాగిస్తుండగా...రెండు సంస్థలకు 5.5 ఎకరాలు వేరొక ప్రాంతాల్లో కేటాయిస్తున్నామన్నారు...మరో 16 సంస్థలకు గతంలో చేసిన కేటాయింపుల్లో మార్పులు చేయడంతో పాటు వేరొక చోట 48.74 ఎకరాలు కేటాయించామన్నారు...మరోవైపు 13 సంస్థలకు 177.24 ఎకరాలు గతంలో చేసిన కేటాయింపులు రద్దు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు...మొత్తంగా 683.6 ఎకరాలను వివిధ సంస్థలకు కేటాయిస్తూ ఈనెల 10న జరిగిన కేబినెట్ సబ్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నామన్నారు మంత్రి నారాయణ..

అమరావతి నిర్మాణానికి 30 వేల ఎకరాలు కావాలని జగన్ గారు ఇదే అసెంబ్లీ సాక్షిగా చెప్పారు.కానీ ప్రభుత్వం మారగానే ప్లేటు ఫిరాయించి మూడు ముక్కలాట ఆడి ఎక్కడా రాజధాని చేయలేదు.గత ఐదేళ్లలో రాజధాని కి భూములిచ్చిన రైతులను నానా ఇబ్బందులు పెట్టారు.శాడిజంతో కక్ష సాధింపుతో ఆర్ - 5 జోన్ చేసి 50 వేల మందికి ఒక సెంట్ భూమి ఇచ్చారు.వారికి కూడా ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తున్నాం..వేరొక చోట స్థలం కేటాయించి అమరావతి భూములను రాజధాని కోసం తీసుకుంటామన్నారు.

పర్యాటకం.. ఐదవ స్థానంలో తెలంగాణ

హైదరాబాద్, మార్చి 11,

పర్యాటకులను ఆకర్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. కేంద్ర పర్యాటక శాఖ విడుదల చేసిన 2024కు సంబంధించిన వార్షిక నివేదిక గణాంకాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి.దేశీయ టూరిస్టులు, విదేశీ పర్యాటకులకు సంబంధించిన వార్షిక నివేదికతో పాటు డిసెంబర్ నెల గణాంకాలను ఈ నివేదిక వేర్వేరుగా వెల్లడించింది. దేశీయ, విదేశీ టూరిస్టులను ఆకర్షించడంలో మెరుగైన ప్రదర్శనను కనబర్చింది. 2024 21,01,020 మంది దేశీయ టూరిస్టులను ఆకర్షించి దేశంలో టాప్‌బె నిలిచింది.23.92 శాతంతో ఢిల్లీ మొదటి స్థానంలో, 20.04 శాతంతో మహారాష్ట్ర రెండోస్థానంలో 7.43 శాతంతో కేరళ మూడోస్థానంలో, 6.99 శాతంలో తమిళనాడు నాలుగో స్థానంలో ఉండగా.. తెలంగాణ ఐదో స్థానంలో నిలిచింది. 2024 జనవరి- డిసెంబర్ మధ్య కాలంలో దేశంలో దేశీయ టూరిస్టులు 3,02,30,507 మంది పర్యటించారు.వీరిలో 6.95 శాతం మంది తెలంగాణలో వర్యటించారు. 2023లో 2,78,77,640 మంది పర్యాటకులను ఆకర్షించగా.. ఇందులో రాష్ట్రానికి వచ్చిన వారు 6.7 శాతం మంది అని కేంద్రం వెల్లడించింది. గతేడాది తెలంగాణలో పర్యటించిన పర్యాటకుల్లో పురుషులు 65.83 శాతం కాగా.. మహిళలు 34.17 శాతం ఉన్నట్లు పేర్కొంది.దేశీయ టూరిస్టులను ఆకర్షించడంలో 2024లో దేశంలో ఐదోస్థానంలో నిలిచిన తెలంగాణ.. విదేశీ పర్యాటకుల విషయంలో మాత్రం వెనుకబడిపోయింది. దీంతో విదేశీ టూరిస్టుల వార్షిక నివేదికలో టాప్ చోటు దక్కలేదు. అయితే గతేడాది డిసెంబర్ నెలలో మాత్రం తెలంగాణకు వచ్చే విదేశీ పర్యాటకులు పెరిగారు.2024- డిసెంబర్‌లో దేశానికి 10,28,765 మంది వచ్చారు. వీరిలో 4.67శాతం మంది తెలంగాణకు వచ్చినట్లు కేంద్రం చెప్పింది. దీంతో డిసెంబర్ జాబితాలో మాత్రం ఐదస్థానంలో నిలిచింది. తెలంగాణకు వస్తున్న విదేశీ పర్యాటకుల్లో ఎక్కువ మంది సెలవు రోజుల్లో గడపడానికి, వ్యాపార లావాదేవీల కోసం, మెడికల్ అవసరాల నిమిత్తం వచ్చే వారే ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి.ఇందులో అమెరికా నుంచి వచ్చిన వారు 24.38 శాతం, యూకే నుంచి 11.48 శాతం, ఆస్ట్రేలియా నుంచి 10.33 శాతం, బంగ్లాదేశ్ నుంచి 5.91 శాతం, కెనడా నుంచి 5.73 శాతం మంది ఉన్నారు. డిసెంబర్ నెలలో తెలంగాణకు వచ్చిన విదేశీ పర్యాటకుల్లో 54 శాతం మంది పురుషులు ఉండగా.. 46 శాతం మంది మహిళలు ఉన్నారు.

అన్నీ తానై...అంతా తానై.. గెలుపులో బండి మార్క్

కరీంనగర్, మార్చి 11,

రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు వచ్చాయి. అవి అందరూ ఓట్లేసే ఎన్నికలు కావు. చదువుకున్న వారు అదీ డిగ్రీ ఆపైన చదువుకున్న టీచర్లు, గ్రాడ్యూయేట్లు మాత్రమే ఓట్లేసే ఎన్నికలు. వారిని కన్వీన్స్ చేసి ఓట్లు వేయించుకోవడం అంత ఈజీ కాదు. అయినా బీజేపీ ముందుగానే అభ్యర్థులను ప్రకటించి రంగంలోకి దిగింది. ప్రకటించిన అభ్యర్థులు కొత్తవారు. నాలుగు జిల్లాల్లో ఉన్న

ఆ పార్టీ క్యాడర్‌కి కూడా సుపరిచిత నేతలేం కాదు. అయినా ఆ ఇద్దరు విజయం సాధించారు. ఇప్పుడా విక్టరీపై విశ్లేషణలు జోరుగా సాగుతున్నాయి. ఆ విక్టరీ వెనక ఎవరున్నారు..? గెలుపుకు ఏయే అంశాలు దోహదపడ్డాయి..?ఉత్తర తెలంగాణలో కమలం వికసించింది. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను కైవసం చేసుకుని బీజేపీ తన సత్తా చాటింది. అటు టీచర్ల ఎమ్మెల్సీ ఇటు గ్రాడ్యూయేట్ ఎమ్మెల్సీ స్థానాలను తన ఖాతాలో వేసుకుని దూకుడు ప్రదర్శిస్తోంది. రెండు సీట్లను గెలుచుకోవడం కోసం పక్కా స్కెచ్‌తో రంగంలోకి దిగి ప్రత్యర్థులను మట్టి కరిపించారు కమలనాథులు.. అందరికంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించింది బీజేపీ.. పట్టభద్రుల స్థానానికి సంగారెడ్డి జిల్లాకు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డిని.. ఉపాధ్యాయ నియోజకవర్గానికి ప్రైవేట్ విద్యానంస్థల అధినేత మల్క కొమురయ్యలను ఖరారు చేసింది.ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా అటు పార్టీలో పెద్ద పేరున్న నేతలేం కాదు. ఇటు ప్రజల్లో పలుకుబడి కూడా అంతంత మాత్రమే. అయితే క్యాండేట్‌లను ప్రకటించడమే ఆలస్యం క్యాంపేయినింగ్ స్టార్ట్ చేసింది కాషాయ పార్టీ. ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే అభ్యర్థులు ప్రచారం ప్రారంభించడం ప్లస్ పాయింట్‌గా మారింది.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బరిలోకి దిగకపోవడంతో అధికార కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా పోరు మారింది. దాంతో రెండు పార్టీలు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.బీజేపీ నాయకత్వం మొత్తం రంగంలోకి దిగి తమదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తించింది. ఉత్తర తెలంగాణలో జరిగిన ఎన్నికలను డీల్ చేసేందుకు అటు సంఘ్ పరివార్, ఇటు బీజేపీ క్యాడర్‌ను ఫీల్డ్‌లోకి దించి ఎక్కడిక్కడ బాధ్యతలను అప్పగించారు. ముందుగా పార్టీ క్యాడర్‌తో మీటింగ్‌లు నిర్వహించి. ఎన్నికల్లో గెలుపు ఆవశ్యకతను చెప్పి వారిని సమాయాత్తం చేశారు. క్యాడర్‌ను మోటివేట్ చేసే బాధ్యతల్ని పార్టీలోని ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు తీసుకున్నారు.క్యాడర్‌కు శిక్షణ పూర్తికాగానే ఓటర్లను కలిసే కార్యక్రమానికి రూపకల్పన చేసి క్షేత్రస్థాయి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ వ్యవహారాలు అన్నీ చక్కదిద్దే బాధ్యతతో పాటు, ప్రచారాన్ని లీడ్ చేసారు కేంద్రమంత్రి బండి సంజయ్.. 25మందికి, 50మంది ఓటర్లకు ఒకరు చొప్పున పచ్చీస్ ప్రభారీ, పచాస్ ప్రభారీలను ఇన్చార్జులుగా నియమించి వారిని మానిటర్ చేసే పనిని సైతం సంజయ్ స్వయంగా చేపట్టారంటే బీజేపీ ఈ ఎన్నికలను ఎంత చాలెంజ్‌గా తీసుకుందో అర్థం చేసుకోవచ్చు.పచ్చీస్ ప్రభారీలతో కేంద్రమంత్రి నిత్యం మాట్లాడుతూ వారిని ఉత్తేజపరచడమే కాకుండా వారితో భారీ సమావేశాలను సైతం ఏర్పాటు చేసారు. కాంగ్రెస్ పార్టీ బహిరంగసభలను నిర్వహించి సీఎం రేవంత్‌తో ప్రసంగింప చేస్తే బీజేపీ రూట్ మార్చి ఇంచార్జిలతో సమావేశాలను నిర్వహించింది. ఆ ఇంచార్జ్‌లు ఒక్కొక్క ఓటరును కనీసం రెండ్రోజులకు ఓసారి కలిసేలా ప్లాన్ చేశారు. బీజేపీ తమకు ఉన్న అన్ని వనరులను ఉపయోగించి పట్టభద్రులకు, టీచర్లకు ఉన్న సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేసింది.వారి సమస్యలు తెలుసుకుని గత ప్రభుత్వం.. ప్రస్తుతం ప్రభుత్వం తీరును ఎండగడుతూ ప్రచారం సాగించింది. క్యాంపెయినింగ్ బాధ్యత అంతా తన భుజాలపై వేసుకున్న సంజయ్? తమ పార్టీ వివిధ సమస్యలపై పోరాడిన తీరును.. 317 జీవో.. నిరుద్యోగుల సమస్యలపై గతంలో చేసిన కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగడం బాగా కలిసి వచ్చింది. పైగా బీజేపీకి ఉన్న ఎనిమిది మంది ఎమ్మెల్యేల్లో ఏడుగురు ఈ స్థానం పరిధిలోనే ఉండటం. ఎంపీల్లో నలుగురు ఇక్కడే ఉండటం ప్లస్ పాయింట్‌గా మారింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు దాదాపు నెల రోజుల పాటు ఇతర పనులను పక్కనబెట్టి ఎమ్మెల్సీ పనిలోనే ఉండటం బాగా కలిసి వచ్చిందని చెప్పాలి.

కవితక్కకు చెక్ పెట్టేందుకు రాములమ్మ..

హైదరాబాద్, మార్చి 11,

విజయశాంతిని ఏ విధానంలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించారు? దీని వెనక కాంగ్రెస్ పాటించిన విధానాలు ఏమిటి? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇప్పుడు తెలుస్తున్నాయి. వీటిని స్వయంగా విజయశాంతే చెప్పారు. ఎమ్మెల్సీగా నామినేషన్ వేయడానికి ఆమె శాసనమండలికి సోమవారం వెళ్లారు. ఆమె వెంట వందల మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. ఈ క్రమంలోనే ఆమెను మీడియా ప్రతినిధులు కలిసి పలు ప్రశ్నలు అడిగారు. ఈ సందర్భంగా ఆమె వాటికి స్పష్టమైన సమాధానాలు చెప్పారు..” నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. శాసనమండలిలో ప్రభుత్వం తరఫున నేను మాట్లాడతాను. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను. మండలిలో కవితకు సభ్యత్వం ఉంది. నాక్కూడా అందులో ఇప్పుడు సభ్యత్వం లభించింది. నేను ఒక ఉద్యమ నేపథ్యం నుంచి వచ్చాను. నా వాణి నేను వినిపిస్తాను.. కవిత బీసీ వాదం ఎత్తుకుంటే.. బీసీనైన నన్ను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది. మండలిలో ప్రభుత్వంపై విమర్శలు చేసే విపక్షాలకు సరైనతీరుగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత నాపై కూడా ఉంది. ఒకరకంగా కవితకు నేను ఏంటో చూపించాల్సిన అవసరం ఉందని” విజయశాంతి పరోక్షంగా వ్యాఖ్యానించారు.విజయశాంతిని శాసనమండలికి పంపించడానికి ప్రధాన కారణం.. కవితకు దీటైన నాయకురాలు ఉండాలని.. అందువల్లే కాంగ్రెస్ పార్టీ విజయశాంతిని మండలికి పంపించిందని మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇక ఇదే సమయంలో విజయశాంతి కూడా కవితకు పోటీ ఇస్తానని చెప్పడం.. నేనంటే చూపిస్తానని వ్యాఖ్యానించడం.. సంచలనం కలిగిస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ పై విడుదలైన అనంతరం

కవిత శాసనమండలిలో బీసీ వాదం వినిపిస్తున్నారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక్క మహిళ నాయకురాలు కూడా కవితకు దీటుగా సమాధానం ఇవ్వలేకపోతున్నారు. అందువల్లే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విజయశాంతిని ఎమ్మెల్సీగా నియమించింది అని తెలుస్తోంది. ఇక ఇదే విషయంపై విజయశాంతి కూడా క్లారిటీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి ఒక లక్ష్యంతోనే తనను ఎమ్మెల్సీ చేశారని వ్యాఖ్యానించారు. అయితే ఎమ్మెల్సీగా గెలిచారు కాబట్టి.. మంత్రివర్గంలో అవకాశం దక్కుతుందా అని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. లెట్స్ వెయిట్ అండ్ సి అని విజయశాంతి బదులు ఇచ్చారు. అంటే ఈ లెక్కన విజయశాంతి త్వరలో మంత్రి కూడా కాబోతున్నారని తెలుస్తోంది. అయితే విజయశాంతికి మంత్రిత్వ శాఖ ఇస్తే మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో పని చేసిన వారు ఊరుకుంటారా? అధిష్టానం పై ఆగ్రహం వ్యక్తం చేయరా? అనే ప్రశ్నలు రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

భార్యపై హత్యాయత్నం చేసిన భర్త

తిరుపతి

పెళ్లకూరు మండలం టెంకాయతోపు గుర్రపుతోటలో దారుణం జరిగింది. భార్య లక్ష్మిప్రియను అతి కిరాతకంగా స్క్రూడ్రైవర్తో భర్త హేమంత్ పొడిచాడు. లక్ష్మిప్రియ కేకలు విని స్థానిక యువకులు అక్కడికి చేరుకోవడంతో భర్త హేమంత్ పరారయ్యాడు.

శ్రీ కాళహస్తి కి చెందిన హేమంత్ కుమార్ అనే యువకుడు కడప జిల్లా రైల్వే కోడూరు చెందిన లక్ష్మి ప్రియ ను ప్రేమించి పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. హేమంత్ కుమార్ పెళ్లైన కొద్ది రోజుల నుండే లక్ష్మి ప్రియాను కట్నం డబ్బులు కోసం వేధించడం మొదలుపెట్టాడు. పలుమార్లు లక్ష్మిప్రియపై దాడి చేసి కట్నం డబ్బులు తెస్తావా తేవా లేకుంటే నేను ఇంట్లో నుంచి తరిమేస్తానని కొట్టడంతో తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అక్కడే ఉంటుంది.

వివాహమైన సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మిప్రియపై భర్త హేమంత్ కుమార్ అనుమానం పెంచుకున్నాడు.నాలుగు నెలల క్రిందట భార్య వద్దకు వెళ్లి నిన్ను బాగా చూసుకుంటాను నాతో వచ్చేయి మనం వేరు కాపురం ఉందామని చెప్పి కాళహస్తిలోని ఓ ఇంటిని అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు.ఈ క్రమంలో రెండు రోజుల క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడి పాల్పడ్డాడు.దాడిలో గాయపడిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మబలికించి పెళ్లకూరు మండలం టెంకాయతోపు వద్దకు తీసుకు వచ్చి ఆ మహిళపై అత్యంత కిరాతకంగా స్క్రూడ్రైవర్తో పొడిచి కత్తితో దాడి చేశాడు.

దాడి చేస్తున్న సమయంలో అటుగా వెళుతున్న నలుగురు యువకులు గమనించి ఆ మహిళను కాపాడారు. ఈ క్రమంలో నిందితుడు హేమంత్ అక్కడి నుంచి పరారైయ్యాడు. ప్రేమించి నమ్మబలికి ప్రేమ వివాహం చేసుకున్న ఆ మహిళపై అత్యంత కిరాతకంగా దాడి చేయడంతో ప్రస్తుతం ఆస్పత్రిలో ఆ మహిళ చికిత్స పొందుతుంది.

40 నెలల్లో ఎస్టీపీపీ 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ పూర్తి చేయాలి

మంచిర్యాల

జైపూర్ వద్ద గల 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ఇప్పటికే టెండర్లు పూర్తి కాగా ఈ నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వ సంస్థ అయిన భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (బి.హెచ్. ఇ.ఎల్.) తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్.బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్), ఎల్.వి.సూర్యనారాయణ, డైరెక్టర్(పీ అండ్ పీ) కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం.సుభానీ, సింగరేణి విద్యుత్ విభాగం ఉన్నతాధికారులు, బి.హెచ్.ఇ.ఎల్. నుంచి జనరల్ మేనేజర్ మరియు హెడ్ పార్థసారథి దాస్, జీఎం జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. గరిష్టంగా నాలుగు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా వచ్చే నెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇచ్చిన షెడ్యూల్ లోపే పనులు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. పవర్ ప్రాజెక్టు ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని వినియోగించుకుని త్వరితగతిన ప్లాంట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా బీహెచ్ఈఎల్ జీఎం అండ్ హెడ్ శ్రీ పార్థసారథి దాస్ మాట్లాడుతూ.. సింగరేణి పవర్ ప్లాంట్ను అతి ప్రాధాన్య ప్రాజెక్టుగా తమ బోర్డు నిర్ణయించిందని, ఈ నేపథ్యంలో పనులను వెంటనే ప్రారంభిస్తామన్నారు. గతంలో చేపట్టిన 1200 మెగావాట్ల ప్రాజెక్టులో ఎదురైన సమస్యలను ముందే అధిగమించేలా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు.

అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవి వైఎస్ షర్మిలా రెడ్డి

విజయవాడ అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చి, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తుంది కూటమి ప్రభుత్వమని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ఆరోపించారు. మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి. తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. వారి గొంతు నొక్కి, ఆందోళనలు అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంత చేష్టలకు పరాకాష్ట. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవి. వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చించాలి. అంగన్వాడీలకు నెలకు గౌరవ వేతనం రూ.26వేలు ఇవ్వాలి. తక్షణం గ్రాట్యూటి చెల్లింపు హామీని అమలు చేయాలి. మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి. హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి. పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20వేలు ఇవ్వాలి. వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

వారసుల కోసం ఆరాటం

వరంగల్, మార్చి 11,

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు, జనగామ డీసీసీ పీఠంపై ఎవరికి దక్కుతుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ములుగు జిల్లా అధ్యక్ష పదవి రేసులో మంత్రి సీతక్క కుమారుడు సూర్య, జనగామ జిల్లా డీసీసీ అధ్యక్ష రేసులో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అత్త ఝాన్సీ రెడ్డి ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అత్త ఝాన్సీరెడ్డికి ఎలాంటి పదవి లేకపోవడంతో నియోజకవర్గంలో ప్రొటోకాల్ సమస్య వస్తుందట.ములుగు జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం పైడాకుల అశోక్ ఉన్నారు. ఆయన జడ్పీ చైర్మన్ కుర్చీలో కూర్చోవాలని తెగ ఆరాట పడుతున్నాడట. మంత్రి సీతక్కకు కూడా తన మదిలో మాట చెప్పేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ములుగు జిల్లా అధ్యక్ష పగ్గాలు సీతక్క కుమారుడు సూర్యకు ఇస్తారనే చర్చ జరుగుతుంది. ఇక జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవిలో ప్రస్తుతం కొమ్మూరి ప్రతాపరెడ్డి కొనసాగుతున్నారు. వరస వైఫల్యాలు, పార్టీలో ఆయనపై తీవ్ర వ్యతిరేకత నేపథ్యంలో అక్కడ బలమైన నేతకు డీసీసీ పగ్గాలు ఇవ్వాలని అధినాయకత్వం భావిస్తుందట.హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం..వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కొనసాగుతున్నారు. 2010 నుంచి 14 సంవత్సరాల పాటు కంటిన్యూగా డీసీసీ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ఈ సారి పార్టీ పగ్గాలు వేరే వాళ్ల చేతిలో పెట్టాలని నాయిని కోరుతున్నారట. పనిలో పనిగా తన మదిలో ఉన్న రెండు పేర్లను అధిష్టానం పెద్దల చెవిలో వేశారట. ఇక వరంగల్ జిల్లా అధ్యక్షురాలిగా ఎర్రబెల్లి స్వర్ణ కొనసాగుతున్నారు. మంత్రి కొండా సురేఖతో సఖ్యత లేకపోవడంతో ఎర్రబెల్లి స్వర్ణను స్థానంలో మరొకరిని నియమిస్తారని టాక్ వినిపిస్తోంది.జయశంకర్ భూపాలపల్లి జిల్లా డీసీసీ ప్రెసిడెంట్‌గా ప్రకాష్ రెడ్డి ఉన్నారు. ఆయన ఇప్పుడు రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. దీంతో అతడి స్థానంలో కొత్తవ్యక్తిని డీసీసీ అధ్యక్షుడి కుర్చీలో కూర్చోబెట్టాలని పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లుగా చర్చ జరుగుతుంది.

మార్పు కచ్చితంగా ఉంటుందని భావిస్తున్న నేపథ్యంలో మంత్రి శ్రీధర్ బాబు ఇక్కడ నిర్ణయాత్మక పాత్ర పోషించే అవకాశం ఉంది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ప్రస్తుతం భరత్ చంద్రారెడ్డి కొనసాగుతున్నారు. ఈయన స్థానంలో కొత్త వ్యక్తికి అవకాశం కల్పిస్తారనే చర్చ జరుగుతోంది. ఇక్కడ సీఎం సలహాదారుడు వేం నరేందర్ రెడ్డితో పాటు, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఓఎం మురళీనాయక్ నిర్ణయం కీలకం కానుంది.నామినేటెడ్ పదవులపై నేతల ఆశలు సన్నగిల్లుతున్నాయట. అందుకే కనీసం పార్టీ పదవులతోనైనా సర్దిపెట్టుకోవాలని భావిస్తున్నారట. ముఖ్యంగా డీసీసీ పీఠంపైనే ఎక్కువ మంది దృష్టి పెట్టినట్లుగా తెలుస్తుంది. ఓరుగల్లు కాంగ్రెస్ నేతల వారసులు, అనుచరుల ఆశలు ఎంతవరకు నెరవేరుతాయో చూడాలి మరి.

లారీ పోవడంతో వ్యక్తి మృతి

రంగారెడ్డి

రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం జరిగింది. రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పక్కన ఒక గోదాం వద్ద నిద్రిస్తున్న వ్యక్తి పైనుండి గుర్తుతెలియని లారీ దూసుకెళ్లింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా లారీ రివర్స్ తీసుకునే క్రమంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. మంగళవారం ఉదయం ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించడంతో, సంఘటన స్థలానికి చేరుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు...

లిఫ్ట్ ప్రమాదంలో టిజీఎస్పీ అడిషనల్ కమాండెంట్ మృతి

రాజన్న సిరిసిల్ల

తెలంగాణ స్పెషల్ పోలీస్ 17వ బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ గా పనిచేస్తున్న తొట గంగారాం (58) లిఫ్ట్ ప్రమాదంలో గాయపడి మృతి చెందారు. అయన గతంలో తెలంగాణ సచివాలయానికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఓ అపార్ట్ మెంట్ లో సోమవారం అర్ధరాత్రి డిన్నర్ చేశారు. అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు లిఫ్ట్ వద్ద కొద్దిసేపు వెయిట్ చేశారు. ఏదో సౌండ్ రావడంతో లిఫ్ట్ వచ్చిందనుకొని డోర్ ఓపెన్ చేసి లోపలికి వెళ్లగా కింద పడ్డారు. తీవ్రగాయాలపాలైన ఆయనను ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన డాక్టర్లు అప్పటికే గంగారాం చనిపోయారని నిర్ధారించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సిద్దులం గ్రామానికి చెందిన గంగారామ్ కు భార్య , ముగ్గురు పిల్లలున్నారు. . గంగారాం మృతితో పోలీస్ శాఖలో విషాదం నెలకొంది. ఆయన మృతి విషయం తెలునుకున్న కుటుంబనభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.

టీడీపీ అధ్యక్షుడి కారుకు నిప్పు

అన్నమయ్య

అన్నమయ్య జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. మంగళవారం ఉదయం రామసముద్రం మండల టీడీపీ అధ్యక్షుడు విజయగౌడ్ కారుకు గుర్తు తెలియని దుండగులు నిప్పు అంటించారు. ఈ మంటల్లో కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిప్పంటించిన దుండగుల కోసం గాలిస్తున్నారు.

కొత్త ఎమ్మెల్సీలంతా నల్గొండ వాళ్లే

నల్గొండ, మార్చి 11, తెలంగాణలో రాజకీయాలు విచిత్రంగా ఉన్నాయి. తెలంగాణ విషయంలో పార్టీల ఆలోచనలు ఒకేలా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ సీట్లకు ఒకే జిల్లాకు చెందిన నలుగుర్ని ఆయా పార్టీలు ఎంపిక చేశాయి. ఒక విధంగా చెప్పాలంటే ఆ జిల్లాకు రాజకీయ పార్టీలు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాయో కళ్లకు కట్టినట్టు కనిపిస్తోంది. ఎట్టకేలకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లకు సోమవారం చివరి తేదీ కావడంతో ప్రధాన పార్టీలు తమ తమ అభ్యర్థులను ఆదివారం సాయంత్రం ప్రకటించారు. పుకార్లుకు ఏమాత్రం ఛాన్స్ ఇవ్వకుండా బీఆర్ఎస్ ఒకరు, కాంగ్రెస్ నుంచి ముగ్గురు, సీపీఐ నుంచి ఒకర్ని ఎంపిక చేశారు. ఐదుగురు అభ్యర్థులు సోమవారం ఉదయం తమ నామినేషన్లు దాఖలు చేయనున్నారు. పోటీ లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం కానుంది.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించాయి అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు. పార్టీలు ప్రకటించిన ఐదుగురు అభ్యర్థుల్లో నలుగురు అభ్యర్థులు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందినవారు ఉన్నారు. కేవలం విజయశాంతి మినహా ఆ నలుగురు ఆ జిల్లాకు చెందినవారే. గతంలో ఇలాంటి సందర్భం ఎప్పుడూ రాలేదన్నది కొందరు రాజకీయ నేతల మాట. దీనిబట్టి ఆ జిల్లాకు ఎంత ప్రయార్టీ ఇస్తున్నారో అర్థమవుతోంది.అధికార కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు అభ్యర్థుల్లో ఇద్దరు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వారు. ఒకరు దామరచర్ల మండలానికి చెందిన మాజీ జడ్పీటీసీ సభ్యుడు, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్. ఎస్టీ కోటాలో ఆయన్ని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది ఏఐఐసీ.మరో అభ్యర్థి అద్దంకి దయాకర్ కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన వ్యక్తి. ఆత్మకూరు(ఎస్) మండలం నెమ్మికల్‌కు చెందిన వ్యక్తి. మాల మహానాడు నేతగా గుర్తింపు పొంది కాంగ్రెస్‌లో చేరారు. రెండుసార్లు తుంగతుర్తి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. అయితే గత ఎన్నికల్లో ఆయన తన సీటును త్యాగం చేశారు. దీంతో ఆయనకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించింది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల ముందు కుదిరిన ఎన్నికల పొత్తులో భాగంగా ఒక స్థానాన్ని సీపీఐకి కేటాయించింది కాంగ్రెస్ పార్టీ.సీపీఐ అభ్యర్థి కూడా నల్గొండ జిల్లా వ్యక్తికే. సీపీఐ ఆ జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్న నెల్లికంటి సత్యం శాసనమండలి లో అడుగు పెట్టడం లాంచనమే అయ్యింది. మునుగోడు మండలం ఎలగలగూడేనికి చెందినవారాయన. సీపీఐలో దిగువ స్థాయి నుంచి జిల్లా కార్యదర్శి వరకు ఎదిగారు. గత ఎన్నికల్లో మునుగోడు అసెంబ్లీ స్థానం కోసం పట్టుబట్టింది. అప్పుడు ఒప్పందం ప్రకారం సీపీఐ వెనక్కి తగ్గింది. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఆ పార్టీ మండలిలో అడుగు పెట్టనుంది.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించిన ఏకైక అభ్యర్థి దాసోజు శ్రవణ్ కుమార్. ఆయన కూడా నల్లగొండ జిల్లాకు చెందిన వ్యక్తి. విద్యార్థి దశ నుంచే ఆయన క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతూ వచ్చారు. దీంతో కారు పార్టీ ఆయనకు అవకాశం ఇచ్చింది. మొత్తానికి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలకు చూస్తుంటే నల్గొండ జిల్లాపై ప్రధాన పార్టీలు గురిపెట్టినట్టు కనిపిస్తోంది.

నిండా ముంచుతున్న మొక్కజొన్న

వరంగల్, మార్చి 11, జన్యుమార్పిడి ఆహార పంటలు పర్యావరణానికి చాలా డేంజర్. ఎందుకంటే అది పర్యావరణంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపుతుందో ఊహించడం కష్టం. సంప్రదాయ మొక్కలకు సమస్య. కానీ మారుమూల ప్రాంతాల్లో విత్తనోత్పత్తి కోసమంటూ రహస్యంగా ప్రయోగాలు చేస్తుండడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. ములుగు జిల్లా వెంకటాపూర్ పరిసరాల్లో మొక్కజొన్న సాగు జోరుగా సాగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ చేతులెత్తేయడంతో మ్యాటర్ మొత్తం బయటపడింది. ఈ మొక్కజొన్న సాగు చుట్టూ ఎన్నో డౌట్లు అలాగే ఉన్నాయి. జవాబులే రావాల్సి ఉంది.ఈ మొక్కజొన్న పొత్తుల్ని చూడండి.. ఇది సీడ్స్ ఉత్పత్తి కోసమంటూ ఏజెన్సీ ఏరియాల్లో పండిస్తున్న పంట. సీడ్స్ కోసం పత్తి అయినా మరొకటైనా రైతులతో ఒప్పందాలు చేసుకుని పండించడం ఒకెత్తు. కానీ ఇక్కడ మాత్రం ఇవేవీ లేవు. అంతా సీక్రెట్. సీడ్స్ తేవడం, స్థానిక రైతులకు పండించాలని చెప్పడం, పంట మొత్తం కొంటామని నమ్మించడం ఇదే జరుగుతోంది. ఇప్పుడు దిగుబడి రాక సీడ్ ఆర్గనైజర్ అడ్రస్ లేకుండా పోవడం రైతులు రోడ్డెక్కడంతో కార్న్ సీడ్స్ చుట్టూ డార్క్ సీక్రెట్స్

అన్నీ ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి.గద్వాల్, ఉమ్మడి మహబూబ్ నగర్ ఏరియాల్లో అక్కడక్కడ కాటన్ సీడ్స్ కోసం పంట పండిస్తుంటారు. కానీ ములుగు జిల్లాలో మాత్రం మొక్కజొన్న సీడ్స్ కోసమంటూ ప్రయోగాలు చేస్తున్నారా.. లేకుంటే ఇది జన్యుమార్పిడి మొక్కజొన్న పంటా అన్నది కీలకంగా మారింది. ఎందుకంటే జన్యుమార్పిడి ఆహార పంటలు పండించాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులు తీసుకోవాలి. ఇష్టంవచ్చినట్లు చేయడానికి వీల్లేదు. ఎందుకంటే జీన్ మోడిఫైడ్ సీడ్స్ తో బయో డైవర్శిటీకి ముప్పు ఉంటుంది. మనం తినే ఫుడ్స్ లో మారిపోయి అది ఆరోగ్యంపై ఎలాంటి ఎఫెక్ట్ చూపిస్తుందో అంచనా వేయడం కష్టం. అందుకే వీటి అనుమతుల విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు.మెయిన్ క్వశ్చన్ ఏంటంటే.. ములుగు ఏరియాలో పండిస్తున్న మొక్కజొన్న క్రాప్ జెనెటికల్లీ మోడిఫైడా కాదా అన్నది ఒకటి.. సీడ్స్ కోసమే పండిస్తున్నారా అన్నది ఇంకొకటి. ఒకవేళ సీడ్స్ కోసమే పండిస్తే అనుమతులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు ఎక్కడ? ఒకవేళ జన్యుమార్పిడి విత్తనాలను నేరుగా తీసుకొచ్చి సాగు చేయిస్తుంటే ఆ అనుమతులు ఏవి? అన్నది కీలకంగా మారాయి. ములుగు ఏరియాలో సాగవుతున్న మొక్క జొన్న క్రాప్ చుట్టూ సవాలక్ష డౌట్లు పెరుగుతున్నాయి. ఒక్కసారి ఈ విత్తన బ్యాగ్ చూడండి.. దీనిపై పేరు లేదు ఊరు లేదు. జస్ట్ ఒక కోడ్ మాత్రమే ఉంది. ఇది కూడా పెద్ద డౌట్. రైతులు చెబుతున్నదాని ప్రకారం ఈ సీడ్స్ అన్నీ విదేశాల నుంచే వస్తున్నాయంటున్నారు. అదే జరిగితే క్వారంటైన్ ఎటు వెళ్లింది.. చెకింగ్స్ ఏమి చేశారు.. ఇక్కడిదాకా ఎలా వచ్చాయి అన్నది కీలకంగా మారుతున్నాయి.అడ్రస్ లేకుండా వెళ్లిన సీడ్ ఆర్గనైజర్స్ ను పట్టుకుంటేనే అసలు నిజాలు తెలుస్తాయంటున్నారు. నిజానికి బీటీ కాటన్ చాలా మందికి తెలుసు. గతంలో పత్తి దిగుబడులు రాక చీడపీడల కారణంగా రైతులు చాలా నష్టపోయే వారు. కానీ బీటీ ఎప్పుడైతే ఎంటర్‌అయిందో పత్తి దిగుబడులు పెరిగాయి. చీడపీడల బాధలు తప్పాయి. బీటీ అంటే బాసిల్లస్ థురెంజియెన్సిస్. ఇందులో క్రై2 ఏసీ అనే జన్యువు కీలకంగా ఉంటుంది. ఇది పత్తిని ఆశించే పురుగు పత్తి ఆకును తినగానే చనిపోయేలా చేస్తుంది. విషపూరితం అన్న ఇది వాణిజ్య పంట అయిన పత్తికి వర్కవుట్ అయింది. అదే ఆహార పంటల్లో ఇలా జన్యుమార్పిడి చేస్తే అది తినే జనాలు, పశు పక్ష్యాదులపై ఎలాంటి డేంజర్ ఎఫెక్ట్ చూపుతుందన్నది క్వశ్చన్ మార్క్. అందుకే వీటి అనుమతులు అంత సులువుగా రావుకానీ మొక్కజొన్నపై చాలానే సాగు చేస్తే ఎకరాకు 4 టన్నుల పంట దిగుబడి వస్తుందని.. భారీగా ఆదాయం వస్తుందని ఆశ చూపించడంతో.. దాదాపు 5 నుంచి 6 వేల ఎకరాల్లో విత్తనాల కోసమే మొక్కజొన్న సాగు చేశారు అక్కడి రైతులు. కానీ వంట కోసే సమయానికి చూస్తే.. కనీసం ఎకరాకు 3 నుంచి 4 క్వింటాళ్లు కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అంతేకాదు.. ఇక్కడ బీటీ సాగు చేస్తున్నారేమో అన్న అనుమానాలను బలపరచడానికి మరికొన్ని సాక్ష్యాలు కనిపిస్తున్నాయి.విత్తన కంపెనీలకు చెందిన ఆర్గనైజర్లు, ఏజెంట్లు.. రైతులతో మాట్లాడి ఇదిగో ఈ విత్తనాలను నాటించారు. కానీ అధికారికంగా ఎలాంటి అగ్రిమెంట్లు చేసుకోలేదు. రాతపూర్వకంగా ఏ కంపెనీ విత్తనాలను ఇస్తున్నారు.. ఎలా సాగు చేయాలి. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. ఎంతకు పంటను కొంటారన్నది లేదు. పైగా రైతులకు విత్తనాలను సరఫరా చేసిన ప్యాకెట్లపై ఏ కంపెనీ పేరు గానీ, సింబల్ గానీ లేదు. కేవలం కొన్ని కోడ్ నెంబర్లు వేసిన తెల్ల సంచుల్లో విత్తనాలను ప్యాక్ చేసి ఇచ్చారు. ఏజెంట్ల మాటలు నమ్మి సాగు మొదలుపెట్టేశారు. కంపెనీ పేర్లను చెప్పి.. పొలాల్లో బోర్డులు కూడా పెట్టలేదు. గిరిజన ప్రాంతాల్లో అదీ చదువు అసలే రాని రైతుల పొలాల్లోనే ఎందుకు వీటిని సాగు చేస్తున్నారు? దిగుబడి రాలేదని తెలిశాక.. విత్తనాలు సరఫరా చేసిన ఏజెంట్లు, ఆర్గనైజర్లు ఎందుకు పరారయ్యారు? ఈసారి మొక్కజొన్న పొత్తుకు గింజలు రాకపోవడంతో ఏజెంట్లు పంట కొనలేదు. నష్టపరిహారం ఇవ్వకపోవడంతో రైతుల ఆందోళన చేయడంతో మ్యాటర్ అంతా బయటకు వచ్చింది. సంప్రదాయ విత్తనాల తయారీ రైతుల చేతి నుంచి ఎప్పుడో బడా కంపెనీల చేతిలోకి వెళ్లిపోయింది. గతంలో రైతులు విత్తును దాచుకునే వారు. కానీ ఇప్పుడు కంపెనీలు అమ్మినవే కొనే పరిస్థితి వచ్చింది. అయితే చాలా కంపెనీలు డైరెక్ట్ గా రంగంలోకి దిగకుండా దొంగచాటుగా ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి. జీవ వైవిధ్యాన్ని ప్రభావితం చేసేలా ఏ ప్రయోగం చేసినా సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని బయోలాజికల్ డైవర్సిటీ చట్టం 2002 చెబుతోంది.ఇప్పుడు ప్రశ్న ఏంటంటే సీడ్ ఆర్గనైజర్ ఎవరు.. ఏ కంపెనీ కోసం పని చేస్తున్నారన్నది తేలాలంటున్నారు. ఇల్లీగల్ జీఎం అయితే పర్యావరణానికి ప్రమాదమని గుర్తు చేస్తున్నారు. ఇది విత్తన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఇలా విత్తనాల కోసమే పంటలు సాగు చేయిస్తుంటే రిజిస్టర్ చేసుకోవాలి. అప్పుడు రైతులకు పక్కాగా నష్టపరిహారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ బాధ్యతల నుంచి తప్పించుకోవడానికి రిజిస్ట్రేషన్ లేకుండా, కాంట్రాక్ట్ లేకుండా ఆర్గనైజర్స్ రంగంలోకి దిగుతుంటారు. అటు విత్తన కంపెనీలు కూడా డైరెక్ట్ గా రైతులతో డీల్ చేయవు. మధ్యవర్తులను రంగంలోకి దింపుతాయి. బయోడైవర్సిటీ చట్టం ప్రకారం ఉల్లంఘనలు రుజువైతే మూడేళ్ల జైలు శిక్ష, 5 లక్షల జరిమానా ఉంటుంది. ఇది ఎంత లెక్క. అందులోనూ దీన్ని నిరూపించి చట్టం ముందు పెట్టే పరిస్థితి ఉందా?

రైతులకు కన్నీరు తెప్పిస్తున్న పుదీనా

హైదరాబాద్, మార్చి 11

పుదీనా... మనం వండే ప్రతి వంటలో వాడుతుంటాం. సూపర్ మార్కెట్కు వెళ్తే ఒక్కో కట్ట రూ.10కి అమ్ముతుంటారు. చిరు వ్యాపారుల దగ్గరికి వెళ్లినా రూ.5 కి తక్కువ ఉండదు. కానీ, రైతులకు మాత్రం కట్టకు ఒక్క రూపాయి కూడా రావడం లేదు. పోనీ నిల్వ చేసుకొని తర్వాత అయినా అమ్ముకుం దామనుంచే ప్రభుత్వాలు అలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. దీంతో ధర తగ్గినప్పుడల్లా మార్కెట్లోనే పారబోయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఫలితంగా కూలీల ఖర్చులు కూడా రావడం లేదని రైతులు వాపోతున్నారు. కోల్ స్టోరేజీలు ఏర్పాటు చేసి ధర ఉన్నప్పుడు అమ్ముకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు. మరిన్ని రైతులు బజార్లు, పుదీనా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసినా కొంత మేర మేలు జరుగుతుందని అంటున్నారు. పుదీనా పంట ఎకరం, అరెకరం ఉన్న రైతులు కూడా సాగు చేసుకోవచ్చు. కానీ, అడుగు మందులు, పిచికారీ మందుల ధరలు, కూలీ రేట్లు విపరీతంగా పెరిగిపోవడంతో గిట్టుబాటు కావడం లేదు. పంట కాలం 45 రోజుల నుంచి 60 రోజులే అయినప్పటికీ... ఒక ఎకరానికి సహజ ఎరువులు (పశువుల పేడ, పౌల్ట్రీ ఎరువు) తో పాటు యూరియా, డీఏపీ లాంటి మందులు వేయాల్సి ఉంటుంది. పంటకు దోమ, పచ్చ పురుగు, నల్ల పురుగు, ఆకు తెగులు, పేను బంక తదితర రోగాలు వస్తుంటాయి.వీటి నివారణకు క్యాబ్రి యో టాప్, అక్టోబట్, ర్యాపిడ్, బెంజర్, ప్రోక్లెయిమ్, అమిస్టార్, పితోరా... తదితర మందులు వాడుతుంటారు. వీటితో పాటు కలుపు, కోత కూలీల ఖర్చులు కలుపుకొని... రూ. 60 వేల నుంచి రూ. 80 వేల వరకు ఖర్చు అవుతోంది. ఈ పంట కోస్తే దాదాపు 80 వేల నుంచి లక్ష కట్టలు వస్తాయి. అంటే మార్కెట్లో మినిమం కట్టకు రూ.1.50 నుంచి రూ.2 పలికితే కొంత లాభం ఉంటుంది. కానీ, ప్రస్తుతం ఒక్కో కట్ట రూ.40 పైసల నుంచి రూ. 60 పైసలు మాత్రమే పలుకుతుంది. ఈ లెక్కన ఒక్క పంటకు (రెండు నెలలు) రూ. 30 వేల వరకు నష్టం వస్తుందని రైతులు వాపోతున్నారు.పుదీనా పంటను సాధారణంగా చేవెళ్ల నియోజకవర్గంలో ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఇందులోనూ చేవెళ్ల మండలం ముడిమ్యాల, మల్కాపూర్, రావుల పల్లి , కుమ్మెర, మొయినాబాద్ మండలం తోలుకట్ట, అప్పారెడ్డి గూడ, నక్కల పల్లి తదితర గ్రామాల్లో ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఈ గ్రామాల నుంచి ప్రతి రోజూ కనీసం రెండు మినీ వ్యాన్లలో హైదరాబాద్లోని గుడి మల్కాపూర్ మార్కెట్కు తీసుకెళ్తుంటారు. పంట మొత్తం అమ్మితే సరే.. లేదంటే నిల్వ చేసుకునే అవకాశం లేకపోవడంతో పారబోయాల్సిన పరిస్థితి ఉంటోంది. కోల్ట్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తే మరుసటి రోజు అమ్ముకునే చాన్స్ ఉంటుందని రైతులు చెబుతున్నారు. అంతేకాదు ఈ పంటలు ప్రాంతంలోనే పుదీనా ప్రాసెపింగ్ యూనిట్లు ఏర్పాటు చేయించి.. వారికే అమ్మేలా ఒప్పందం చేయిస్తే మేలు జరుగుతందని అంటున్నారు. దీంతో పాటు నగర శివారులో మరో మార్కెట్ తో పాటు మరిన్ని రైతు బజార్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఇలా చేస్తే రైతులు నేరుగా వినియోగదారులకు అమ్ముకునే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

ఖమ్మం మధురా నగర్ లో దారుణం....!

ప్రైవేట్ సైన్యంతో బాకీ వసూళ్లకు దౌర్జన్యం
మహిళ పై అసభ్యకరంగా ప్రవర్తించిన 8 మంది వ్యక్తులు,ఇద్దరు మహిళలు....
ఇంట్లో నగదు,బంగారం,ఎత్తు కెళ్ళి విచక్షణ రహితంగా దాడి....

ఖమ్మం

ఖమ్మం మధుర నగర్ రోడ్ నెంబర్ వన్ లో దారుణం చోటుచేసుకుంది. బ్రెయిలర్ కోళ్ల వ్యాపారం కోసం అప్పు తీసుకున్నందుకుగాను తిరిగి ఇవ్వాలని ఓ ఇంటిపై ప్రైవేట్ సైన్యం దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసింది. 2024 ఏప్రిల్ నుండి 2025 ఏప్రిల్ లోపు అప్పు చెల్లించాల్సి ఉండగా బర్డ్ ఫ్లూ ఎఫెక్ట్ ద్వారా తీవ్రంగా నష్టపోయామని ఇల్లు పూర్తిగా అమ్మి అప్పు తీరుస్తామని చెప్పినా సరే ప్రైవేట్ వ్యక్తులు ఇంట్లోకి చొరబడి మహిళలని విచక్షరహితంగా దాడి చేసి , మొదటి అంతస్తు నుండీ ఇడ్చు కెళ్ళి దాడి చేసిన సంఘటన ఖమ్మం నగరంలో సంచలనం కలిగించింది. మధుర నగరకు చెందిన నర్వనేని నరేష్ నైమిశా దంపతులు, 2024లో మధ్యవర్తులు పోచం అప్పారావు భాస్కర్ సొందు ద్వారా హైదరాబాద్ ఐటి ఏఎస్ఐగా పనిచేస్తున్న రాజ్య నాయక్ పేరు తో నుండి ఏపీజీవీబీ బ్యాంకు ద్వారా లోన్ పొంది అప్పు తీసుకున్నారు. అప్పు కూడా మధ్యవర్తుల ద్వారా నరేష్ నైమిశ ఇంటి పేరు తో వున్న రిజిస్ట్రేషన్, వారికి లోన్ రాధను నమ్మ బలికి పోలీసు అధికారి గా ఉన్న రాజ్య నాయక్ పేరు తో బ్యాంకులో వారి ఆస్తిని తాకట్టు పెట్టి వారికే అమౌంట్ ఇచ్చి ఆస్తిని కాల్ చేసేందుకు సదరు వ్యక్తులు ప్రయత్నం చేశారు. వారి ఆస్తి కొనుగోలు కోసం ఇతరులు ఎవరొచ్చినా నరే భయభ్రాంతులకు గురిచేసి ఆర్థికంగా దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని బాధ్యత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ క్షణమైనా తమపై దాడి చేసి హత్య చేసే అవకాశం ఉందని తక్షణమే తమని రక్షించాలని వేడుకున్నారు.

జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర ఉద్రిక్తత

కుత్బుల్లాపూర్ రామ లింగేశ్వర ఆలయంలో దొంగతనం ఘటన లో ?హిందూ సంఘాలు ధర్నా చేస్తారనే ప్రచారం తో పోలీసులు భారీగా మోహరించారు. గుడి ఆవరణలో భారీకేడ్లు ఏర్పాటు చేసారు. దొంగ తనానికి పాల్పడిన వారిని పట్టుకుని,ఉదయం మీడియా సమావేశం బాల నగర్ డీసీపీ సురేష్ కుమార్ ఏర్పాటు చేసారు. దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బజరంగదళ్ కార్యకర్తలు వస్తున్నారన్న నేపథ్యంలో బారిగా మోహరించిన పోలీసులు.క్లూస్ టీం ను రంగంలోకి దింపిన పోలీసులు ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు...

విగ్రహాలను ఆవిష్కరించకుంటే పోరాటం ఉధృతం చేస్తాం:పొలిటికల్ జెఏసి నేతలు

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):తిమ్మాపూర్ మండల కేంద్రంలో నెలకోల్పిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం విగ్రహాల మునుగులు తొలగించి, ఆవిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేయాలని మాజీ జెడ్పీటిసి ఇనుకొండ జితేందర్ రెడ్డి పొలిటికల్ జేఏసీ నేతలకు సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద రాజకీయ జేఏసి నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్ష శిబిరాన్ని సాంబారి కొమురయ్య ప్రారంభించారు. శిబిరాన్ని సందర్శించిన మాజీ జడ్పీటిసి మాట్లాడుతూ గత రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో నెలకోల్పిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జెఏసి ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు దశలవారీగా వినతి పత్రాలు సమర్పించామని అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గానీ ఇంతవరకు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యంగ నిర్మాత, ఉప ప్రధాని విగ్రహాలను ముసుగులు వేసి అవమాన పరచడం సమంజసం కాదని, ఇప్పటికైనా అధికారులకు సానుకూలంగా స్పందించి ముసుగులు తొలగించి ఆవిష్కరించేందుకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో మండలంలోని అన్ని వర్గాల ప్రజలను ఐక్యం చేసి,చైతన్యం కలిగించి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించే

వరకు రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తూనే, పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పొలిటికల్ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వంతడుపుల సంపత్, సుగుర్తి జగదీశ్వరా చారి, దుంద్ర రాజయ్య యాదవ్, మాతంగి శంకర్, సముద్రాల లక్ష్మన్, బోయిని కొమురయ్య, దమ్మననేని నర్సింగరావు, మాతంగి అశోక్, పాశం అశోక్ రెడ్డి, కనకం రాములు, పారునంది జలపతి, ఎల్కపెల్లి సంపత్, వడ్లూరి శంకర్, మాతంగి లక్ష్మన్, కన్నం లక్ష్మన్, ఎల్కపెల్లి సిద్దార్థ్, తాటి పెల్లి సంపత్, ఉప్పులేటి రాజు, పడాల ప్రసాద్ గౌడ్, గంగిపెల్లి సంపత్,, గాజ సాగర్, ఎడ్ల భూంరెడ్డి, సంగుపట్ల మల్లేశం,, బోయిని తిరుపతి తదితరులతో సుమారు 60 మంది నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలు పరిష్కరించాలి: ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):నగరపాలక సంస్థలో పలు వార్డులలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే చేయడం జరిగిందనీ, వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానికంగా పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని కోతిరాంపూర్ లోని 31వ డివిజన్ పరిధిలోని పోచమ్మ వీదిలో కుక్కలు విపరీతంగా విహరిస్తున్నాయనీ, రోడ్డుపై నడవాలన్నా , నివాసం ఉంటున్న వారు భయాందోళన గురవుతున్నారనీ ఆరోపించారు. కుక్కలు వెంబడించు మరి కరుస్తున్నాయనీ, చిన్నపిల్లలు రోడ్డు మీదకు రావాలంటే భయపడుతున్న పరిస్థితి నెలకొందని, ఈ సమస్యపై అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మునిసిపాలిటీ అధికారులు ఏమాత్రం స్పందన లేదనీ, ఇప్పటికైనా స్పందించి కుక్కల బెదద నుండి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ కి ఉందనీ చెప్పారు. కొన్ని ప్రాంతాలలో మంచినీటి, మురికినీటి, వీధి దీపాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమన్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. పరిష్కారం చేయకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తడుపుల ఎల్సమ్మ, బానోత్ రాజమణి, రామంచ స్రవంతి, గూగుల్ శాంతమ్మ, వన్ తడుపుల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ నా వంతు సహకారం : సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

జిన్నారం(సంగారెడ్డి), భారత శక్తి న్యూస్, మార్చి 11:సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జీవన జ్యోతిర్లింగం ఆలయానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి రూ. 1,50,003 విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలుగా భక్తుల మనశాంతికి దోహదపడతాయని అన్నారు. ఇలాంటి పవిత్రమైన ఆలయ నిర్మాణానికి సహాయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.

దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడు తనవంతు సహకారం ఉంటుందని అన్నారు. శివుని కృపతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాజిరెడ్డి, రాజేందర్ రెడ్డి, రాజిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మందరమేష్, రాజు గౌడ్, నీలం రాము,

బుక్క శ్రీకాంత్, ఫణి,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైరా నియోజకవర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు:తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్), మార్చి 11: రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కో నియోజక వర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు ఇస్తే స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ నియోజక వర్గానికి కోటా కంటే ఎక్కువ ఇళ్లు ఇస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పర్యటనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అనంతరం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులను ప్రతి నెలా రూ.6,500కోట్లు చొప్పున చెల్లిస్తూనే రాష్ట్ర ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక అవసరాలను తీరుస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ కాస్త ఆలస్యమైనా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు, పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీతో పాటు దేశ చరిత్రలో ఒకే ఏడాదిలో 56వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేనన్నారు. ఈ వారం చివరిలోగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని నియోజకవర్గ గ్రామాల్లోని

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. ఎవరూ అధైర్యపడొద్దని రాబోయే మూడు, నాలుగేళ్లల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పేదలందరికీ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సూతగాని జైపాల్, గుమ్మా రోశయ్య, సీతారాములు, నర్సిరెడ్డి, గోసు మధు, వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి బంగారు పతకం: అభినందించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):ఇంటర్నేషనల్ షావోలిన్ కుంగ్ ఫు పెద్దపల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి టోర్నమెంటులో ప్రభుత్వ విద్యార్థిని బంగారు పతకం సాధించింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం ఒద్యారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తపస్విని బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పమేలా సత్పతి విద్యార్థిని తపస్వినిని అభినందించారు. ఈ టోర్నమెంట్లో ఏడు రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, తెలంగాణలోని పలు జిల్లాల విద్యార్థులు పాల్గొనగా తపస్వీని కుంగేపు 14 సంవత్సరాల విభాగంలో బంగారు పతకం సాధించింద నీ మండల విద్యాధికారి ప్రభాకర్ రావు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వేణి, ఉపాధ్యాయులు విజయ లక్ష్మి పాల్గొన్నారు.

పీహెచ్ సిల్లో నార్మల్ డెలివరీ లకే మొగ్గుచూపండి:జిల్లా వైద్యాధికారి వెంకటరమణ

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే నార్మల్ డెలివరీ లకే మొగ్గుచూపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ సూచించారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన తన ఛాంబర్ లో ఆశా ఫెసిలిరేటర్స్ కు సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కేంద్రాలలో మొదటి కాన్పు, గర్భవతులను పీహెచ్సీలో నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా అన్ని విధాలుగా సదుపాయాలు కల్పించి ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా ఎండాకాలంలో ప్రజలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటూ ఎండ దెబ్బ తగలకుండా చర్యలు చేపట్టాలని కోరారు. సర్వలిన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతుల్ నిగమే మాట్లాడుతూ సార్వత్రిక వ్యాధి నిరోధక కార్యక్రమం లో అందరూ ప్రతి హ్యాబిటేషన్ వారిగా మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసి ప్రతి ఒక్క పాపకు పూర్తి వ్యాధి నిరోధక టీకాలు 100% జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి(లెప్రసీ) డాక్టర్ సుధా రాజేంద్ర

మాట్లాడుతూ ఈనెల 17 నుంచి మార్చి 30 వరకు జరుగు కుష్టువ్యాధి కేసు గుర్తింపు క్యాంపులలో అందరూ పాల్గొని కేసులు ముందే గుర్తించి వారికి పూర్తి చికిత్స అందించి లెప్రసీ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ సమీక్ష కార్యక్రమంలో పిఓడిటిటి డాక్టర్ ఉమా శ్రీ రెడ్డి , పిఓఎంహెచ్ఎన్ డాక్టర్ సనజవేరియా, డిఐఓ డాక్టర్ సాజిదా, డెమో రాజగోపాల్, డిపిఓ స్వామి, డీసీఎం రవిందర్రెడ్డి, ఆశా ఫెసిలిటేటర్ లు అందరూ పాల్గొన్నారు.

పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

-సమీక్షలో పాల్గొన్న కలెక్టర్, సీపీ

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):రాష్ట్రంలో పంటలు కాపాడేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. సోమవారం రాష్ట్ర 9గంటలకు హైదరాబాద్ నుంచి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి యాసంగి సాగు నీటి సరఫరా పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కరీంనగర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పంటలు ఎండి పోతున్నట్లు సమాచారం అందుతుందని, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను ఎక్కువగా చేసి చూపుతూ ప్రభుత్వానికి వ్యతిరేక వాతావరణం సృష్టించే ప్రయత్నం జరుగుతుందని చెప్పారు. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్లు, వ్యవసాయ అధికారుల నుంచి జిల్లా కలెక్టర్లు రిపోర్ట్ తీసుకుని విద్యుత్ శాఖ అధికారులతో కూడా సమన్వయం చేసుకుంటూ పంటలు ఎండిపోవడం , నష్టం కాకుండా చూడాలని ఆదేశించారు.రాష్ట్రంలో నీటి కొరత ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా సమర్థవంతంగా చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 55 లక్షల ఎకరాలలో వరి పంట సాగు అవుతుందని అన్నారు. సాగునీరు సరఫరా కాల్వల ద్వారా చేరని ప్రాంతాల్లో నిరాటంకంగా విద్యుత్ సరఫరా చేయడం వల్ల పంట నష్టం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. రాజకీయ దురు ద్దేశాలతో ప్రస్తుత ఉన్న పరిస్థితిని ఎక్కువ చేసి చూపించిన, రబీ యాక్షన్ ప్లాన్ లో లేని ప్రాంతాలలో పంటలు ఎండి పోతున్నట్లు వార్తలు వచ్చిన వాటిపై కలెక్టర్ లు వెంటనే స్పందించి సమాచార శాఖ ద్వారా ప్రజలకు వాస్తవాలు తెలిసేలా అసలైన సమాచారం ఇవ్వాలని మంత్రి కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 18 లక్షల ఎకరాలు వివిధ ప్రాజెక్టు కాల్వల క్రింద , 37 లక్షల బోర్ల క్రింద వరి పంట సాగు అవుతుందని అన్నారు. దేవాదుల ప్రాజెక్టు వద్ద జనగాం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాలో కొంత మేర ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. రాబోయే 10 నుంచి 15 రోజులలో నీటి పారుదల శాఖ అధికారులతో అవసరమైన నీటి విడుదల కట్టుదిట్టంగా చేస్తూ పంటలను కాపాడే బాధ్యతను కలెక్టర్లు తీసుకోవాలని అన్నారు. సాగర్ కేనాల్ లో నిర్వహణ సరిగ్గా లేకపోవడం షటర్ల వద్ద కొన్ని



మరమ్మత్తు వల్ల చివరి ఆయకట్టుకు నీరు చేరుకోవడం లేదని అన్నారు. ఆయకట్టు క్రింద కాలువలో విడుదల చేసే నీటిలో ముందు టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ క్రింద ఒక ఎకరం కూడా ఎండి పోవడానికి వీలు లేదని, 3 నియోజకవర్గాల మేర గోదావరి నీళ్లు 1500 క్యూసెక్కుల సీతా రామ ద్వారా తీసుకొని వచ్చామని తెలిపారు. కాల్వల పై మోటర్లు పెట్టి నీటి దుర్వినియోగం అవుతుందని అక్కడ రాత్రి సమయాల్లో విద్యుత్ బంద్ చేయాలని మంత్రి సూచించారు. పోలీసుల సహకారం తీసుకొని చివరి ఆయ కట్టుకు నీళ్లు చేరేలా చూడాలని ఎక్కడికక్కడ బాధ్యతలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న సమయం చాలా కీలకమైందని, విద్యుత్ సరఫరా , పై ప్రాంతాల్లో నీరు వృధా కాకుండా చూడడం , అవసరమైన చోట పోలీసు బందోబస్తు తీసుకోవడం వంటి చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు ఎండిపోవడం వల్ల ఎక్కడైనా సాగు నీటి ఇబ్బందులు ఉన్నాయో పరిశీలించాలని అన్నారు. పంట కోతలు వచ్చే వరకు వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఫీల్డ్ లెవల్ లో ఉంటూ స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని మంత్రి సూచించారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ విద్యుత్ సరఫరా సమస్యలు లేవని అన్నారు. 7 జిల్లాలో 44 వేల ఎకరాలలో కొంత ఇబ్బందులు ఉన్నట్లు సమాచారం అందుతుందని అన్నారు. జనగాం జిల్లాలో పంటలు కాపాడేందుకు మోటార్ల మరమ్మత్తులు పూర్తి చేసామని, సిద్దిపేట జిల్లాలో పంటల సంరక్షణకు రంగనాయక సాగర్ రిజర్వాయర్లు ఒకటిన్నర టీఎంసీల విడుదల చేశామని తెలిపారు. సిద్దిపేట, జనగామ, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి, వనపర్తి మొదలగు జిల్లాలో కొన్ని సమస్యలు ఉన్నాయని వీటిని పక్కగా పర్యవేక్షిస్తూ పొలాలు ఎండిపోకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన ప్రతి నీటి చుక్కను పూర్తి స్థాయిలో వాడుతూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ నుండి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు సభ సక్సెస్ పై టీడబ్ల్యూజేఎఫ్ హర్షం

ఖమ్మం బ్యూరో, (భారత శక్తి) మార్చి 11: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సోమవారం ఖమ్మంలో చేపట్టిన సభ్యత్వ నమోదు సభ విజయంవంతం కావడం పై యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటన విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా విలేకరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభ్యత్వ నమోదు చేయించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు భరోసా కల్పించారు. పదవుల కోసం పాకులాడకుండా జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని, దీనిలో భాగంగా అన్ని నియోజక వర్గాల వారీగా సభ్యత్వ నమోదు సమావేశాలు నిర్వహించాలని యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల పై తప్పుడు కేసులు బనాయించి అదుపు ఆజ్ఞల్లో ఉంచుకోవాలని కొందరు ప్రయత్నిస్తుండటం సరికాదని సభ అభిప్రాయపడింది. మండల స్థాయి నుంచి మొదలు జిల్లా కేంద్రం వరకు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని నేతలు కోరారు. త్వరలో దీనిపై ప్రత్యేక్ష కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో ఇండ్ల స్థలాలు కేటాయించిన తీరుని ఫెడరేషన్ స్టడి చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిందని తెలిపారు. రానున్నవిద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో యాభై శాతం రాయితీ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టులపై భౌతిక దాడులను అరికట్టాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల ఇండ్లల్లో

జరిగే శుభకార్యాల కోసం ప్రభుత్వ కమ్యునిటీ, ఫంక్షన్ హాల్స్ ఉచితంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్ ని జిల్లా కేంద్రంతో పాటుగా నియోజక వర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు , హెల్త్ కార్డులు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో మొత్తం 205 సభ్యత్వాలు నమోదైయ్యాయి. నియోజక వర్గాల వారిగా సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించినట్లు యూనియన్ బాధ్యులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస రావు, కొత్త యాకేష్, కూరాకుల గోపి, షేక్ జానీ పాషా, యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, కొమిరె వెంకటేశ్వర్లు, అయ్యప్ప, నంజీవరావు, రాంపుడి నాగేశ్వరరావు, తాళ్లూరి రమేష్, షేక్ సుభాన్, మధు శ్రీ, కెమెరామెన్ పాషా, అర్షద్, శరత్ తదితరులు తెలిపారు.

సొమ్ము కేంద్రానిదైతే... రాష్ట్ర ప్రభుత్వం సోకులు పడుతుంది: బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా నేడు గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, గ్రామాలకు ఈజీఎస్ నిధులే నేడు పెద్దదిక్కుగా మారాయని , గ్రామాల్లో అంతర్గత రహదారుల అభివృద్ధి నిర్మాణం కోసం కేంద్రం సొమ్ము కేటాయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఈజీఎస్ పనులు తమ ఘనత అన్నట్టు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తూ సోకులు పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. మంగళవారం వీణవంక మండలంలో ఈజీఎస్ నిధులతో చేపట్టిన పలు పనులను బిజెపి శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రజలను మభ్య పెట్టడానికి కాంగ్రెస్ అనేక ప్రయత్నాలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థలను , ముఖ్యంగా గ్రామపంచాయతీలను ఉత్సవ విగ్రహంల కాంగ్రెస్ ప్రభుత్వం మార్చిందని ఆయన దుయ్యబట్టారు. భారతదేశంలో స్థానిక సంస్థలకు, గ్రామపంచాయతీలకు ప్రజా ప్రతినిధులు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా తీరుతో నేడు అనేక గ్రామాలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని , గ్రామ పాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రామీణ ఉపాధి హామీ పనులే నేడు గ్రామాలకు శరణ్యంగా మారాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అడ్డగోలుగా హామీలిచ్చి, ఆరుగ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ సర్కార్ నేడు మళ్లీ గ్రామ ప్రజలను మోసం చేయడానికి అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రస్తుతం ఈజీఎస్ నిధులతో గ్రామాల్లో జరుగుతున్న అంతర్గత రహదారులు

, ఇతర పనులను కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిగా చిత్రీకరించుకుంటూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేయడానికి సిగ్గుండాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన తప్పిదాలను , మోసాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతినిత్యం అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో వీణవంక భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహా రాజు,ఆదిరెడ్డి, పెద్ది మల్లారెడ్డి,గొడుగు వినోద్, శ్రీనివాస్ యాదవ్, దాసరి భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ కొండల్ రెడ్డి, ముత్యాల రవీందర్, తిరుమల్, మారం తిరుపతిరెడ్డి, హరీష్, ఉట్ల కుమార్, మహంకాళి శ్రీనివాస్, పోలువదలు భూతు అధ్యక్షులు కర్రె నాని, మోటం శ్రీనివాస్, పూదరి అనిల్, కర్ర రమణారెడ్డి, కొలి పాక శ్రీనివాస్, గూడపు శివ, ప్రశాంత్, రాజు పాల్గొన్నారు.

సరుకుల నాణ్యతలో రాజీపడద్దు

గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో సహపంక్తి భోజనం చేసిన సుడా చైర్మన్

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):ప్రభుత్వం గురుకుల విద్యార్థిని విద్యార్థులకు అందించనున్న వంట సరుకుల్లో నాణ్యతపరంగా రాజీపడద్దని ప్రిన్సిపాల్ కు సుడ చైర్మన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సూచించారు. మంగళవారం నగరంలోని మహాత్మా జ్యోతిబాపూలే బలహీన వర్గాల సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి సహపంక్తి భోజనం చేశారు. ముందుగా వంటశాలలోని సరుకులను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని నిర్వాహకులను కోరారు...ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మెస్ చార్జీలు పెంచడం వల్ల పౌష్టికాహారం అందించగలుగుచున్నామని, గతంలో ఇటువంటి పరిస్థితి ఉండేది కాదని పేర్కొన్నారు. భోజనం చేస్తూ విద్యార్థినులతో మెనూ పాటిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ నాణ్యత విషయంలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్ సరఫరా చేసే సరుకులు నాణ్యతతో ఉండేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. చిన్న చిన్న లోపాలు గుర్తించామని వాటన్నిటిని సరిచేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన మెనూను నాణ్యతతో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మెండి చంద్రశేఖర్, మిరాజ్, జిల్లా ఎస్సీ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, శ్రవణ్ నాయక్, కుర్ర పోచయ్య, పెద్దిగారి తిరుపతి, కొట్టె ప్రభాకర్, కీర్తి కుమార్, అష్రఫ్ ఖురేషి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మహిళ ఆరోగ్య కార్యక్రమంలో జిల్లా కలెక్టర్

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):ఇంటి పనులతో పాటు ఉద్యోగ బాధ్యతల్లోనూ కీలకపాత్ర పోషిస్తున్న మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం నగరంలోని టీఎన్జీవో సంఘ భవనంలో టిజీవోల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమక్షంలో మహిళలకు ఆటల పోటీలు, ఆరోగ్య మహిళ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముందుగా ఆశిబిరాన్ని టీఎన్జీవో, టీజీవో సంఘం నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ పనులతో పాటు ఉద్యోగ జీవితంలో తీరిక లేకుండా ఉంటారని అన్నారు. కచ్చితంగా వారు ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. మహిళ ఉద్యోగులు కూడా ఈ వరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని తెలిపారు. సుమారు 50 వేలు ఖరీదు చేసే 45 రకాల పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేకంగా ఉద్యోగుల కోసం ఈ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ బిపి పరీక్ష చేయించుకున్నారు. మహిళా ఉద్యోగులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఎంప్లాయిస్ జే ఏ సి చైర్మన్, దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మన్ రావు, టీజీవో అధ్యక్ష కార్యదర్శులు కాళీ చరణ్, రవీందర్ రెడ్డి, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, హర్మిందర్ సింగ్, డిడబ్ల్యూఓ సబిత, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

కరీంనగర్, మార్చి 11(భారత శక్తి):స్కానింగ్, ఫెర్టిలిటీ కేంద్రాలను తనిఖీ చేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ వెంకటరమణ తెలిపారు. మంగళవారం నగరంలోని పలు స్కానింగ్ కేంద్రాలను తనిఖీలు చేపట్టగా అక్కడే స్కానింగ్ కొరకు వచ్చిన అవుట్ పేషెంట్ రిజిస్టర్ లు, పి.సి.పి.ఎన్.డి.టి జిల్లా అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ కేంద్రాల్లో పని చేస్తున్న డాక్టర్స్ క్వాలిఫికేషన్ వెరిఫికేషన్ గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం %-% 1994 మరియు రూల్స్ 1996 అమలవుతున్న తీరు, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడూ స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్ట ప్రకారం మూడు సంవత్సరాల వరకు జైల్ శిక్ష, పది వేల రూపాయల జరిమానా విధించబడుతుందని, అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అలాగే బోర్డులు ప్రదర్శిస్తున్నారా లేదా స్కాన్నింగ్ కేంద్రాలలో కచ్చితంగా రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని, ప్రతి నెల జరిగే స్కానింగ్ వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపిస్తున్న తీరు, లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని చెప్పకూడదని బోర్డులు

స్కానింగ్ కేంద్రాలలో ప్రదర్శించడాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ స్కానింగ్ కేంద్రల, ఫెర్టిలిటీ కేంద్రాల యొక్క తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డాక్టర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ తనిఖీ లో పి.ఓ.,డి.టి.టి. డా. ఉమాశ్రీ, పి.సి.పి.ఎన్.డి.టి ప్రోగ్రామ్ అధికారి, డా. సనా జవేరియా , సఖి కన్సల్టెంట్, డి. లక్ష్మి, డాటా ఎంట్రీ ఆఫరేటర్, కె. రమేశ్, డెమో, రాజగోపాల్ , విజయమాణి, ఏ.యస్.ఐ., యన్.జి.ఓ., సభ్యులు సిస్టర్ సిరెల్, సుపెర్వైజర్ సయ్యద్ సబీర్, ఎజాజ్ పాల్గొన్నారు.

కుదిరిన సయోధ్య.. కొత్త రహదారికి సై

హైదరాబాద్ మార్చి 11:

కంటోన్మెంట్‌లోని రోడ్ల సమస్య కొలిక్కి వచ్చింది. మల్కాజిగిరి, సైనిక్‌పురి, ఈసీఐఎల్ తదితర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ వైపు రాకపోకలు సాగించే వాహనదారుల కష్టాలు తీర్చేందుకు సైనికాధికారులు, జీహెచ్ఎంసీ ఇంజినీర్లు సయోధ్యకు వచ్చారు. ఏఓసీ కూడలి మీదుగా సఫిల్‌గూడ, ఆర్కేపురం వరకు నిర్మించతలపెట్టిన ప్రత్యామ్నాయ రహదారిపై ఇరువర్గాల మధ్య ప్రతిష్టంభన దాదాపు తొలగిపోయింది.

రోడ్ల మూసివేతపై..

సికింద్రాబాద్ నుంచి సఫిల్‌గూడ, మల్కాజిగిరి, ఆర్కేపురం,

సైనిక్‌పురి, ఈసీఐఎల్ ప్రాంతాల మధ్య రోజూ లక్షలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సికింద్రాబాద్‌లోని ఈస్ట్‌మారేడుపల్లి చెక్‌పోస్టు నుంచి ఆర్మీ ఆర్డినెన్స్ సర్కిల్(ఏఓసీ) మీదుగా ఆయా ప్రాంతాలకు 24గంటల పాటు వాహనరద్దీ ఉంటుంది. సైనిక స్థావరాల్లోని వెల్లింగ్టన్, ఆర్డినెన్స్ రోడ్డు, గఫ్ రోడ్లను ప్రజలు వినియోగిస్తుంటారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు, ఇతర సందర్భాల్లో అధికారులు ఏఓసీ గేటు, వెల్లింగ్టన్ రోడ్లను పూర్తిగా మూసేస్తుంటారు. దీంతో సఫిల్‌గూడ, ఆర్కేపురం, సికింద్రాబాద్ మధ్య రాకపోకలు స్తంభించిపోతాయి.

న్యాయస్థానం సూచనతో..

రహదారులను మూసివేయాల్సి వస్తే.. మీ ప్రాంతంలో ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మించేందుకు స్థలం ఇవ్వాలని న్యాయస్థానం లోకల్ మిలటరీ అథారిటీ(ఎల్ఎంఏ)ని ఆదేశించిందని, ఆమేరకు కొత్త రోడ్డు అభివృద్ధి ప్రాజెక్టును రూపొందించామని జీహెచ్ఎంసీ చెబుతోంది. మూడేళ్ల కిందట ఈ ప్రతిపాదనను జీహెచ్ఎంసీ ఎల్ఎంఏ ముందు ఉంచగా.. తాము కోల్పోతున్న 42ఎకరాల భూమికి రూ.450కోట్ల నష్టపరిహారం ఇవ్వాలని సైనికాధికారులు బల్దియాను కోరారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించకపోవడంతో.. ఆ ప్రతిపాదన అటకెక్కింది.

తాజా ప్రతిపాదనతో..

ఆర్డినెన్స్ రోడ్డు, గఫ్ రోడ్డులను పూర్తిగా మూసేసి.. ఆర్కేపురం రైల్వే స్టేషన్ నుంచి సఫిల్‌గూడ రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ) వరకు రోడ్డును నిర్మించాలన్నది కొత్త ప్రతిపాదన. సఫిల్‌గూడ ఆర్‌యూబీ నుంచి ఏఓసీ చౌరస్తా వరకు కొత్త రోడ్డు మార్గం, కొంత పైవంతెన నిర్మాణం ఉండనుంది. రోడ్డు నిర్మాణం కోసం 35.5ఎకరాలు నష్టపోతున్నామని, ఆమేరకు వేరే చోట భూమిని ఇవ్వాలని ఎల్ఎంఏ కోరుతోంది. ఏడు ఎకరాల పరిధిలో పైవంతెనను నిర్మిస్తున్నందున.. ఆ భూమికి ఏటా లీజు రుసుము చెల్లించాలని ప్రతిపాదించింది. వాటిపై మరోసారి సమావేశమై, క్షేత్రస్థాయిలో పర్యటించి తుది నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ ఇలంబర్తి ఎల్ఎంఏ అధికారులకు స్పష్టం చేశారు. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.400కోట్లు అని, 100అడుగుల వెడల్పు, 6కి.మీ పొడవున రోడ్డును అర్ధ చంద్రాకారంలో అభివృద్ధి చేయనున్నట్టు ఇంజినీర్లు తెలిపారు.

విలీనంపై కదలిక..

కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీన ప్రక్రియపై బల్దియా కసరత్తు ప్రారంభించింది. గతంలో ఏర్పాటైన కమిటీ ఏడు ప్రధానాంశాలను తెరపైకి తెచ్చిందని, వాటిపై చర్చించేందుకు వారంలో బోర్డు అధికారులతో సమావేశం కానున్నట్టు కమిషనర్ ఇలంబర్తి తెలిపారు.

భూముల రిసర్వే పకడ్బందీగా నిర్వహించాలి: సీసీఎల్ఏ జి. జయలక్ష్మి

కడప– మార్చి,11(భారత శక్తి): రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని, జిల్లాలో భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా నిర్వహించి నివేదికలు సమర్పించాలని సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్నారు.మంగళవారం విజయవాడ నుండి రెవెన్యూ సదస్సులు, భూముల రిసర్వే పై అదనపు సీసీఎల్ఏ నక్కల ప్రభాకర్ రెడ్డితో కలసి సీసీఎల్ఏ జి. జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా సీసీఎల్ఏ జి. జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాల్లో రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను పరిశీలించి, స్వయంగా వెళ్లి అర్జీదారునితో మాట్లాడి అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం చేయాలని అన్నారు. అలాగే భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలని, నివేదికలు పంపాలని, నివేదికల ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంపై క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించకుండా వేగవంతంగా పూర్తి చెయాలని అన్నారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వక క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా

పరిశీలించి నివేదికలు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు ఆయా తహసీల్దార్, వి ఆర్ ఓ లు భాద్యత నివహించాలని అన్నారు. విలేజ్ బౌండరీ, గ్రౌండు బౌండరీ తప్పనిసరి గా చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తన ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి మురళీకృష్ణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పట్టుదల గల ప్రజా నాయకుడు రితీష్ రెడ్డి

టిడిపి నేత మంచూరు సూర్యనారాయణ రెడ్డి

బద్వేల్ అభివృద్ధేప్రధాన లక్ష్యంగా ప్రజల మనసులను తెలుసుకున్న పట్టుదలగల ప్రజానాయకుడు బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ (ఇంచార్జ్) సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో కొనియాడారు. బద్వేల్ నియోజకవర్గం ప్రాంతం అభివృద్ధే లక్ష్యంగా చేసుకొని ప్రజల మనసులను తెలుసుకొని వారి తాతగారైన మాజీ దివంగత మంత్రి వీరారెడ్డి ట్రస్టు ద్వారా మరియు విద్య సంస్థల ద్వారా నిరుద్యోగ నిర్మూలనకు అభివృద్ధి అంటే ఇలా ఉండాలి నాయకుడు అంటే ఇలా నడుచుకోవాలి అనే దృక్పథంతో బద్వేల్ నియోజకవర్గం ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామాలలో తారు రోడ్లు, సిమెంట్ రోడ్లను, పట్టణాలలో సీసీ రోడ్లను మురుగు కాలువలు

ఇక యూపీఐ, రూపే లావాదేవీలపై ఛార్జీలు.. యూజర్లపై ప్రభావమెంత?

ఈ మధ్య ఎక్కడచూసినా ఆన్‌లైన్ చెల్లింపులే..! టీ తాగి రూ.10 చెల్లించాలన్నా.. యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీల (ఫ్ వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీల ను విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు నమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని సదరు కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (%వీణ=%)ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి.

"వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?" అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'బైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు నమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

యూజర్లపై ప్రభావం ఉంటుందా?

అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ నబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

రూ.349 లక్షల కోట్ల సంపద ఆవిరి: అమెరికా మార్కెట్లు గజగజ

అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల (రూ.349 లక్షల కోట్లు) మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఎస్‌అండ్‌పీ 500 సూచీ ఫిబ్రవరి 19వ తేదీన నమోదు చేసిన ఆల్‌టైమ్ హై నుంచి ఇవ్వటికి 8 శాతానికిపైగా విలువ కోల్పోయింది. నాస్‌డాక్ కాంపోజిట్ డిసెంబర్‌లో నమోదుచేసిన అత్యధిక విలువ నుంచి 10శాతం పతనమైంది. ఇక ఒక్క సోమవారమే 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద కరిగిపోయింది. 2022 సెప్టెంబర్ తర్వాత ఈ స్థాయిలో పతనం కావడం ఇదే తొలిసారి. ఇక మస్క్ నేతృత్వంలోని టెస్లా షేర్ ధర 15శాతం పతనం కావడం గమనార్హం. డిసెంబర్ 17 నుంచి ఈ సంస్థ షేరు విలువ 50శాతం ఆవిరైంది. నాడు అత్యధికంగా 479.86 డాలర్లు ఉండగా.. నేడు అది 222.15 డాలర్లకు చేరింది.

సూచీలు ఎందుకు కుంగుతున్నాయి..?

వివిధ కారణాలు కలిసి ఓ ప్యాకేజీలా మార్కెట్లను దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా వాణిజ్య విధానాల్లో హఠాత్తుగా వస్తున్న మార్పులు, ఆర్థిక మాంద్యం భయాలు, స్టాక్స్ అధిక విలువలు వంటివి కారణమవుతున్నాయని లాజర్డ్ సీఈవో పీటర్ ఓర్స్‌జాగ్ వెల్లడించారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య భాగస్వాములైన కెనడా, మెక్సికో, ఐరోపాతో వాణిజ్య యుద్ధాల వల్ల చాలా కంపెనీలు తమ వ్యాపార వ్యూహాలను

అమెరికాలోని భారీ సంపన్నులపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటోంది. అక్కడి మార్కెట్లలో 50 శాతం విలువైన సంపద 1శాతం మంది వద్ద ఉంటుంది. ఇక 37శాతం విలువైన సంపద 10శాతం మంది వద్ద ఉంటుంది. 12శాతం వాటా 40శాతం మంది వద్ద కేంద్రీకృతమైంది. మిగిలిన 1శాతం వాటా 50శాతం మంది ప్రజల చేతిలో ఉందని ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ సెయింట్ లూయిస్ డేటా పేర్కొంది.

ఆర్థిక మాంద్యం భయాలు..

ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశం మార్పు దశలో ఉందని ఓ టీవీ షోలో అభివర్ణించారు. అదే సమయంలో ఆర్థిక మాంద్యం రాదని కచ్చితంగా చెప్పలేదు. యాంకర్ అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. తాను అలాంటి విషయాలను ఊహించడాన్ని కూడా ఇష్టపడనని చెప్పారు. ఇప్పుడు తమ ప్రభుత్వం చాలా పెద్దపని చేపట్టిందని.. ఈ క్రమంలో మార్పు దశ ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో మార్కెట్ పతనానికి, ఆర్థిక మాంద్యానికి ట్రంప్ సర్కారు సిద్ధమైందనే సంకేతాలున్నట్లు మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. గోల్డ్‌మన్ శాక్స్ కూడా అమెరికాలో వచ్చే 12 నెలల్లో ఆర్థిక మాంద్యం వచ్చేందుకు 15-20శాతం అవకాశాలున్నాయని అంచనా వేసింది.

శ్వేతసౌధం ఏమంటోంది..?

ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లపై తీసుకొనే నిర్ణయం కోసం ఆనక్తిగా ఎదురుచూస్తున్నారు.

అమెరికా టెక్‌స్టాక్స్ కుదేలు.. ఒక్క రోజులోనే యాపిల్‌కు 15 లక్షల కోట్ల నష్టం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపడుతున్న చర్యలతో అక్కడి స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నాయి. నిన్నటి ట్రేడింగ్ సెషన్‌లో అమెరికా ప్రధాన సూచీ నాస్‌డాక్ ఏకంగా 4 శాతం నష్టపోయింది. టెక్ సంస్థల షేర్లు కూడా భారీగా క్షీణించాయి. ప్రముఖ టెక్ దిగ్గజం యాపిల్ అయితే కేవలం ఒక్క రోజులోనే ఏకంగా 174 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 లక్షల కోట్లు) నష్టాన్ని మూటగట్టుకుంది.

యాపిల్, మైక్రోసాఫ్ట్, టెస్లా, ఎన్విడియా, గూగుల్ పేరెంట్ కంపెనీ అయిన ఆల్ఫాబెట్, అమెజాన్, మెటా.. అమెరికాలో అతి పెద్ద టెక్ దిగ్గజ సంస్థలు. ఈ ఏడు అతిపెద్ద అమెరికా టెక్ కంపెనీలు మార్కెట్‌లో ఆధిపత్యాన్ని చెలాయిస్తున్నాయి. మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో ఈ అన్ని కంపెనీల షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్ విలువలో ఏకంగా 750 బిలియన్ డాలర్లు కోల్పోయాయి. సుంకాల ఆందోళన నేపథ్యంలో నాస్‌డాక్ భారీగా క్షీణించింది. 2022 తర్వాత అత్యంత భారీ పతనాన్ని చవిచూసింది.

యాపిల్ తర్వాత అత్యధికంగా మార్కెట్ విలువను కోల్పోయిన స్థానంలో ఏఐ చిప్‌మేకర్ ఎన్విడియా ఉంది. కేవలం నిన్నటి ట్రేడింగ్‌లోనే కపెనీ షేర్లు 5 శాతం క్షీణించి మార్కెట్ విలువలో 140 బిలియన్ డాలర్లు కోల్పోయింది. జనవరిలో కొత్త గరిష్ఠాన్ని నమోదు చేసిన సంస్థ కేవలం రెండు నెలల్లోనే మూడో వంతు క్షీణించింది. టెస్లా షేర్లు కూడా నష్టాల్లోకి జారుకున్నాయి. డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు కంపెనీ తన విలువలో సగానికిపైగా కోల్పోయింది. సోమవారం ఒక్క రోజు మాత్రమే 130 బిలియన్ డాలర్లు నష్టపోయింది. మైక్రోసాఫ్ట్ 98 బిలియన్ డాలర్లు, గూగుల్ 95 బిలియన్ డాలర్లు, అమెజాన్ 50 బిలియన్ డాలర్లు, మెటా 70 బిలియన్ డాలర్లు మేర తమ మార్కెట్ విలువను కోల్పోయాయి.

డీకార్బనైజేషన్ ప్రాజెక్టులపై.. జిందాల్ భారీ పెట్టుబడి

2050 నాటికి నికర-సున్నా ఉద్గార లక్ష్యాన్ని సాధించడానికి..రాబోయే అయిదేళ్లలో డీకార్బనైజేషన్ ప్రాజెక్టులలో రూ.700 కోట్లు పెట్టుబడి పెట్టే ప్రక్రియలో కంపెనీ ఉందని జిందాల్ స్టెయిన్‌లెస్ లిమిటెడ్(మంగళవారం తెలిపింది. పునరుత్పాదక శక్తి, గ్రీన్ హైడ్రోజన్, జీవవైవిధ్య పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, కార్బన్ నంగ్రహ సాంకేతికతలను స్వీకరించడం వంటి వివిధ పర్యావరణ అనుకూల ప్రాజెక్టులను ఏర్పాటు చేయడానికి వచ్చే అయిదు నంవత్సరాలలో ఈ పెట్టుబడులు కొనసాగుతాయని జిందాల్ స్టెయిన్‌లెస్ లిమిటెడ్ ఒక ప్రకటనలో పేర్కొంది. రాబోయే ఐదు సంవత్సరాలలో ఈ భారీ పెట్టుబడి పెట్టడం ద్వారా...ఆర్థిక, పర్యావరణ అనుకూలతలను సాధిస్తామని కంపెనీ తెలిపింది. ముందుగా 2035 ఆర్థిక సంవత్సరం నాటికి %+ఎ+% ఉద్గారాలను, కార్బన్ తీవ్రతను గణనీయంగా 50 శాతం వరకు తగ్గించి, 2050 నాటికి అనుకున్న లక్ష్యాన్ని

షావోమీ 15 సిరీస్‌లో రెండు ఫోన్స్.. 15 అల్ట్రా ధర లక్ష పైనే

చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ తయారీ కంపెనీ షావోమీ రెండు కొత్త ఫోన్లను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. షావోమీ 15, షావోమీ 15 అల్ట్రా పేరుతో వీటిని లాంచ్ చేసింది. షావోమీ 14, షావోమీ 14 అల్ట్రాకు కొనసాగింపుగా వీటిని తీసుకొచ్చారు. చైనాలో ఇప్పటికే ఈ ఫోన్లను విడుదల చేసిన కంపెనీ.. బార్సిలోనా వేదికగా జరిగిన %వీఔజ% ఈవెంట్‌లో గ్లోబల్‌గా అందుబాటులోకి తెచ్చింది. తాజాగా దేశీయ మార్కెట్లోనూ అడుగుపెట్టింది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, లైకా కెమెరాలు, ఏఐ ఫీచర్లతో ఈ ఫోన్లు వస్తున్నాయి. 15 మోడల్ ధర రూ.60వేలు నిర్ణయించగా.. అల్ట్రా మోడల్ ధర రూ.లక్ష పైనే!

షావోమీ 15 వివరాలు

షావోమీ 15లో 6.36 అంగుళాల 1.5%ఎ% ఓఎల్ఈడీ డిస్‌ప్లే ఇచ్చారు. 120%ఎఓ% రిఫ్రెష్ రేటు ఉంది. హెచ్‌డీఆర్ 10, హెచ్‌డీఆర్ 10ం, డాల్బీ విజన్ సపోర్ట్ ఉంది.

క్వాల్‌కామ్‌కు చెందిన లేటెస్ట్ ప్రాసెసర్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్‌ను అమర్చారు.

50 ఎంపీ లైట్‌హంటర్ 900 ప్రైమరీ కెమెరాను ఇచ్చారు. 50 ఎంపీ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా, 50 ఎంపీ టెలిఫొటో లెన్స్ ఉన్నాయి. ముందువైపు 32 ఎంపీ ఓమ్నీ విజన్ సెల్ఫీ కెమెరా ఇచ్చారు.

బ్యాటరీ విషయానికొస్తే ఇందులో 5240 ఎంఏహెచ్ బ్యాటరీ ఇచ్చారు. ఇది 90%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 50%ఔ% వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్‌తో వస్తోంది.

ఆండ్రాయిడ్ 15తో పనిచేసే హైపర్ ఓఎస్ 2.0తో ఔటాఫ్ ది బాక్స్ వస్తోంది.

ఐపీ 68 రేటింగ్, అల్ట్రా సోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్, ఎన్ఎఫ్‌సీ, స్టీరియో స్పీకర్, డాల్బీ అట్మాస్ వంటి ఫీచర్లు ఉన్నాయి. తెలుపు, నలుపు, ఆకుపచ్చ రంగుల్లో లభిస్తుంది.

షావోమీ 15 సింగిల్ వేరియంట్‌లో లభిస్తుంది. 12జీబీ 512జీబీ ధర రూ.64,999గా కంపెనీ నిర్ణయించింది. ఐసీఐసీఐ బ్యాంక్ కార్డుతో కొనుగోలు చేస్తే రూ.5 వేలు డిస్కౌంట్ లభిస్తుంది.

మార్చి 19 నుంచి ప్రీ బుకింగ్స్ ప్రారంభమవుతాయి. ఆ రోజు ప్రీ బుక్ చేసే వారికి రూ.5,999 విలువైన షావోమీ కేర్ ప్లాన్‌ను ఉచితంగా అందిస్తున్నారు.

షావోమీ 15 అల్ట్రా ఫీచర్లు

షావోమీ 15 అల్ట్రాలో 6.73 అంగుళాల అమోలెడ్ మైక్రో కర్వ్‌డ్ 2%ఖ% డిస్‌ప్లే ఇచ్చారు. 120%ఎఓ% రిఫ్రెష్ రేటు, 3200 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉంది. హెచ్‌డీఆర్ 10ం, డాల్బీ విజన్, షావోమీ సిరామిక్ గ్లాస్ ప్రొటెక్షన్ 2.0తో వస్తోంది.ఇందులోనూ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్‌ను అమర్చారు. వెనక వైపు 200 ఎంపీ లైకా పెరిస్కోప్ లెన్స్, 50 ఎంపీ లైకా ప్రైమరీ కెమెరా, 50 ఎంపీ లైకా టెలిఫొటో లెన్స్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో వస్తోంది. 50 ఎంపీ లైకా అల్ట్రావైడ్ యాంగిల్ కెమెరా ఉంది. సెల్ఫీల కోసం 32 ఎంపీ కెమెరా ఇచ్చారు.

కోహ్లీ @ 18.. దిల్లీ వద్దనుకుంది.. బెంగళూరు పట్టేసింది

ఐపీఎల్‌లో అత్యధిక ప్రేక్షాకదరణ పొందుతున్న ఫ్రాంచైజీల్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఒకటి. ఆర్సీబీకి భారీగా అభిమానగణం ఉందంటే అందుకు ప్రధాన కారణం విరాట్ కోహ్లీ అని నిస్సందేహంగా చెప్పొచ్చు. ఐపీఎల్ ఆరంభం నుంచే రికార్డుల మీద రికార్డులు సృష్టించిన కోహ్లీ ఆర్సీబీలో చేరి నేటికి సరిగ్గా 18 ఏళ్లు అవుతోంది. 2008 అండర్-19 ప్రపంచ కప్‌లో కోహ్లీ 235 పరుగులు చేసి భారత్ టైటిల్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో విరాట్‌ను దక్కించుకోవడానికి పలు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపాయి. కానీ, దిల్లీ డేర్‌డెవిల్స్ లోకల్ బాయ్ కోహ్లీని కాదని దిల్లీకే చెందిన బౌలర్ ప్రదీప్ స్వాంగాన్‌ను తీసుకుంది. వీరేంద్ర సెహ్వాగ్, ఏబీ డివిలియర్స్ వంటి బ్యాటర్లు జట్టులో ఉండటంతో మరో బ్యాటర్ అవసరం లేదని దిల్లీ డేర్‌డెవిల్స్ కోహ్లీని వద్దనుకుంది. దీంతో కోహ్లీని ఆర్సీబీ సొంతం చేసుకుంది. అప్పటి నుంచి ఇప్పటివరకు విరాట్ బెంగళూరు తరఫునే ఆడుతున్నాడు. ఐపీఎల్ చరిత్రలో అన్ని సీజన్లలో ఒకే జట్టుకు ఆడిన ఆటగాడిగా కోహ్లీ రికార్డు సృష్టించాడు.

కెప్టెన్‌గా కోహ్లీ ఆర్సీబీకి టైటిల్ అందించలేకపోయినప్పటికీ బ్యాటర్‌గా అదరగొట్టాడు. 252 మ్యాచ్‌ల్లో 8 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీల సాయంతో 8,004 పరుగులు చేశాడు. ఐపీఎల్‌లో అత్యధిక రన్స్ చేసింది కోహ్లీనే. 2013-2021 మధ్య ఆర్సీబీకి నాయకత్వం వహించిన విరాట్.. 2016 సీజన్‌లో 16 మ్యాచ్‌ల్లోనే 973 పరుగులు చేసి జట్టును ఫైనల్‌కు చేర్చాడు. 2022 సీజన్‌కు ముందు కెప్టెన్సీ బాధ్యతల నుంచి వైదొలిగి ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే.

ఐపీఎల్ టైటిల్ సాధించినా నాకు గుర్తింపు దక్కలేదు: శ్రేయస్ అయ్యర్

టీమ్‌ఇండియా 2025 ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలో శ్రేయస్ అయ్యర్) కీలకపాత్ర పోషించాడు. కొన్నాళ్ల ముందు వరకు అతనికి జట్టులో స్థానమే ప్రశ్నార్థకంగా ఉండేది. కానీ, అతను ఇప్పుడు జట్టులో ఎంతో విలువైన ఆటగాడుగా మారాడు. మిడిలార్డర్లో శ్రేయస్ ఎంతో కీలకమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. లీగ్ దశలో పాకిస్థాన్‌పై 56, న్యూజిలాండ్‌పై 79 పరుగులతో నత్తా చాటిన అతను.. ఆస్ట్రేలియాతో సెమీస్‌లో 45 పరుగులతో జట్టు విజయంలో ముఖ్య పాత్ర పోషించాడు. ఇవ్వాడు ఫైనల్లోనూ అమూల్యమైన ఇన్నింగ్స్ (48) ఆడాడు. అయితే, 2023 ప్రపంచ కప్ తర్వాత క్రమశిక్షణారాహిత్యంతో అయ్యర్ కొన్ని నెలల భారత జట్టుకు దూరమవడంతోపాటు సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయాడు. తర్వాత దేశవాళీ క్రికెట్‌లో రాణించి తిరిగి టీమ్‌ఇండియా లోకి ఎంట్రీ ఇచ్చాడు. గత 18 నెలల కాలంలో ఎన్నో ఎత్తుపల్లాలను చూశానని, అప్పుడు చాలా తక్కువ మంది తనతో నిరంతరం టచ్‌లో ఉండేవారని అయ్యర్ తెలిపాడు. కెప్టెన్‌గా ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ను ఛాంపియన్‌గా నిలిపినా తనకు తగినంత గుర్తింపు దక్కలేదన్నాడు.

'నేను జీవితంలో అధమ దశలో ఉన్నప్పుడల్లా నాకు మెసేజ్ చేసేవాళ్లు చాలా తక్కువ. ఇందులో ప్రవీణ్ ఆమ్రే సర్, అభిషేక్ నాయర్, సాగర్ (ట్రైనర్) ఇంకా కొందరే ఉంటారు. ఆ సమయంలో నన్ను ఎంతగానో సపోర్ట్ చేసిన వారికి కృతజ్ఞతలు. ఐపీఎల్ టైటిల్ గెలవడంపైనే నా పూర్తి దృష్టి ఉండేది. భగవంతుని దయ వల్ల నేను దానిని సాధించా. ఐపీఎల్ టైటిల్ గెలిచిన తర్వాత నేను కోరుకున్న గుర్తింపు రాలేదని వ్యక్తిగతంగా భావించాను. కానీ, ఇతరులు ఏమనుకుంటున్నారనే విషయాన్ని పట్టించుకోకుండా నిజాయితీగా ఉంటూ మన వని మనం చేసుకుంటూ ముందుకువెళ్లడమనేది చాలా ముఖ్యమైనది. నేను అదే చేస్తున్నా. ఇది ఐపీఎల్‌లో విజయం సాధించిన తర్వాత ఎదురైన నిరాశా నిస్పృహలను అధిగమించడంలో సహాయపడింది' అని శ్రేయస్ అయ్యర్ వివరించాడు.

ఐపీఎల్ 2024 సీజన్‌లో జట్టును ఛాంపియన్‌గా నిలిపిన శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ రిటైన్ చేసుకోలేదు. మెగా వేలంలో శ్రేయస్‌ని రూ. 26.75 కోట్ల భారీ మొత్తానికి పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుని ఇటీవల కెప్టెన్‌గా నియమించింది.

'మహిళలను నిందించడం..': విడాకుల వార్తల వేళ ధనశ్రీ మరో పోస్ట్

క్రికెటర్ టీమ్‌ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్, సతీమణి ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నట్లు కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్న నంగతి తెలిసిందే. ఈక్రమంలోనే ఇటీవల చాహల్ (తన స్నేహితురాలితో కలిసి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించడం నెట్టింట చర్చకు దారితీసింది. ఈ పరిణామాల వేళ ధనశ్రీ (ఇన్‌స్టాలో పెట్టిన ఓ స్టోరీ ఆసక్తికరంగా మారింది. 'మహిళలను నిందించడం ఎప్పుడూ ఫ్యాషనే' అంటూ ఆమె రాసుకొచ్చింది.

దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌ను ప్రముఖ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, రేడియో జాకీ మహ్‌వశ్‌తో కలిసి చాహల్ వీక్షించాడు. దీన్ని ఉద్దేశించే ధనశ్రీ పోస్ట్ పెట్టారని కొంతమంది నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే, విడాకుల) వార్తలకు సంబంధించి ఆమెపై చేస్తున్న ట్రోల్స్‌కే ఈవిధంగా స్పందించారని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. ఇదిలా ఉండగా.. ధనశ్రీ ఇన్‌స్టా ఖాతాలో చాహల్‌తో ఉన్న ఫొటోలు మళ్లీ దర్శనమిచ్చాయి. పెళ్లి నాటి చిత్రాలతో పాటు వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటోలను ఆమె అన్‌ఆర్కైవ్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో వీటిని ఆమె హైడ్ చేసిన సంగతి తెలిసిందే.

చాహల్, ధనశ్రీ 2020లో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ జంట.. గతంలో పెట్టిన పోస్టులు అభిమానులను గందరగోళానికి గురిచేశాయి. సామాజిక మాధ్యమాల్లో వీరిద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేసుకోవడం, ధనశ్రీ తన పేరు నుంచి 'చాహల్' పదాన్ని తొలగించడంతో విడాకులపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల ముంబయిలోని బాంద్రా ఫ్యామిలీ కోర్టులో వీరి విడాకుల కేసుపై తుది విచారణ పూర్తయినట్లు కథనాలు వచ్చాయి. ధనశ్రీ భరణంగా రూ.60 కోట్లు డిమాండ్ చేసినట్లు వార్తలు వినిపించాయి. అయితే, ఈ వార్తలపై ధనశ్రీ న్యాయవాది స్పందించారు. "న్యాయపరమైన ప్రక్రియపై ఇప్పుడే మాట్లాడటం సరికాదు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉంది. కథనాలు రాసేముందు వాస్తవాలు తెలుసుకోవాలి. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయకూడదు" అని అన్నారు.

అది నా స్థాయికి మించిన అంశం: హార్దిక్ పాండ్య

ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు టీమ్‌ఇండియా ఎందుకు పాకిస్థాన్‌కు వెళ్లలేదు అని ఓ విలేకరి హార్దిక్ పాండ్యను అడిగాడు. దానికి పాండ్య తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చాడు. భద్రతా కారణాల రీత్యా భారతజట్టు న్యూజిలాండ్‌తో ఫైనల్ సహా తన అన్ని మ్యాచులను దుబాయిలోనే ఆడిన విషయం తెలిసిందే. ఇలా ఒకే వేదిక మీద ఆడటం టీమ్ ఇండియాకు అడ్వాంటేజ్‌గా మారిందనే వాదనలు వినిపించాయి. కానీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ టీమ్‌ఇండియా ఒక్క మ్యాచ్ కూడా ఓడకుండానే ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది.

ఈ నేపథ్యంలోనే ఫైనల్ మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యకు ఓ విలేకరి నుంచి పాకిస్థాన్‌కు టీమ్‌ఇండియా వెళ్లకపోవడంపై ప్రశ్న ఎదురైంది. 'పాకిస్థాన్ ఫ్యాన్స్ కూడా మేం వాళ్ల దేశంలో ఆడాలని ఆశ పడ్డారు. కానీ అది జరగలేదు. నేను కచ్చితంగా ఓ విషయం చెప్పగలను. పాకిస్థాన్ నుంచి దుబాయ్‌కి వచ్చి మ్యాచులు చూసిన ఫ్యాన్స్ మాత్రం బాగా ఎంజాయ్ చేశారు. ఇక మేం పాకిస్థాన్ ఎందుకు వెళ్లలేదు అనేది... నా స్థాయికి మించిన అంశం. ఈ విషయంలో నేను చెప్పగలిగేది అంతే' అని జవాబిచ్చాడు.

ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఛాంపియన్స్ ట్రోఫీలో అటు బ్యాటుతోనూ ఇటు బంతితోనూ కీలక పాత్ర పోషించాడు. అయిదు మ్యాచుల్లో నాలుగు వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన సెమీఫైనల్‌లో, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్‌లో ఫినిషర్ పాత్ర పోషించాడు.

భారత రెజ్లింగ్ సమాఖ్యపై సస్పెన్షన్ ఎత్తివేత

దిల్లీ: భారత రెజ్లింగ్ సమాఖ్య (పై ఉన్న సస్పెన్షన్‌ను మంగళవారం క్రీడా మంత్రిత్వశాఖ ఎత్తివేసింది. దేశీయ టోర్నమెంట్ల నిర్వహణ, అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపిక నిమిత్తం ఈ నిర్ణయం తీసుకుంది.

లైంగిక వేధింపుల ఆరోపణలతో సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా సాక్షి మలిక్, బజ్‌రంగ్ పునియా, వినేశ్ ఫొగాట్ తదితర రెజ్లర్లు పోరాటం చేసిన సంగతి తెలిసిందే. దాంతో కొత్త అధ్యక్షుడి కోసం సమాఖ్యకు ఎన్నికలు నిర్వహించారు. వాటిలో బ్రిజ్‌భూషణ్ నమ్మిన బంటు సంజయ్‌సింగ్ గెలిచాడు. అనంతరం కొత్త పాలకవర్గం అత్యుత్సాహం ప్రకటించింది. డబ్ల్యూఎఫ్ఐ నియమావళికి విరుద్ధంగా అండర్-15, 20 జాతీయ ఛాంపియన్‌షిప్స్ నిర్వహిస్తామని ప్రకటించడం, పాత కార్యవర్గం (పరోక్షంగా బ్రిజ్‌భూషణ్) నియంత్రణలోనే ఇంకా సమాఖ్య ఉండటం లాంటి కారణాలతో 2023 డిసెంబర్ 24న భారత రెజ్లింగ్ సమాఖ్యపై క్రీడాశాఖ సస్పెన్షన్ విధించింది. ఇంతకాలం డబ్ల్యూఎఫ్ఐ రోజువారీ కార్యకలాపాలను అడ్‌హాక్ కమిటీ చూసుకుంది. తాజాగా సస్పెన్షన్‌ను ఎత్తివేసింది.

అక్షరా... రాహులా?

దిల్లీ: దిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్సీ కోసం కేఎల్ రాహుల్, అక్షర్ పటేల్ రేసులో నిలిచారు. వీరిద్దరిలో ఎవరికి సారథ్యం అప్పగించాలో ఆ ఫ్రాంచైజీ ఇంకా తేల్చుకోలేదు. ఆల్‌రౌండ్ నైపుణ్యం ఉన్న అక్షర్‌కే సారథ్యం లభించే అవకాశాలున్నాయని దిల్లీ జట్టు వర్గాలు అంటున్నాయి. ఆ జట్టు కొన్ని రోజుల్లోనే కెప్టెన్ పేరును వెల్లడించనుంది. ఈ లీగ్‌లో అక్షర్ ఇప్పటిదాకా కెప్టెన్సీ చేయలేదు.. మరోవైపు రాహుల్‌కు సారథ్యం చేసిన అనుభవం ఉంది. అతడు గతంలో పంజాబ్ కింగ్స్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించాడు. వీరిద్దరిని కాదని దక్షిణాఫ్రికా స్టార్ స్టబ్స్‌కు పగ్గాలు అప్పగించే అవకాశాలు కూడా లేకపోలేదు. దిల్లీ తరపున ఏడో సీజన్ ఆడబోతున్న అక్షర్ 150 ఐపీఎల్ మ్యాచ్‌ల్లో 123 వికెట్లు తీసి.. 1653 పరుగులు సాధించాడు.

‘ముక్కు మొహం తెలియని దక్షిణాది నటుల సినిమాలకు రూ.700 కోట్లు వస్తున్నాయి’

ఒకేరకమైన మూస కథలు, యాక్షన్‌తో విసిగిపోయిన హిందీ ప్రేక్షకులకు దక్షిణాది చిత్రాలు సరికొత్త వినోదాన్ని పంచుతున్నాయి. అదే సమయంలో ‘స్త్రీ2’, ‘ఛావా’ వంటి ఒకట్రెండు మెరుపులు తప్ప బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్స్ చూసి చాలాకాలమే అయింది. తాజాగా జరిగిన ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బాలీవుడ్ అగ్ర నటుడు ఆమిర్‌ఖాన్‌తో (కలిసి సీనియర్ రచయిత జావేద్ అక్తర్ (పాల్గొన్నారు. ఏటా సరికొత్త చిత్రాలు ప్రేక్షకుల ముందుకువస్తున్నా గతంతో పోలిస్తే, హిందీ ప్రేక్షకులు బాలీవుడ్ సినిమాలకు కనెక్ట్ కాలేకపోతున్నారని జావేద్ అక్తర్ అభిప్రాయపడ్డారు. ముక్కూ, మొహం తెలియని దక్షిణాది హీరోల సినిమాలు ఇక్కడి బాక్సాఫీస్ వద్ద వందల కోట్లు రాబడుతున్నాయన్నారు. ‘బాంబే ఫిల్మ్ ఇండస్ట్రీ’ వెనకడుగు వేయడంపై ఆమిర్ అభిప్రాయాన్ని కోరుతూ ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

“ఒకప్పటితో పోలిస్తే, హిందీ చిత్రాలు ప్రేక్షకులకు దగ్గర కాలేపోతున్నాయి. అదే సమయంలో దక్షిణాది చిత్రాలు డబ్ అయి ఇక్కడి వారిని అలరిస్తున్నాయి. అసలు హిందీ ప్రేక్షకులకు పరిచయం లేని నటుల సినిమాలు బాక్సాఫీస్ వద్ద రూ.600-700 కోట్ల బిజినెస్ చేస్తున్నాయి. మన ప్రేక్షకులకు ఏమైంది’’ అని ఆమిర్‌ఖాన్‌ను జావేద్ అడిగారు.

ఒడిశాకు ప్రియాంక చోప్రా.. ట్రెండింగ్‌లో ‘%మావీదీ%29’..

జావేద్ అక్తర్ ప్రశ్నకు ఆమిర్ స్పందిస్తూ... దర్శకుల ప్రాంతీయ నేపథ్యం అనేది ఇప్పుడు అప్రస్తుతమని, దక్షిణాది, ఉత్తరాది చిత్రాలనే విషయం అసలు సమస్యే కాదని అభిప్రాయపడ్డారు. ‘‘మనం ఎదుర్కొంటున్న సమస్య కాస్త విచిత్రమైంది. అందుకు కారణం బాలీవుడ్ అనుసరిస్తున్న బిజినెస్ మోడల్. ఆర్థికశాస్త్రంలో డిమాండ్ అండ్ సప్లయ్ అనే సూత్రం ఉంది. ‘మా సినిమాను దయచేసి చూడండి’ అని ప్రేక్షకులను అభ్యర్థిస్తాం. ఒకవేళ ప్రేక్షకులు రాకపోతే, ఎనిమిది వారాల తర్వాత వాళ్ల ఇంటికే తీసుకెళ్లి ఇస్తాం (ఓటీటీ). ఇది మన వ్యాపార నమూనా. అప్పటికే సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న ప్రేక్షకులు ఎనిమిది వారాల తర్వాత ఎంచక్కా ఓటీటీలో మూవీ చూస్తారు. ఒకే ఉత్పత్తిని రెండుసార్లు ఎలా విక్రయించాలో నాకు తెలియదు. ఒకప్పుడు నాకు వేరొక అవకాశం (ఓటీటీ) లేనప్పుడు కచ్చితంగా థియేటర్‌కు వచ్చి సినిమా చూసేవాడిని. ఇప్పుడు నచ్చితేనే థియేటర్‌కు వెళ్లడం అలవాటైంది. అంతేకాదు, ఇప్పుడు మనం ఎక్కడి నుంచైనా సినిమా చూడొచ్చు. థియేటర్‌కు వెళ్లాల్సిన అవసరమే లేదు. మన సొంత బిజినెస్ మోడల్‌తో మన సినిమాలను మనమే చంపుకొంటున్నాం”

‘‘హిందీ సినిమా రచయితలు, దర్శకులు ప్రేక్షకులకు వినోదాన్ని అందించడంలో కాస్త ఎక్కువ స్వేచ్ఛ తీసుకుంటున్నారేమో. మరింత మెరుగులు దిద్దాలన్న ఉద్దేశంతో మూలాలను మర్చిపోతున్నారు. భావోద్వేగాలను మిళితం చేయలేపోతున్నారు. జీవితంలోని వివిధ కోణాలను మనం స్పృశించాలి. ప్రతి దానికీ రంగులు అద్దాల్సిన అవసరం లేదు. దర్శకులు కథ, కథనాలపై దృష్టి పెట్టాలి. నా వరకూ నా మనసు లోతుల్లో నుంచి ఏది వస్తే అదే చేశాను. హిట్ అవుతుందా? ఫ్లాప్ అవుతుందా? అని ఆలోచించలేదు” అని ఆమిర్ అభిప్రాయపడ్డారు.

ఇకపైనే నా ఆట ఆరంభం: ఇళయరాజా

సింఫొనీ’ కార్యక్రమాన్ని 13 దేశాల్లో నిర్వహించడానికి ఒప్పందం కుదిరినట్టు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా వెల్లడించారు. లండన్‌లో ‘సింఫొని’ సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి సోమవారం చెన్నై విమానాశ్రయానికి చేరుకున్న ఇళయరాజాకు రాష్ట్ర ప్రభుత్వం, వివిధ పార్టీల తరఫున ఘన స్వాగతం లభించింది.

‘సింఫొనీ’ కార్యక్రమాన్ని 13 దేశాల్లో నిర్వహించడానికి ఒప్పందం కుదిరినట్టు మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా వెల్లడించారు. లండన్‌లో ‘సింఫొని’ సంగీత కార్యక్రమాన్ని నిర్వహించి సోమవారం చెన్నై విమానాశ్రయానికి చేరుకున్న ఇళయరాజాకు రాష్ట్ర ప్రభుత్వం, వివిధ పార్టీల తరఫున ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... లండన్‌లో నిర్వహించిన ‘సింఫొని’ కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. ఇది ఓ సాధారణ విషయం కాదన్నారు. తన కార్యక్రమాన్ని శ్వాస తీసుకోవడం కూడా మరిచిపోయి అభిమానులు ఆస్వాదించారని, సంగీత నిపుణులు సైతం అభినందించారని

తెలిపారు. 13 దేశాల్లో ‘సింఫొని’ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఒప్పందం జరిగిందన్నారు. దుబాయ్, ప్యారిస్ తదితర చోట్ల నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తన ‘సింఫొని’ కార్యక్రమాన్ని డౌన్‌లోడ్ చేసుకుని వినవద్దని, తనను కొనియాడేవారు ప్రత్యక్షంగా ‘సింఫొని’ సంగీతాన్ని వినాలని విజ్ఞప్తి చేశారు. 82ఏళ్లలో తాను ఏం చేస్తానని అనుకోవద్దని, ఇకపైనే ఆట ఆరంభిస్తున్నానని పేర్కొన్నారు.

రంభ రీ ఎంట్రీ.. క్లారిటీ ఇచ్చిన నిర్మాత

: 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ ఈ నటి మరోసారి వెండి తెరపై నందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు.

ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను ఈ నటి రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. “రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను” అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన ‘ఆ ఒక్కటి అడక్కు’ సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపుతెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరునగా స్టార్ హీరోల సినిమాల్లో

అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.

నేను ఒక్కడినే హీరోని కాదు

ఓవైపు వినోదభరిత పాత్రలతో అలరిస్తూనే.. మరోవైపు ‘మల్లేశం’, ‘బలగం’ లాంటి విజయవంతమైన చిత్రాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన ప్రధాన పాత్రలో హీరో నాని స్వయంగా నిర్మించిన చిత్రం ‘కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ’. రామ్ జగదీశ్ దర్శకుడిగా వ్యవహరించారు.

ఓవైపు వినోదభరిత పాత్రలతో అలరిస్తూనే.. మరోవైపు ‘మల్లేశం’, ‘బలగం’ లాంటి విజయవంతమైన చిత్రాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన ప్రధాన పాత్రలో హీరో నాని స్వయంగా నిర్మించిన చిత్రం ‘కోర్ట్: స్టేట్ వర్సెస్ ఎ నోబడీ’ రామ్ జగదీశ్ దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు ప్రియదర్శి . ఆ విశేషాలివి..

“ఈ సినిమా ఓ సగం ప్రేమకథతో.. మరో నగం కోర్టు రూమ్ డ్రామాతో సాగుతుంది. దీంట్లో ప్రధానంగా పోక్సో యాక్ట్‌పై చర్చించాం. గతంలో కొన్ని పోక్సో కేసుల్లో న్యాయస్థానాలు ఇచ్చిన జడ్జిమెంట్‌లను ఆధారం చేసుకుని.. ఆ కేసుల పూర్వాపరాలపై ఎంతో పరిశోధన చేసి దర్శకుడు జగదీశ్ ఈ కథను పగడ్బందీగా సిద్ధం చేశాడు. నేనిందులో సూర్యతేజ అనే న్యాయవాదిగా కనిపిస్తా. ఈ పాత్ర కోసం నేను తెర వెనుక చాలా వర్క్ చేశా. దర్శకుడిచ్చిన జడ్జిమెంట్ కాపీలన్నీ చదవడంతో పాటు నేరుగా కోర్టులకు వెళ్లి అక్కడి వాతావరణం ఎలా ఉంటుంది... న్యాయవాదులు కేసులు ఎలా వాదిస్తుంటారు.. ఎలాంటి పరిభాష వాడుతుంటారు.. న్యాయమూర్తులతో ఎలా వ్యవహరిస్తుంటారు.. అన్నీ స్వయంగా తెలుసుకున్నా. ఐదారేళ్ల పిల్లలపై జరుగుతున్న ఆ అఘాయిత్యాలు గురించి విన్నప్పుడు హృదయవిదారకంగా అనిపించింది. మననుని తీవ్రంగా కలచివేసింది”.

“స్టేట్ ఆఫ్ తమిళనాడు వర్సెస్ రాధాకృష్ణ కేసు ఈ చిత్ర కథకు స్ఫూర్తి. ఈ చిత్రంతో మేము ఏమీ సందేశాలు ఇవ్వట్లేదు. అలాగే న్యాయవ్యవస్థ గురించి పాఠాలు

చెప్పట్లేదు. పోక్సో చట్టమేంటి? దాన్ని ఎందుకు పెడతారు? ఓ అమాయక కుర్రాడు ఆ కేసులో ఇరుక్కుంటే న్యాయవ్యవస్థ తనని ఎలా కాపాడింది? అన్నది మాత్రమే చూపించనున్నాం. ఈ చిత్రాన్ని (%జశీబతీ వీశీజఅవ%) వీలైనంత రియలిస్టిక్‌గా చూపించే ప్రయత్నమే చేశాం. ఈ సినిమాకి నేనే హీరో అని అనుకోవట్లేదు. దీంట్లోని ప్రతి పాత్ర హీరోనే. ఏ ఒక్క పాత్ర లేకున్నా ఈ సినిమా వర్కవుట్ అవ్వదు”.

“నేనేమీ గొప్ప స్టార్‌ను కాదు. నా పోస్టర్ పడగానే టికెట్లు తెగేంత సీనేం లేదు. నేను మంచి సినిమా చేస్తేనే అందరూ చూస్తారు. లేకపోతే ఎవరూ థియేటర్లకు రారు, చూడరని ‘డార్లింగ్’తోనే తెలిసిపోయింది. కాబట్టి నావంతుగా మళ్లీ ఫెయిలవ్వకుండా బలమైన కథలతో మంచి సినిమాలు చేయాలి. అలా నేను చేసిన ఓ మంచి సినిమాకి పెట్టిన డబ్బులు కన్నా రెట్టింపు వసూళ్లు దక్కాయంటే.. నేను కమర్షియల్ హీరో అన్నట్లే లెక్క. అప్పుడే నేను హీరోగా మరో సినిమా చేయగలుగుతా. ‘కమర్షియల్ హీరో’ అనే పదానికి నా దగ్గరున్న నిర్వచనమిదే. ‘మల్లేశం’, ‘బలగం’ ఇలాంటివన్నీ నన్ను వెతుక్కుంటూ వచ్చిన కథలు. ఇలాంటి కథలు చేసినప్పుడే నా సినిమాలకు వసూళ్లు వస్తాయని అర్థమైంది. ‘మంగళవారం’లో ఓ కమర్షియల్ హీరోలా అన్ని స్టంట్లు చేశా. దాన్ని ఎంజాయ్ చేశా. కాకపోతే దాని పరిధి అంతమేరకు ఉంటేనే బాగుంటుంది. నేను అంతకు మించి ఏమాత్రం చేసినా ప్రేక్షకులు ఇక చాల్లే అనుకుంటారని తెలుసు”.

‘‘నాకు శాంత బయోటిక్ వ్యవస్థాపకుడు కె.ఐ.వరప్రసాద్ రెడ్డి బయోపిక్ చేయాలని ఉంది. చాలా ఎక్కువ ఖర్చయ్యే ఎన్నో మెడిసెన్స్‌ని చౌక ధరల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన రియల్ హీరో ఆయన. అందుకే ఆయన జీవితకథ తెరపైకి తీసుకురావాలని ఉంది (%తీఅఖిఖతీంష్ఠఅ ూాఎశీబ్ దీఅశీజూఅఖ%). ఆ మధ్య బ్రహ్మానందం తనయుడి పెళ్లిలో ఆయన్ని కలిసినప్పుడు తన దగ్గర బయోపిక్ విషయాన్ని ప్రస్తావించా. ఆ మాట విని తను నవ్వుతూ వెళ్లిపోయారు. ఈసారి మళ్లీ కలిసినప్పుడు ఆయన్ని ఎలాగైనా ఒప్పిస్తా”.

‘జైలర్2’ షురూ

మరోసారి ముత్తువేల్ పాండియన్ పాత్రలో ప్రేక్షకుల ముందుకొచ్చి వినోదాన్ని పంచనున్నారు రజనీకాంత్. ‘జైలర్’లో ఆ పాత్రతోనే ఆయన సందడి చేసి, ఘన విజయాన్ని అందుకున్నారు. దీనికి కొనసాగింపుగా ప్రస్తుతం ‘జైలర్ 2’ తెరకెక్కుతోంది. సోమవారం చెన్నైలో ప్రారంభమైందీ చిత్రం. ఆ విషయాన్ని నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో తెలుగు కథానాయకుడు ఒకరు కీలక పాత్రలో మెరుస్తారని ప్రచారం సాగుతోంది . తొలి చిత్రంలో మోహన్‌లాల్, శివరాజ్ కుమార్ కీలక పాత్రలు పోషించిన సంగతి తెలిసిందే. ఈసారి వాళ్లకు ఓ తెలుగు హీరో కూడా తోడయ్యే అవకాశాలు ఉన్నాయి. ‘జైలర్’ రికార్డుస్థాయిలో వసూళ్లు సాధించింది. దాంతో కొనసాగింపుపై భారీ అంచనాలు నెలకొన్నాయి.

తర్వాత ఎన్టీఆర్‌తో?

దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ ‘జైలర్ 2’ తర్వాత చేయబోయే చిత్రం అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్‌తోనే అని ప్రచారం సాగుతోంది. ఎన్టీఆర్ – నెల్సన్ కలయికలో సినిమా ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం ఓ పేరు కూడా పరిశీలనలో ఉన్నట్టు టాలీవుడ్ వర్గాలు చర్చించుకుంటున్నాయి.

‘లా పతా లేడీస్’ హవా @ ‘ఐఫా’

దర్శకురాలు కిరణ్‌రావ్ రూపొందించిన ‘లాపతా లేడీస్’ (అవార్డులు కొల్లగొట్టింది. జైపుర్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ (ఐఫా)లో ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకురాలు సహా మొత్తం 10 విభాగాల్లో అవార్డులు దక్కించుకుని సత్తా చాటింది ‘లాపతా లేడీస్’లోని నటనకుగానూ నితాన్షి గోయల్ ఉత్తమ నటిగా, హారర్ కామెడీ నేపథ్యంలో రూపొందిన ‘భూల్ భులయ్యా 3’లోని నటనకు కార్తిక్ ఆర్యన్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. ‘లాపతా లేడీస్’ ఉత్తమ సహాయ నటుడు (రవి కిషన్), ఉత్తమ కథ, ఉత్తమ సహాయ నటి తొలిపరిచయం (ప్రతిభా రంతా), ఉత్తమ సాహిత్యం (ప్రశాంత్ పాండే), ఉత్తమ స్క్రీన్ ప్లే (స్నేహ దేశాయ్), ఉత్తమ సంగీత దర్శకుడు (రామ్ సంపత్), ఉత్తమ ఎడిటింగ్ (జాబిన్ మర్చంట్) విభాగాల్లో అవార్డులు అందుకుంది. ‘షైతాన్’ చిత్రంలోని నటనకుగానూ జానకి బోడివాలా ఉత్తమ సహాయ నటి అవార్డును గెలుచుకోగా, కళ్లు చెదిరే యాక్షన్‌తో రూపొందిన ‘కిల్’ చిత్రానికి ఉత్తమ ప్రతినాయకుడిగా రాఘవ్ జూయల్ అవార్డును అందుకున్నారు.

తొలి పరిచయం విభాగంలో ‘కిల్’ చిత్రంలోని నటనకు లక్ష్య లాల్వాని ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నారు. శ్రీరామ్ రాఘవన్, అర్జిత్ బిస్వాస్, పూజా సూర్తి, అనుకృతి పాండేలు ఉత్తమ కథ అనువాదం విభాగంలో ‘మేరీ క్రిస్మస్’ చిత్రానికి అవార్డును అందుకున్నారు. అర్జున్ ధావన్, ఆదిత్యధర్, ఆదిత్య సుహాస్, జంభలే, మోనాల్ థాకర్‌లు ‘ఆర్టికల్ 370’ చిత్రానికిగానూ ఉత్తమ డైలాగ్ అవార్డును సొంతం చేసుకున్నారు.

రక్తం పోటెత్తుతోంది

అధిక రక్తపోటు (హైబీపీ) నిశ్శబ్ద హంతకి. పైకేమీ తెలియకుండా లోలోపలే తీవ్ర నష్టం కలిగిస్తుంది. నిజానికిది తేలికగా గుర్తించదగిందే. జీవనశైలి, మందులతో సులభంగా అదుపులో ఉంచుకోదగిందే. అయినా ఎంతోమంది నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళనకరం. ప్రపంచ ఆరోగ్యసంస్థ తాలిసారి అధిక రక్తపోటు మీద వెలువరించిన నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మంది, మనదేశంలో 18.83 కోట్ల మంది దీంతో బాధపడుతున్నారని వివరిస్తోంది. వీరిలో దాదాపు సగం మందికి జబ్బుందన్న సంగతే తెలియకపోవటం.. తెలిసినవారిలోనూ ప్రతి ఐదుమందిలో నలుగురే సరైన చికిత్స తీసుకుంటుండటం విచిత్రం. అధిక రక్తపోటును నిర్లక్ష్యం చేస్తే పక్షవాతం, గుండెజబ్బు, కిడ్నీ వైఫల్యం వంటి తీవ్ర సమస్యలకు దారితీస్తుంది. ప్రాణాలకూ ముప్పు వాటిల్లొచ్చు. తగు చికిత్స తీసుకుంటే 2050 కల్లా అధిక రక్తపోటుతో సంభవించే 7.6 కోట్ల మరణాలను ఆపొచ్చు! కాబట్టి అధిక రక్తపోటు మీద అంతా అవగాహన కలిగుండటం తప్పనిసరి.

మన శరీరంలో ప్రతి కణానికీ రక్తం అవసరం. దీని ద్వారానే ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. రక్తం అన్ని అవయవాలకూ సరిగ్గా సరఫరా కావటానికి గుండె కాస్త బలంగా పంప్ చేస్తుంటుంది. ఈ క్రమంలో రక్తనాళాల గోడల మీద కాస్త ఒత్తిడి పడుతుంది. ఇదే రక్తపోటు. దీన్ని రెండు సంఖ్యలతో (120/80) సూచిస్తుంటారు. ఇందులో మొదటి లేదా పైసంఖ్య సిస్టాలిక్ పోటుకు.. అంటే గుండె సంకోచించి, రక్తాన్ని పంప్ చేస్తున్నప్పుడు రక్తనాళాల గోడల మీద పడే ఒత్తిడికి సంకేతం. ఇక కింది లేదా తర్వాతి సంఖ్య డయాస్టాలిక్ పోటుకు.. గుండె వ్యాకోచించినప్పుడు రక్తనాళాల్లో ఉండే ఒత్తిడిని సూచిస్తుంది. రక్తపోటు 120/80, అంతకన్నా తక్కువగా ఉండటం నార్మల్. అదే 140/90 కన్నా పెరిగితే అధిక రక్తపోటుగా వరిగణిస్తారు. అయితే అందరిలోనూ రెండు సంఖ్యలు పెరగాలనేమీ లేదు. కొందరిలో ఒకటే పెరగొచ్చు. రెండు సంఖ్యల్లో ఏది పెరిగినా అధిక రక్తపోటుగానే భావిస్తారు.

రెండు రకాలు

అధిక రక్తపోటును రెండు రకాలుగా విభజించుకోవచ్చు. 1. ఇతరత్రా సమస్యలతో ముడివడనిది (ప్రైమరీ హైపర్‌టెన్షన్). చాలామందిలో కనిపించేది ఇదే.

2. ఇతర జబ్బులతో ముడిపడినది (సెకండరీ హైపర్‌టెన్షన్). కిడ్నీ వైఫల్యం, థైరాయిడ్, అడ్రినల్ గ్రంథి సమస్యలు.. పుట్టుకతోనే గుండె రక్తనాళాల్లో లోపాలు ఉండటం, రక్తనాళాల లోపల కందిపోయి, వాపు తలెత్తటం (వ్యాస్కులైటిస్) వంటివి దీనికి దోహదం చేస్తుంటాయి. అందువల్ల అధిక రక్తపోటు విషయంలో ఇలాంటి సమస్యలనూ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

ఎందుకొస్తుంది?

ఇతరత్రా సమస్యలేవీ లేకుండా తలెత్తే అధిక రక్తపోటుకు రకరకాల కారణాలు దోహదం చేస్తుండొచ్చు.

జన్యువులు: కొన్ని కుటుంబాల్లో అధిక రక్తపోటు వంశ పారంపర్యంగా రావొచ్చు. దీనికి జన్యు పరమైన అంశాలు దోహదం చేస్తుంటాయి. వీరిలో చిన్నవయసులోనే అధిక రక్తపోటు మొదలవుతుండటం గమనార్హం.

వయసు: వయసు మీద పడుతున్నకొద్దీ రక్తనాళాల మృదుత్వం తగ్గుతుంది. దీంతో రక్తనాళాలు సరిగా సాగవు. ఫలితంగా వీటి లోపల రక్తం అధిక పీడనంతో ప్రవహించొచ్చు.

అనారోగ్యకర జీవనశైలి: ప్రముఖంగా చెప్పుకోవాల్సింది ఇదే. పొగ అలవాటు, ఎక్కువగా మద్యం తాగటం రక్తపోటు పెరిగేలా చేయొచ్చు. వ్యాయామం, శారీరక శ్రమ అంతగా చేయకుండా బద్ధకంగా ఉండటం మరో కారణం.

అధిక బరువు: బరువు మితిమీరితే శరీరంలో ఇన్సులిన్, లెప్టిన్, కార్టిజోల్ వంటి హార్మోన్ల మోతాదులు పెరగొచ్చు. దీంతో ఒంట్లో ద్రవాల స్థాయులు, రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ పెరిగే అవకాశం ఎక్కువ. శరీరానికి అవసరమైన రక్తాన్ని పంప్ చేయటానికి గుండె మరింత బలంగా పనిచేయాల్సి ఉంటుంది కూడా. ఇవన్నీ రక్తపోటు పెరిగేలా చేసేవే. బరువు మామూలుగానే ఉన్నా బొజ్జ పెద్దగా ఉండటమూ ప్రమాదకరమే.

మానసిక ఒత్తిడి: ఇది ఎక్కువైనప్పుడు రక్తంలోకి ఒత్తిడి హార్మోన్లు (కాటాకొలమైన్స్) విడుదలవుతాయి. ఇవి రక్తనాళాలు సంకోచించేలా చేయటమే కాదు, గుండె వేగాన్నీ పెంచుతాయి. గుండె మరింత బలంగా పనిచేసేలా పురికొల్పుతాయి. కాబట్టి దీర్ఘకాలం మానసిక ఒత్తిడితో బాధపడేవారికి అధిక రక్తపోటు ముప్పు పెరుగుతుంది.

నిద్రలేమి: రాత్రిపూట సరిగా నిద్రపట్టకపోయినా ఒత్తిడి హార్మోన్ల మోతాదులు పెరుగుతాయి. ఫలితంగా రక్తపోటూ ఎక్కువవుతుంది. ప్రస్తుతం షిఫ్ట్ ఉద్యోగుల్లో అధిక రక్తపోటుకు ప్రధాన కారణమిదే అని చెప్పుకోవచ్చు.

మధుమేహం: దీనికీ అధిక రక్తపోటుకు దగ్గరి సంబంధముంది. మధుమేహంతో బాధపడే ప్రతి పది మందిలో ఆరుగురికి అధిక రక్తపోటు కూడా ఉంటుండటం గమనార్హం.

గురక: కొందరికి నిద్రలో కాసేపు శ్వాస ఆగిపోతుంటుంది (స్లీప్ అప్నియా). అప్పుడు బిగ్గరగా గురక పెడుతూ శ్వాస తీసుకుంటుంటారు. ఇదీ రక్తపోటు పెరగటానికి దారితీస్తుంది.

ఎప్పుడు సమస్య?

పరీక్ష రాసేటప్పుడు ఆదుర్దా పడొచ్చు. నలుగురిలో మాట్లాడే సమయంలో ఒత్తిడికి గురికావొచ్చు. గబగబా నడిచినప్పుడు, పరుగెత్తినప్పుడు శరీరానికి ఎక్కువ రక్తం అవసరమవుతుంది. ఇలాంటి సమయంలో గుండె వేగం ఎక్కువై రక్తపోటు పెరగొచ్చు. వీటిని సమస్యగా భావించాల్సిన పనిలేదు. ఒత్తిడికి గురికాకుండా, పూర్తిగా విశ్రాంతిగా



ఉన్నప్పుడూ రక్తపోటు నిరంతరం ఎక్కువగా ఉండటమే సమస్య.

నిర్లక్ష్యం చేస్తే అంతే..

మనదగ్గర అధిక రక్తపోటుతో బాధపడేవారిలో సగం మందే మందులు వేసుకోవటం.. వీరిలోనూ సగం మంది మధ్యలోనే మానెయ్యటం చూస్తున్నాం. అంటే మన సమాజంలో వంద మందికి అధిక రక్తపోటు ఉంటే కేవలం 25-30 మందే అదుపులో ఉంచుకుంటున్నారన్నమాట. ఇదే ప్రమాదకరంగా పరిణమిస్తోంది. అధిక రక్తపోటు శరీరంలోని అన్ని భాగాల మీదా వివరీత ప్రభావం చూపుతుందని గమనించాలి.

గుండె జబ్బు: అదేపనిగా రక్తపోటు ఎక్కువగా ఉంటే రక్తనాళాల లోపలి పైపొర దెబ్బతిని, క్రమంగా పూడికలు ఏర్పడొచ్చు. గుండె రక్త నాళాల్లో పూడికలు ఏర్పడితే గుండెపోటు తలెత్తొచ్చు. దీర్ఘకాలంగా రక్తపోటు ఎక్కువగా ఉంటే గుండె కండరం మందం కావొచ్చు కూడా. దీంతో కండరం వ్యాకోచించే స్వభావం తగ్గుతుంది. ఫలితంగా ఒత్తిడి పెరిగి, గుండె వైఫల్యానికి దారితీయొచ్చు. కొందరికి గుండె లయ అస్తవ్యస్తం కావొచ్చు.

పక్షవాతం: మెదడు రక్తనాళాల్లో పూడికలు గలవారికి వీటి మీద హఠాత్తుగా రక్తం గడ్డలు ఏర్పడి, నాళం మొత్తం మూసుకు పోవచ్చు. దీంతో మెదడులో ఆయా భాగాలకు రక్త సరఫరా నిలిచిపోయి, పక్షవాతం తలెత్తొచ్చు. రక్తపోటు మరీ ఎక్కువైతే మెదడులో రక్తనాళాలు చిట్లిపోయి, రక్తస్రావమూ కావచ్చు. ఇదీ పక్షవాతానికి దారితీస్తుంది.

కిడ్నీ వైఫల్యం: కిడ్నీ రక్తనాళాల్లో పూడికలు ఏర్పడితే మూత్రపిండాలకు రక్త సరఫరా తగ్గిపోతుంది. దీంతో కిడ్నీ సామర్థ్యం తగ్గొచ్చు. అదేపనిగా రక్తపోటు ఎక్కువగా ఉండటం మూలంగానూ కిడ్నీల పనితీరు మందగించొచ్చు. కిడ్నీ వైఫల్యానికి ప్రధాన కారణాల్లో అధిక రక్తపోటు ఒకటి.

చూపు మందగించటం: అధిక రక్తపోటుతో కంట్లోని రక్తనాళాలు దెబ్బతిని చూపు మందగించే ప్రమాదముంది.

నిర్ధరణ పద్ధతిగా..

తాలిసారి పరీక్షించినప్పుడు రక్తపోటు ఎక్కువున్నంత మాత్రాన నమన్యగా నిర్ధరించరు. కనీసం 24 గంటల తర్వాత మరోసారి పరీక్షించి చూస్తారు. ఇలా రెండు, మూడు సార్లు.. అదీ వేర్వేరు రోజుల్లో పరీక్షించి రక్తపోటు 140/90 కన్నా ఎక్కువుంటేనే హైబీపీగా నిర్ధరిస్తారు. అలాగే బీపీ పరీక్షను పద్ధతిగానూ చేయాల్సి ఉంటుంది. పరీక్షకు అరగంట ముందు వరకు కాఫీ, టీ, సిగరెట్లు, బీడీలు, చుట్టల వంటివేవీ తాగొద్దు. కఠినమైన వ్యాయామాలేవీ చేసి ఉండకూడదు. నడుచుకుంటూ ఆసుపత్రికి వచ్చిన వెంటనే కాకుండా కనీసం 5 నిమిషాలు విశ్రాంతిగా కూర్చున్నాకే పరీక్షించాల్సి ఉంటుంది. బీపీ పరికరానికి ఉండే పట్టీ కూడా వ్యక్తుల చేతికి తగిన సైజులో ఉండాలి. పట్టీని చుట్టిన చేయి గుండెకు సమాన ఎత్తులో ఉండాలి. పరీక్ష చేసేటప్పుడు పాదాలు నేలకు తాకించాలి. వీపు కుర్చీ వెనక భాగానికి ఆనుకొని ఉండాలి. వెన్నెముక నిటారుగా ఉండాలి. ఇలాంటి జాగ్రత్తలతో పరీక్షిస్తేనే రక్తపోటు సరిగ్గా తెలుస్తుంది.

కొందరికి ఆసుపత్రికి, డాక్టర్ దగ్గరికి రాగానే రక్తపోటు పెరగొచ్చు. ఇంట్లో మామూలుగా ఉండొచ్చు. దీన్నే వైట్ కోట్ బ్లడ్‌ప్రెషర్ అంటారు. ఇలాంటివారు ఇంట్లో అప్పుడప్పుడూ పరీక్షించుకోవాల్సి ఉంటుంది. కొందరికి వెంట తీసుకెళ్లటానికి వీలైన బీపీ పరికరం (ఆంబులేటరీ బీపీ మానిటరింగ్) అవసరపడొచ్చు. ఇది చిన్న పరికరం. చేతికి పట్టీ అలాగే కట్టి ఉంచి, పరికరాన్ని జేబులో పెడతారు. ఇది ప్రతి 15 నిమిషాలకోసారి బీపీని పరీక్షించి నమోదు చేస్తుంది. 24 గంటల తర్వాత సగటు బీపీని లెక్కించి సమస్య ఉన్నదీ, లేనిదీ నిర్ధరిస్తారు.

ఆరు నెలలకోసారైనా..

రక్తపోటు పరీక్ష తేలికైంది. అయినా చాలామందిలో నమన్యను గుర్తించలేకపోవటం ఆందోళనకరం. అధిక రక్తపోటులో పైకి లక్షణాలు కనిపించక పోవటం, పరీక్ష చేయించుకోకపోవటమే దీనికి మూలం. కాబట్టి 18 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి ఒక్కరూ ఒకసారి రక్తపోటును పరీక్షించుకోవటం మంచిది. ఆ తర్వాత రెండు, మూడేళ్లకోసారి పరీక్షించుకుంటే చాలు. అదే 40 ఏళ్లు దాటితే ఏటా ఒకసారి రక్తపోటును కొలుచుకోవాలి. ఎక్కువ ఉన్నట్టయితే జీవనశైలి మార్పులు, మందులు ఆరంభించాలి. మందులు వేసుకునేవారూ ప్రతి ఆరు నెలలకోసారి డాక్టర్‌ను సంప్రదించటం మంచిది.

మాటిమాటికీ అలారం కట్టేస్తున్నారా?

పొద్దున్నే లేవాలని అలారం పెట్టుకుంటాం. అది సమయానికి మోగినా లేవాలని అనిపించదు. కళ్లు మూతలు పడుతుంటాయి. అలారం కట్టేసి తిరిగి పడుకుంటాం. మళ్లీ కాసేపటికి అలారం మోగుతుంది. తిరిగి కట్టేస్తాం, పడుకుంటాం. అలా నిద్ర, మెలకువతో తంటాలు పడుతూ.. పావుగంటకో, అరగంటకో తప్పనిసరి పరిస్థితుల్లో చివరికి మంచం మీద నుంచి దిగుతాం. తరచూ చాలామంది ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొంటూనే ఉంటారు. నిజానికి పెందలాడే నిద్ర లేవటం మంచి అలవాటే అయినా అందరికీ, అన్నిసార్లూ కుదరకపోవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట ఆలస్యంగా నిద్రించేవారికిది పెద్ద సమస్యే. ఒకవేళ గత్యంతరం లేక లేచినా కొంత సేపటి వరకూ నిద్రమత్తుతో సతమతమవుతూనే ఉంటారు. పొద్దున్నే లేవనందుకు తమను తాము నిందించుకుంటుంటారు కూడా. ఇకపై అలా చింతించాల్సిన పనిలేదని స్వీడన్ తాజా అధ్యయనం చెబుతోంది. ఉదయం పూట మెలకువ వచ్చాక వెంనే కాకుండా కునుకు తీసినట్టు కాసేపు పడుకొని లేవటం మంచిదేనని.. ఇది చురుకుగా, స్పష్టంగా ఆలోచించటానికి తోడ్పడుతుందని పేర్కొంటోంది. ముఖ్యంగా రాత్రిపూట ఆలస్యంగా పడుకునేవారికిది బాగా ఉపయోగపడుతుందని పరిశోధకులు వివరిస్తున్నారు. సాధారణంగా ఉదయం అలారాన్ని కట్టేసే అలవాటు చిన్నవయసువారిలో, ఆలస్యంగా నిద్రించేవారిలో ఎక్కువ. వీరిలో చాలామంది లేచాక కనీసం గంట సేపైనా నిద్రమత్తుతో జోగుతుంటారు. కాసేపు

అలాగే పడుకొని, లేస్తే హుషారుగా ఉంటున్నట్టు పరిశోధకులు గుర్తించారు. అలారం మళ్లీ మళ్లీ మళ్లీ మోగటం వల్ల నిద్ర నాణ్యత తగ్గినప్పటికీ కార్టిజోల్ హార్మోన్ మోతాదులు, మూడ్ మీద పెద్దగా ప్రభావం చూపకపోవటం గమనార్హం. పైగా ఆలోచన సామర్థ్యమూ పెరుగుతున్నట్టు బయటపడింది. అలాగని అలారాన్ని మాటిమాటికి కట్టేస్తూ ఎక్కువసేపు పడుకుంటామని అనుకుంటున్నారేమో. ఇదీ ప్రమాదమే. ఏదో అరగంట సేపైతే ఏమోగానీ ఎక్కువసేపు అలాగే మంచం మీద దొర్లితే మాత్రం ప్రమాదమే. దీంతో లాభాల కన్నా నష్టాలే ఎక్కువని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే మాటిమాటికీ అలారం కట్టేస్తూ ఎక్కువసేపు అలాగే పడుకుంటే నిద్రకు భంగం కలిగినట్టుగానే శరీరం భావిస్తుంది. ఇది రకరకాల అనర్థాలకు దారితీస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.

దాల్చిన ఆరోగ్యం

దాల్చిన చెక్కలో విటమిన్లతో పాటు ఐరన్, జింక్, క్యాల్షియం, క్రోమియం, మ్యాంగనీస్, మెగ్నీషియం వంటి ఖనిజాలూ ఉంటాయి. దీనిలోని సినమల్‌డిహైడ్ అనే వృక్ష రసాయనం మంచి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విశృంఖల కణాల పనిపట్టే ఇది క్యాన్సర్

నివారణకు తోడ్పడుతుంది. దాల్చిన చెక్క రక్తంలో గ్లూకోజు మోతాదులు తగ్గటానికీ ఉపయోగపడుతుంది. దీనిలో సాలిసైలిక్ ఆమ్లం పెద్ద మొత్తంలో ఉంటుంది. ఇది కణాల్లో అంతర్గత వాపు ప్రక్రియ(ఇన్‌ఫ్లమేషన్)ను తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గించటమే కాదు, మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేయగలదు కూడా.

మలి దంతం పదిలం

వృద్ధులకు దంత సమస్యల ముప్పు ఎక్కువ. వయసుతో పాటు తలెత్తే మార్పులు, నోటి ఆరోగ్యం మీద ప్రభావం చూపే మందులు, లాలాజలం ఉత్పత్తి తగ్గటం, చిగుళ్లు కిందికి జారటం, వాడకంలో భాగంగా దంతాలు క్షీణించటం వంటివన్నీ ఇందుకు కారణమవుతుంటాయి.

వృద్ధులకు దంత సమస్యల ముప్పు ఎక్కువ. వయసుతో పాటు తలెత్తే మార్పులు, నోటి ఆరోగ్యం మీద ప్రభావం చూపే మందులు, లాలాజలం ఉత్పత్తి తగ్గటం, చిగుళ్లు కిందికి జారటం, వాడకంలో భాగంగా దంతాలు క్షీణించటం వంటివన్నీ ఇందుకు కారణమవుతుంటాయి. ప్రత్యేకించి వృద్ధాప్యంలో కొన్ని దంత సమస్యలు ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీటి గురించి తెలుసుకొని, జాగ్రత్త పడటం మంచిది.

దంత క్షీణత

సరిగా శుభ్రం చేసుకోకపోవటమో, లాలాజల ఉత్పత్తి తగ్గటమో.. కారణమేదైనా వృద్ధాప్యంలో పళ్లు పుచ్చిపోయే అవకాశముంది. కొందరికి పళ్ల మీద గుంతలు, రంధ్రాలు స్పష్టంగానూ కనిపిస్తుంటాయి. దీంతో ఆహారం నములుతుంటే నొప్పి పుట్టటం.. వేడి, చల్లటి పదార్థాలను తట్టుకోలేకపోవటం వంటివి వేధిస్తుంటాయి. పిప్పి పళ్లను నిర్లక్ష్యం చేయొద్దు. రంధ్రాలను పూడ్చి సరిచేస్తే చాలావరకు నయమైపోతుంది.

నివారణ: నోటిని శుభ్రంగా ఉంచుకోవాలి. ఉదయం నిద్ర లేచాక, రాత్రి పడుకోబోయే ముందు ఫ్లోరైడ్ టూత్‌పేస్టుతో దంతాలను బ్రష్ చేసుకోవాలి. నన్నటి దారాన్ని వేళ్లతో పట్టుకొని, పళ్ల మధ్య దూర్చి శుభ్రం చేసుకున్నా (ఫ్లాజింగ్) మంచిదే. తీపి పదార్థాలు, పానీయాలు తగ్గించాలి.

చిగుళ్ల జబ్బు

ఇది తీవ్రంగా బాధిస్తుంది. ఇందులో చిగుళ్లు ఉబ్బటం, ఎర్రగా అవటం, రక్తం రావటం, దుర్వాసన, చిగుళ్లు కిందికి జారటం.. దంతాలు, చిగుళ్ల మధ్య బుడిపెలు ఏర్పడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మొదట్లోనే చికిత్స తీసుకుంటే మంచి ఫలితం కనిపిస్తుంది. ఒక మాదిరి సమస్యకు దంతాలను ప్రత్యేకంగా శుభ్రం చేయటం, పళ్లు సరిగా తోముకోవటంతోనే నయమవుతుంది. మరీ తీవ్రమైతే దంత మూలం నుంచీ శుభ్రం చేయాల్సి ఉంటుంది. యాంటీబయాటిక్ మందులూ అవసరమవుతాయి.

నివారణ: నోటిని శుభ్రంగా ఉంచుకోవటం ముఖ్యం. యాంటీమైక్రోబియల్ మౌత్‌వాష్‌తో నోటిని పుక్కిలిస్తే మేలు. సిగరెట్లు, చుట్టలు, బీడీలు తాగరాదు. జర్దా, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు నమలరాదు.

నోరు తడారటం

వృద్ధుల్లో లాలాజలం ఉత్పత్తి తగ్గటం వల్ల నోరు పొడిబారుతుంది (జెరోస్టోమియా). కొన్ని మందులు, నాడులు దెబ్బతినటం, మధుమేహం, పక్షవాతం వంటివీ దీనికి కారణం కావొచ్చు. దీంతో ముద్ద మింగటం కష్టమవుతుంది. రుచి మారుతుంది. పెదాలు పగలొచ్చు. తరచూ కొద్దికొద్దిగా నీళ్లు తాగటం, అవసరమైతే కృత్రిమ లాలాజలం వాడుకోవటం, నోరు ఎండిపోవటానికి కారణమయ్యే మందులు మార్చటం వంటివి మేలు చేస్తాయి.

నివారణ: ఒంట్లో నీటిశాతం తగ్గకుండా చూసుకోవాలి. దాహం వేయకపోయినా అప్పుడప్పుడూ నీరు తాగాలి. మద్యానికి దూరంగా ఉండాలి. పొగాకు ఉత్పత్తులేవీ వాడొద్దు. లాలాజలం ఊరేందుకు బిళ్లల వంటివి చప్పరించాలి.

పళ్లు జివ్వు

కొందరికి వేడి లేదా చల్లటి పదార్థాలు నోట్లో పెట్టుకోగానే పళ్లు జివ్వుమని లాగినట్టు అనిపించొచ్చు. పుల్లటి పదార్థాలు, పానీయాలు తీసుకున్నా.. బ్రష్‌తో కాస్త గట్టిగా పళ్లు తోముకున్నా ఇలాంటి అనుభూతి కలగొచ్చు. పళ్ల మీది గట్టి పొర ఎనామిల్ క్షీణించటం, చిగుళ్ల జబ్బులు, దంత క్షీణం.. వంటివన్నీ పళ్లు జివ్వుమనటానికి కారణమవుతాయి. ఇది తగ్గటానికి డీసెన్సిటైజింగ్ టూత్‌పేస్ట్, ఫ్లోరైడ్ చికిత్సలు ఉపయోగపడతాయి.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy(Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy